


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com





visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 13 మార్చి 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 138

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం బహుళ తదియ ఉ.8.39, అశ్విని రా.11.15 వ్యర్జం రా.7.28 నుంచి 8.59 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.11.44 నుంచి 12.32 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● 165 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ ● 3 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ ● 2.30 శాతం లాభపడ్డ హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు

## నవశకానికి నాంది పలికేలా చిలకలూరిపేట సభ



2 లో

● రాష్ట్రాన్ని స్వర్ణయుగం వైపు నడిపించేందుకే మూడు పార్టీల పొత్తు ● 2014 ఎన్నికల ఫలితాన్ని తిరగరాసేలా ఏపీలో మళ్లీ ప్రభంజనం

## నా జీవితం రైలు పట్టాలపైనే ప్రారంభం

### గతాన్ని గుర్తు చేసుకొన్న ప్రధాని నరేంద్ర మోడీ

● ఆ కష్టాలు ఎలాంటివో నాకు తెలుసు ● వందేభారత్ హాఫ్ సెంచరీ ● 10 రైళ్ళను వర్చువల్ విధానంలో ప్రారంభించిన మోడీ ● అహ్మదాబాద్‌లో రూ. 85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు



6 లో

*రైలు పట్టాలపై తన జీవితాన్ని ప్రారంభించానంటూ ప్రధాని నరేంద్ర మోడీ గతాన్ని గుర్తు చేసుకొన్నారు. అందుకే అక్కడ ఉండే కష్టాల గురించి బాగా తెలుసన్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా రూ. 85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు మంగళవారం మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.*

## నేను భీమవరంలో గెలిచి ఉంటే



2 లో

● జనసేనలో చేరిన పులపర్తి ఆంజనేయులు ● పులపర్తిని పార్టీలోకి ఆహ్వానించిన పవన్ కల్యాణ్ ● 2019లో గెలిపించి ఉంటే మరిన్ని సీట్లు డిమాండ్ చేయగల స్థితిలో ఉండేవాళ్లమని వివరణ ● అయితే, అసాధ్యమనుకున్న పొత్తును సాధ్యం చేశానని వ్యాఖ్యలు

# 400 స్థానాలతో బీజేపీ ప్రభంజనమే

● బిఆర్ఎస్ అంటే భ్రష్టాచార్ రాష్ట్ర సమితి ● కాంగ్రెస్ కుంభకోణాలమయం ● సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ చేసిన కేంద్రమంత్రి అమిత్ షా! ● కాంగ్రెస్ కుంభకోణాల పార్టీ కాదని తెలంగాణ ముఖ్యమంత్రి చెప్పగలడా? అని ప్రశ్న ● 400 సీట్లు గెలిచి మోడీకి కానుకగా ఇద్దామని పిలుపు ● కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డాయని ఆరోపణ

వివరాలు-3లో



## త్వరలో కొత్త రేషన్ కార్డులు : కేబినెట్ నిర్ణయం



3 లో

● ఆరు గ్యారెంటీల్లో మరికొన్ని అమలు ● మహిళా సంఘాలకు ప్రతి సంవత్సరం వడ్డీ లేని రుణాలు ● ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు ● కాళేశ్వరం ప్రాజెక్టులపై పూర్తి విచారణ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## గీతాంజలి ఘటనపై వైఎస్ జగన్ సీరియస్

● గీతాంజలి మృతిపై రాజకీయ ప్రకంపనలు ● 20 లక్షల నష్టపరిహారం ప్రకటించిన ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి



2 లో

*తెనాలికి చెందిన గీతాంజలి మృాతి రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా దీనిపై సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పందించారు.*

# ఆడబిడ్డల ఆశీర్వాదమిది

● కాంగ్రెస్ పార్టీ మహిళల శక్తి ● మహిళల కోసం ఎన్నో పథకాలు ● విపక్షాలు ఓర్వలేకపోతున్నాయి ● స్వశక్తి మహిళా సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



3 లో

*తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మహిళా శక్తి సోనియమ్మ అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటే ఇందిరమ్మ.. సోనియమ్మ.. ప్రియాంక గాంధీ అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని నడిపిస్తోంది ఒక మహిళ అని మేం గర్వంగా చెప్పుకుంటాం అని, పదేళ్ల కేసీఆర్ పాలనలో మహిళా సంఘాలు దివాళా తీశాయన్నారు.*

## అంతా ఇంతే!




ఎండల వేడి కాదు, నేతల విమర్శల వేడి

## రేవంత్‌ది ముఖ్యమంత్రిగా మాట్లాడే భాష కాదు

### ముఖ్యమంత్రిగా ఉండి మాట్లాడే భాష ఇదేనా? నేను అలా మాట్లాడలేదు

● కరీంనగర్ సభలో కేసీఆర్ ● ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోయారన్న కేసీఆర్ ● ముఖ్యమంత్రిగా ఉండి పండబెట్టి తొక్కుతా, మానవబాంబును అవుతానని అంటారా? అని నిలదీత ● బండి సంజయ్‌కి, వినోద్ కుమార్‌కు పోలిక లేదని వ్యాఖ్య ● మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగిపోయాయి : కేసీఆర్



3 లో

*రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి ఉండి మాట్లాడే భాష అదేనా? తాను ఉద్యమం సమయంలో మినహా ప్రభుత్వంలో ఉన్నప్పుడు అలాంటి పరుషపదాలు ఉపయోగించలేదని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.*

## ఏపీ డీఎస్సీ కొత్త షెడ్యూలు ప్రకటన




● ఏపీ డీఎస్సీ-2024 షెడ్యూల్‌లో మార్పులు ● కొత్త తేదీలు ప్రకటించిన మంత్రి బొత్స సత్యనారాయణ

వివరాలు-2లో

## ప్రధాని మోడీ దృఢ సంకల్పం



3 లో

● విపక్షాల అభ్యంతరాలు బేఖాతరు ● పౌరసత్వ సవరణ చట్టం అమలుకు లైన్ క్లియర్

*2019లో ఆమోదం పొందిన సిటిజన్‌షిప్ అమెండ్‌మెంట్ యాక్ట్ (సీఏఏ) అమలుకు కేంద్రం సిద్ధ కావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీనికి సంబంధించి భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నప్పటికీ మరింత ముందుకే వెళ్ళేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైది.*



## పథకాల సొమ్ము ఖాతాల్లో పడుతుంటే సమావేశాల్లో ఎవరుంటారు?

అమరావతి : ఏపీ రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఎవరి ప్రమేయం లేకుండా పథకాల సొమ్ములు ఖాతాల్లో పడుతుంటే తమ సమావేశాల్లో వారెందుకు ఉంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. శ్రీకాకుళంలో సోమవారం చేనేత కుటుంబాలతో ఆత్మీయ సమావేశం నిర్వహించి వైఎస్సార్ చేయూత చెక్కులు పంపిణీ చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతుండగా మహిళలు ఒక్కొక్కరుగా లేచి వెళ్లిపోయారు. వలంటీర్లు గేటు మూసివేసి కాపలా ఉన్నా, మరో గేటు నుంచి వారు బయటకు వెళ్లిపోయారు. ప్రసంగిస్తుండగానే మహిళలు ఒక్కొక్కరుగా లేచి వెళ్లిపోతుండడంతో అసహనానికి గురైన మంత్రి.. ఇలా జరుగుతుందనే తాను రావడానికి కాసేపటి ముందు మాత్రమే వారిని తీసుకురమ్మని చెబుతుంటానని, కానీ వారు తనకంటే ముందే వస్తే జరిగేది ఇదేనని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు, పథకాల నుంచి లబ్ధి పొంది కూడా ప్రభుత్వానికి విధేయులుగా లేని పనికిమాలిన వారి గురించి మనం పట్టించుకోవాల్సిన అవసరం లేదని పరుష వ్యాఖ్యలు చేశారు. తమకు కుల, మత భేదాలు లేవని, ఒంటిపై పసుపు చొక్కా ఉన్నా, తమకు ఓటు వేయకపోయినా వారి కన్నీరు తుడిచే పనిచేస్తామని పేర్కొన్నారు. తమకూ ఓ వర్గం ఉందని, అందులో ఉంటామని వారు అంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అలాంటి వారిని పట్టించుకోవాల్సిన పనిలేదని అన్నారు. బుద్ధిలేని వారిని వదిలేయాలని పేర్కొన్నారు. అన్ని పథకాల లబ్ధి పొంది అడ్డంగా మాట్లాడితే అలాంటి వారిని వదిలేయాలంటూ మంత్రి చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వినిపిస్తున్నాయి.

# గీతాంజలి ఘటనపై వైఎస్ జగన్ సీరియస్

**● గీతాంజలి మృతిపై రాజకీయ ప్రకంపనలు ● 20 లక్షల నష్టపరిహారం ప్రకటించిన ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి**



అమరావతి బ్యూరో ప్రతినిధి : తెనాలికి చెందిన గీతాంజలి మృాఎతి రాజకీయ ప్రకంపనలు సృాఎష్టిస్తున్నది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా దీనిపై సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. గీతాంజలి మృాఎతిపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన సీఎం జగన్,ఈ ఘటన తనని దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. గీతాంజలి కుటుంబాన్ని ఆదుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. గీతాంజలి కుటుంబానికి రూ. 20 లక్షల రూపాయిల పరిహారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

ఆడపిల్లల గౌరవ ప్రతిష్టలకు ఇబ్బంది కలిగించే ఏ ఒక్కరిని కూడా రాష్ట్ర ప్రభుత్వం వదిలిపెట్టదని సీఎం జగన్ స్పష్టం చేశారు. గీతాంజలి ఏపీ ప్రభుత్వం నుంచి తనకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందుతున్నాయో ఓ వీడియోలో వివరించింది. గీతాంజలిది పేద కుటుంబం. గతంలో ఆమె కుటుంబం ఒక పూరి గుడిసెలో నివాసం ఉండేది. జగన్ ప్రభుత్వం ఆమెకు ఇంటి పట్టా అందించింది.

ఇంటి పట్టా అందుకున్న తరువాత గీతాంజలి ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా గీతాంజలి మీడియాతో మాట్లాడింది. తన ఇంటి కలను సీఎం జగన్ నిజం చేశారని హర్షం వ్యక్తం చేసింది. ఈ వీడియోను అధికార వైసీపీ తమ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో గీతాంజలి ఒక్కసారిగా ఫేమస్ అయింది. దీంతో టీడీపీ, జనసేనకు చెందిన కార్యకర్తలు గీతాంజలిని టార్గెట్ చేసుకుని సోషల్ మీడియాలో ఆమెపై ట్రోలింగ్ దిగారు.టీడీపీ , జనసేన ట్రోలింగ్‌కు బలైన యువతి

ఆమె వ్యక్తిగత జీవితాన్ని టార్గెట్ చేస్తూ అసభ్యపదజాలంతో గీతాంజలిని దుయ్యపట్టారు. టీడీపీ, జనసేన ట్రోలింగ్ తట్టుకోలేని గీతాంజలి ఆత్మహత్య చేసుకుంది. గీతాంజలి మృాఎతిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. ఈ కేసులో టీడీపీ , ఐటీడీపీ, జనసేన పార్టీలకు చెందిన సోషల్ మీడియా అకౌంట్స్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు.

## నూతన ఆర్టీఐ కమీషనర్లచే ప్రమాణం చేయించిన సిఎస్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర సమాచార కమీషన్ కు నియమించ బడిన ముగ్గురు నూతన కమీషనర్లు రెహానా బేగం, చావలి సునీల్, అల్లారెడ్డి ఉదయ భాస్కర్ రెడ్డిలచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి ప్రమాణం చేయించారు.ఈ మేరకు సోమవారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయంలో నూతన సమాచార కమీషనర్లచే ప్రమాణం చేయించారు.

ఈకార్యక్రమంలో రాష్ట్ర సమాచార కమీషన్ ముఖ్య సమాచార కమిషనర్ మెహబూబ్ భాషా,ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సమాచార కమీషనర్లు ఐలాపురం రాజా,శామ్యూల్ జొనాతన్,కాకర్ల చెన్నారెడ్డి, సమాచార కమీషన్ లా సెక్రటరీ జి.శ్రీనివాసులు,ప్రభుత్వ సలహాదారు నేమాని భాస్కర్, నూతన సమాచార కమీషనర్ల కుటుంబ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నవశకానికి నాంది పలికేలా
# చిలకలూరిపేట సభ

**● రాతియుగం నుండి రాష్ట్రాన్ని స్వర్ణయుగం వైపు నడిపించేందుకే మూడు పార్టీల పొత్తు ● 2014 ఎన్నికల ఫలితాన్ని తిరగరాసేలా ఏపీలో మళ్లీ ప్రభంజనం ● ఉదయం 9.30 గంటలకు బొప్పూడిలో భూమిపూజ ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నవశకానికి నాంది పలికేలా ఈ నెల 17వ తేదీన చిలకలూరిపేటలో సభ జరగనుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. రాతియుగం నుండి రాష్ట్రాన్ని స్వర్ణయుగం వైపు నడిపించేందుకే మూడు పార్టీల పొత్తు అని వివరించారు. 2014 ఎన్నికల ఫలితాన్ని తిరగరాసేలా ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తుతో మళ్లీ ప్రభంజనం సృాఎష్టించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో విధ్వంసం అయిన రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు చేతులు కలిపిన మూడు పార్టీల పొత్తును ప్రజలు ఆహ్వానిస్తు న్నారని అన్నారు. చిలకలూరిపేట సభను మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో నేతలతో 13 ముఖ్య సమన్వయ కమిటీలు ఏర్పాటు చేశారు.



## గీతాంజలి ఫ్యామిలీకి భారీ పరిహారం



అమరావతి : ఏపీ సంచలనం రేపుతున్న మహిళ గీతాంజలి ఆత్మహత్య చేసుకోవడం పట్ల వివాదాలు రేగుతున్న సంగతి తెలిసిందే. పొలిటికల్ ట్రోలింగ్ ను తట్టుకోలేక ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ వ్యవహారంలో ఆమె ప్రాణాలు తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర విచారం వ్యక్తం చేసినట్లుగా సీఎంవో ఓ ప్రకటనలో తెలిపింది. ఆమె కుటుంబానికి రూ.20 లక్షలు పరిహారాన్ని సీఎంవో ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో వరుస పోస్టులు చేశారు. సీఎంవో తెలిపిన వివరాల ప్రకారం.. యువతి గీతాంజలి ఆత్మహత్య ఘటనపట్ల ముఖ్యమంత్రి వైయస్.జగన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను దిగ్భ్రాంతికి గురించేసిందని సీఎం అన్నారు. గీతాంజలి కుటుంబాన్ని ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని, గీతాంజలి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించారు అని ఏపీ సీఎంవో ఓ ప్రకటన విడదల చేసింది.

*మంత్రి రోజా స్పందన*

మహిళలు అందరూ బాధపడే విధంగా మహిళ గీతాంజలి ప్రాణాలు తీసుకుందని రోజా అన్నారు. ఆమె తవ జీవితాన్ని చాలించిందని అన్నారు. గీతాంజ్లి మృాఎతికి కార్ణ్మైన వారిని క్ఠినంగా శిక్షించాల్ని డిమాండ్ చేశారు. మంగళవారం (మార్చి 12) రోజా తిరుమ్ల వెంక్టేశ్వర స్వామిని ద్ర్శించుకున్నారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ.. గీతాంజలి మరణం బాధాకరమని అన్నారు. గీతాంజలి మృాఎతి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని తిరుమల శ్రీవారిని ప్రార్థించానని అన్నారు.

# ఏపీ డీఎస్సీ కొత్త షెడ్యూలు ప్రకటన

**● ఏపీ డీఎస్సీ-2024 షెడ్యూల్‌లో మార్పులు ● కొత్త తేదీలు ప్రకటించిన మంత్రి బొత్స సత్యనారాయణ**

అమరావతి... ఏపీలో 6100 ఉపాధ్యాయుల నియామకం కోసం ప్రకటించిన ఏపీ డీఎస్సీ-2024 పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. మార్చి 15 నుంచి డీఎస్సీ పరీక్షలు ప్రారంభం కావాల్సి ఉండగా.. పలు కారణాల వల్ల ఈ పరీక్షలను మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకు నిర్వహిస్తున్నామని మంగళవారం (మార్చి 12న) మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 14 రోజుల పాటు, ప్రతిరోజూ రెండు సెషన్లలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించేలా షెడ్యూలును రూపొందించినట్లు మంత్రి వెల్లడించారు. డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన సూచించారు. సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు (ఎస్జీటీ) అర్హతలను మార్చడం, టెట్ పరీక్షకు డీఎస్సీ పరీక్షకు మధ్యన తగిన సమయం ఇవ్వడం తదితర కారణాల వల్ల షెడ్యూల్‌లో మార్పులు అనివార్యమయ్యాయని మంత్రి వివరించారు.

*మార్చి 25 నుంచి హాల్‌టికెట్లు..*

డీఎస్సీ పరీక్ష కోసం అభ్యర్థులు పరీక్ష కేంద్రాలు ఎంపిక చేసుకోవడం కోసం మార్చి 20 నుంచి వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. అదేవిధంగా మార్చి 25 నుంచి హాల్‌టిక్కెట్లను అందుబాటులో ఉంచనునున్నట్లు మంత్రి తెలిపారు. మారిన షెడ్యూలుతో అభ్యర్థులకు పరీక్షలకు ప్రిపేర్ అవకాడానికి మరింత సమయం లభించిందని, అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలకు సిద్ధం కావాలని మంత్రి బొత్స సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

*మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకు..*


కొత్త షెడ్యూలు ప్రకారం మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకూ రోజుకు రెండు విడతలుగా సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు పరీక్ష నిర్వహించనున్నారు. ఏప్రిల్ 7న ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ , పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్, ప్రిన్సిపల్ పోస్టులకు




ఆంగ్ల భాష ప్రావీణ్య పరీక్ష నిర్వహిస్తారు. ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 30 వరకూ స్కూల్ అసిస్టెంట్, టీజీటీ, పీజీటీ, వ్యాయామ డైరెక్టర్, ప్రిన్సిపల్ పోస్టులకు పరీక్షలు ఉంటాయి. అభ్యర్థులు మార్చి 20 నుంచి పరీక్ష కేంద్రాల ఎంపికకు అభ్యర్థులు వెబ్ ఐచ్ఛికాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. 25 నుంచి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం కల్పిస్తారు. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమైతే మార్చి 15 నుంచి డీఎస్సీ పరీక్షలు ప్రారంభం కావాల్సి ఉంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో షెడ్యూలును ప్రభుత్వం మార్చింది.

# నేను భీమవరంలో గెలిచి ఉంటే

**● జనసేనలో చేరిన పులపర్తి ఆంజనేయులు ● పులపర్తిని పార్టీలోకి ఆహ్వానించిన పవన్ కల్యాణ్ ● 2019లో గెలిపించి ఉంటే మరిన్ని సీట్లు డిమాండ్ చేయగల స్థితిలో ఉండేవాళ్లమని వివరణ ● అయితే, అసాధ్యమనుకున్న పొత్తును సాధ్యం చేశానని వ్యాఖ్యలు**



భీమవరం మాజీ శాసనసభ్యుడు పులపర్తి ఆంజనేయులు జనసేన పార్టీలో చేరిన సందర్భంగా పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రసంగించారు. తనకు యుద్ధం చేయడమే తెలుసని అన్నారు. 2019 ఎన్నికల సమయంలో తాను ప్రచారం చేస్తుంటే కొందరు నేతలు వచ్చి.. వారిని తిట్టొద్దు, వీరిని తిట్టొద్దు, వాళ్లు నా బంధువులు అని అడ్డుకున్నారని వెల్లడించారు. రాజకీయాలు అన్న తర్వాత బంధుత్వాలేవీ ఉండవని... నా వర్గమా, ప్రత్యర్థి వర్గమా అని మాత్రమే చూడాల్సి ఉంటుందని పవన్ అభిప్రాయపడ్డారు. అయితే, తనను అడ్డుకున్న నేతలు ఇప్పుడు పార్టీలో లేరని అన్నారు. పొత్తులో భాగంగా తాము కొన్ని సీట్లలోనే పోటీ చేస్తున్నామని, దాంతో చాలామంది ఇంత తక్కువ సీట్లలో పోటీ చేస్తున్నారా అంటున్నారని పవన్ వెల్లడించారు. 2019 ఎన్నికల్లో కనీసం తన ఒక్కడ్ని గెలిపించినా, మరిన్ని సీట్లు డిమాండ్ చేయగల స్థితిలో ఉండేవాళ్లమని, ఇప్పుడిలా తక్కువ సీట్లలో పోటీ చేయాల్సిన పరిస్థితి ఉండేది కాదని వివరించారు. గతంలో చేసిన తప్పులు మనల్ని వెంటాడతాయని, దానికి పరిహారం ఇది అని తెలిపారు. అయితే, 2019లో ఓడిన వ్యక్తి ఇవాళ అసాధ్యమనుకున్న పొత్తును సాధ్యం చేయడంలో కీలకపాత్ర పోషించాడని తన గురించి చెప్పుకున్నారు. ప్రజలు తనకు ఇచ్చిన ప్రేమ, బలం వల్లనే ఇది సాధ్యమైందని వినమ్రంగా తెలిపారు.

***జగన్ ను రాష్ట్రం నుంచి, గ్రంథి శ్రీనివాస్ ను భీమవరం నుంచి తరిమేయాలి***

భీమవరం కుబేరులు నివసించే నగరం. కానీ ఇప్పుడా నగరం ఒక వీధి రౌడీ కబంధ హస్తాల్లో చిక్కుకుంది. ఆ వ్యక్తి చాలామంది నేతలకు బంధువు. ఎవరైనా సరే, తప్పు చేస్తున్నప్పుడు అడ్డుకోవాలి కదా! ఎందుకు అతడ్ని అడ్డుకోవడంలేదు. జగన్ ను రాష్ట్రం నుంచి, గ్రంథి శ్రీనివాస్ ను భీమవరం నుంచి తరిమేయాలి. ఒక వీధి రౌడీని గెలిపిస్తే... రోడ్డు పక్కన సోడా బండ్లు పెట్టుకునే వారిని కూడా బెదిరించే స్థాయికి వచ్చాడు. భీమవరం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అతడు కాపు వర్గానికి చెందినవాడైతే అయ్యుండొచ్చు... సరైన వ్యక్తి కాకపోతే అతడిని ఓడించాల్సిందే.

***సిద్ధం అంటున్న జగన్ కు యుద్ధం ఇస్తాం***

జగన్ సిద్ధం సిద్ధం అంటున్నాడు. ఆయనకు యుద్ధం ఇస్తాం. యుద్ధం తాలూకు అంతిమ లక్ష్యం ప్రభుత్వ మార్పు. వచ్చే ఎన్నికల్లో భీమవరం జలగ సహా జగన్ తాలూకు జలగలను తీసిపారేస్తాం. ఈసారి ఎన్నికల్లో కూటమి గెలవాలి. నేను తక్కువ సీట్లు తీసుకున్నాను అనుకోవద్దు. 175 స్థానాల్లో పోటీ చేస్తున్నవారందరూ మనవాళ్లే అనుకోండి... జనసేన, టీడీపీ, బీజేపీ అభ్యర్థుల విజయానికి కృాఎషి చేయండి.

***నేను భీమవరంలో స్థలం కొనుక్కుంటాను***

భీమవరంలో ఎంతో మంది సంపన్నులు ఉన్నారు. కానీ ఒక వీధి రౌడీకి భయపడుతున్నారు. భీమవరంలో నాకు స్థలం అమ్మడానికి వచ్చిన వ్యక్తిని బెదిరించారు. నాకే స్థలం ఇవ్వడానికి భయపడుతున్నారంటే, అక్కడ రౌడీయిజం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. భీమవరంలో జనసేన పార్టీకి స్థలం చూడమని పులపర్తి ఆంజనేయులు గారిని కోరుతున్నాను. నేను స్థలం కొనుక్కుని పార్టీ ఆఫీసు ఏర్పాటు చేస్తాను. నివాసం కూడా ఉంటాను. ఈసారి భీమవరం సీట్ ను జనసేన పార్టీ కొట్టి తీరాల్సిందే. అవతలి వాళ్లు ఎన్ని కోట్లయినా కుమ్మరించనీ... భీమవరంలో జనసేన జెండా ఎగరాలి. 2019లో పులపర్తి ప్రత్యర్థి పార్టీలో ఉన్నారు. ఆయన వేరే పార్టీలో ఉన్నప్పటికీ భీమవరంలో నేను ఓడిపోగానే నాకంటే ఆయనే ఎక్కువగా బాధపడ్డారు. మీరు పోటీ చేస్తారని ముందే తెలిసి ఉంటే నేను బరిలోకే దిగేవాడ్ని కాదని ఆయన చెప్పారు.

**నా వ్యూహం నాకుంది!**

ఎన్నికల వ్యూహం నాకు వదిలేయండి... నేను చూసుకుంటాను. వాళ్లు వ్యూహం సినిమా మాత్రమే తీస్తారు... నేను వ్యూహం రూపొందించగలను. నా వ్యూహం రాష్ట్రంపై, దేశంపై ఉంటుంది.

## ఏపీలో మోడీ పర్యటన ఖరారు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఖరారైంది. ఈ నెల 17న చిలకలూరిపేటలో జరిగే ఉమ్మడి బహిరంగ సభను భారీ ఎత్తున నిర్వహించేందుకు తెదేపా-జనసేన-భాజపా ఏర్పాట్లు చేస్తున్నాయి. ప్రధాని మోదీ దీనికి హాజరు కానున్నారు. ఈ మేరకు తెదేపా అధినేత చంద్రబాబుకు ప్రధాని కార్యాలయం సమాచారం పంపింది. ఈ సభ ద్వారా ఒకే వేదికపైకి మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ రానున్నారు.పొత్తు తర్వాత నిర్వహిస్తున్న తొలి ఎన్నికల బహిరంగ సభ కావడంతో మూడు పార్టీలూ దీన్ని ప్రతిష్మాత్మకంగా నిర్వహించాలని భావిస్తున్నాయి. పెద్ద పార్టీగా తెదేపా ఎక్కువ బాధ్యత తీసుకుని, పెద్దఎత్తున విజయవంతం చేసేందుకు కార్యాచరణను రూపొందించింది. సభను విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన మూడు పార్టీల ముఖ్య నేతలతో 13 కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సభ ఏర్పాట్లపై నారా లోకేశ్ నేతృాఎత్వంలో సమీక్ష నిర్వహించారు. చంద్రబాబు నివాసంలో జరిగిన ఈ సమీక్షకు కమిటీ సభ్యులు హాజరయ్యారు

## విపక్షాలు అంటే లెక్కలేనితనం వల్లే ఇందిరాగాంధీ, కేసీఆర్ ఓడిపోయారు

**● బీజేపీ వ్యతిరేక పార్టీలను మోడీ దెబ్బతీస్తున్నారన్న నారాయణ ● ప్రభుత్వమే కసాయిగా మారితే ఎవరికి చెప్పుకోవాలంటూ ఆగ్రహం**



అమరావతి : ఇటీవల కాలంలో విపక్ష నేతలపై ఈడీ, సీబీఐ దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో, సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ బీజేపీ అధినాయకత్వంపై మండి పడ్డారు. బీజేపీ వ్యతిరేక పార్టీలను మోదీ దెబ్బతీస్తున్నారని, ఈడీ దాడులతో వేధింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వమే కసాయిగా మారితే ఎవరికి చెప్పుకోవాలి? గొర్రెకు చెప్పుకోవాలా? అని నారాయణ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసిన వారు అడ్రస్ లేకుండా పోయారని, ప్రతిపక్షాలు అంటే లెక్కలేనితనం వల్లే ఇందిరాగాంధీ, కేసీఆర్ ఓడిపోయారని వ్యాఖ్యానించారు. ఇంకా లొంగలేదు కనుకనే ఆమ్ ఆద్మీ పార్టీకి వేధింపులు ఎదురవుతున్నాయని అన్నారు. ఎలక్టోరల్ బాండ్లను అధికార పక్షం దుర్వినియోగం చేస్తోందని, ఆ డబ్బు 92 శాతం బీజేపీకే పోయిందని నారాయణ ఆరోపించారు.

## దత్తపుత్రుడు పవన్, బీజేపీ వదినమ్మ, కాంగ్రెస్ చెల్లెమ్మ , 420 చంద్రబాబు



విజయవాడ : దత్తపుత్రుడు పవన్, బీజేపీ వదినమ్మ, కాంగ్రెస చెల్లెమ్మ, 420 చంద్రబాబు వీరంతా కలిసొచ్చినా సీఎం జగన్ ను ఏమీ చేయలేరని వైసీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొడాలి నాని అన్నారు. మోదీని చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎన్నో తిట్లు తిట్టారని చెప్పారు. మోదీని చంద్రబాబు నానా బూతులు తిట్టారని, ఈ దేశాన్ని మోదీ దోచుకున్నారని అన్నారని తెలిపారు. ఏపీకి పాచిపోయిన లడ్డూలు ఇచ్చారని అన్నది పవన్ కాదా? అని ప్రశ్నించారు. తన తల్లిని దూషించారు, టీడీపీ అంతం చేస్తానని పవన్ కల్యాణ్ గతంలో ప్రగల్బాలు పలికారని చెప్పారు. రాష్ట్రం నాశనమయిందని అందరూ కలిసినట్టు చెవుతున్నారని... ప్రజలకు సంక్షేమం అందిస్తున్నందుకు రాష్ట్రం నాశనం అయిందా? అని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీలు, పోర్టులు, జెట్టీలను నిర్మించినందుకు రాష్ట్ర నాశనం అయిందా? అని అడిగారు. ఒకప్పుడు ఒకరినొకరు తిట్టుకున్నారని... ఇప్పుడు సిగ్గు లేకుండా అందరూ కలిసి వస్తున్నారని కొడాలి నాని విమర్శించారు. జగన్ ను ఓడించడమే అన్ని పార్టీల లక్ష్యమని చెప్పారు. పవన్ కల్యాణ్ 21 సీట్లకు వచ్చారని... పార్టీని పెట్టింది అమ్ముకోవడానికా? అని ప్రశ్నించారు. జనసేన ఓట్లు టీడీపీకి బదిలీ అయ్యే పరిస్థితి లేదని చెప్పారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అట్టర్ ఫ్లాప్ అని అన్నారు.

## మంత్రి రజనిపై తీవ్ర ఆరోపణలు చేసిన చిలకలూరిపేట వైసీపీ ఇన్‌చార్జి రాజేశ్



విజయవాడ : అధికార వైసీపీకి టికెట్ల వ్యవహారం పెద్ద తలనొప్పిగా మారింది. చిలకలూరిపేట వైసీపీ ఇన్చార్జి మల్లెల రాజేశ్ నాయుడిని తప్పించి, మరొకరికి టికెట్ ఇస్తారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో రాజేశ్ నాయుడు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి విడదల రజనిపై తీవ్ర ఆరోపణలు చేశారు. మంత్రి రజని తన నుంచి రూ.6.5 కోట్లు తీసుకున్నారని రాజేశ్ వెల్లడించారు. ఈ విషయం సజ్జలకు చెబితే కేవలం రూ.3 కోట్లు వెనక్కి ఇప్పించారని, మిగతా డబ్బులు అడిగితే, వదిలేయండయ్యా అని సజ్జల చెప్పారని వివరించారు. మిగతా డబ్బులు ఇవ్వకుండా మంత్రి రజని మోసం చేశారని రాజేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రజనికి సత్తా ఉంటే చిలకలూరిపేటలో పోటీ చేయాలని సవాల్ విసిరారు. చిలకలూరిపేటలో మర్రి రాజశేఖర్ కు టికెట్ ఇస్తే రూ.20 కోట్లు ఖర్చు పెట్టుకుంటానని, బయటి వారికి టికెట్ ఇస్తే ఊరుకునేది లేదని రాజేశ్ అధిష్ఠానానికి హెచ్చరికలు చేశారు.

## ఏపీలో ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేస్తామంటూ నోటీసులు ఇచ్చిన ఆసుపత్రుల కమిటీ



విజయవాడ :ఏపీ ప్రభుత్వ వైఖరిపై ఆరోగ్య శ్రీ ఆసుపత్రుల ట్రస్టు యాజమాన్య కమిటీ తీవ్ర అసంతృాఎప్తితో ఉంది. ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు చేయలేదని, ఇప్పటికే మూడు పర్యాయాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదని కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వం నుంచి ఇంకా రూ.850 కోట్ల మేర బకాయిలు రావాల్సి ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో మార్చి 18 నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేస్తున్నామని ఆసుపత్రుల ట్రస్టు యాజమాన్య కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది. దీనిపై ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఆసుపత్రుల కమిటీ డిమాండ్ చేసింది.

# ఆడబిడ్డల ఆశీర్వాదమిది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మహిళా శక్తి సోనియమ్మ అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటే ఇందిరమ్మ.. సోనియమ్మ.. ప్రియాంక గాంధీ అని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీని నడిపిస్తోంది ఒక మహిళ అని మేం గర్వంగా చెప్పుకుంటాం అని,పదేళ్ల కేసీఆర్ పాలనలో మహిళా సంఘాలు దివాళా తీశాయన్నారు. మంగళవారం ఆయన సికింద్రాబాద్ లో జరిగిన స్వశక్తి మహిళా సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ అందుకే మా ఆడబిడ్డలు కంకణం కట్టుకుని ఎన్నికల్లో కేసీఆర్ ను బండకేసి కొట్టారన్నారు.ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని,మేం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తే,కేసీఆర్, హరీష్, కవిత, కేటీఆర్ కిరాయి ఇచ్చి ఆటో డ్రైవర్లతో ధర్నాలు చేయిస్తున్నారన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకాన్ని అమలు చేయొద్దంటున్నారు అని,ఎవరు అడ్డు వచ్చినా సరే,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కొనసాగిస్తాం అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.రూ.500లకే మహిళలకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం అని,గృహలక్ష్మి పథకం ద్వారా పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు.భద్రాద్రి రామచంద్రస్వామి ఆశీస్సులతో ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని ప్రారంభించుకున్నాం.ఇల్లు కట్టుకునే పేదలకు రూ.5లక్షలు ఆర్థిక సాయం అందించబోతున్నాం.రాష్ట్రంలో 63 లక్షల మంది స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.63 లక్షలు కాదు.. కోటి మంది సభ్యులు కావాలి.ఐదేళ్లలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే బాధ్యత మాది.అప్పుడే తెలంగాణ బంగారు తెలంగాణ అవుతుంది. మీరు తయారు చేసిన ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పిస్తాం.మా ప్రభుత్వాన్ని పడగొడతామని కేసీఆర్ కుటుంబం ఫామ్ హౌస్ లో చిందులు వేస్తోంది.



## కేబినెట్ నిర్ణయం

# తర్వలో కొత్త రేషన్ కార్డులు

- ఆరు గ్యారెంటీల్లో మరికొన్ని అమలు
- మహిళా సంఘాలకు ప్రతి సంవత్సరం వడ్డీ లేని రుణాలు
- ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు
- కాళేశ్వరం ప్రాజెక్టులపై పూర్తి విచారణ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ కేబినెట్ మంగళవారం కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మరికొన్నింటిని అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై త్వరలో జీవో ఇవ్వనుంది. పైరవీలకు తావులేకుండా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనుంది. మొదటి విడతగా 4 లక్షల 56 వేల ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. మహిళా సంఘాలకు ప్రతి సంవత్సరం వడ్డీ లేని రుణాలు, రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించాలని కేబినెట్ తీర్మానం చేసింది.16 బీసీ కార్పోరేషన్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. హౌసింగ్ కార్పోరేషన్ పునరుద్ధరణకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. 2008 డీఎస్సీ అభ్యర్థుల ఉద్యోగాలపై కసరత్తుకు నిర్ణయించింది. 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.22,500 కోట్లు కేటాయించనుంది. గత ప్రభుత్వం ఛత్తీస్గడ్ నుంచి విద్యుత్ కొనుగోలుకు సంబంధించిన అంశంపై విచారణ చేపట్టాలని కేబినెట్ తీర్మానం చేసింది. జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి నేతృత్వంలో విద్యుత్ కొనుగోళ్ల అంశంపై విచారణ జరపనుంది. రెండు రోజుల్లో 93 శాతం రైతుబంధు నిధులు ఇవ్వనుంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై రిటైర్డ్ జడ్జి జస్టిస్ పీసీ చంద్రఘోష్ నేతృత్వంలో విచారణ చేపట్టాలని నిర్ణయించింది. 100 రోజుల్లో విచారణ పూర్తి చేయాలని కమిటీకి సూచన చేయనుంది.



### తెలంగాణ కేబినెట్ నిర్ణయాలు

4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల కోసం 22,500 కోట్లు.
ప్రతీ నియోజక వర్గానికి 3500 ఇల్లు. లబ్ది దారులను గ్రామ సభల్లో ఎంపిక.
కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరుకు కేబినెట్ ఆమోదం
16 బీసీ , ఎస్సీ , ఎస్టీ కార్పొరేషన్ల ఏర్పాటు.
ముదిరాజ్ కార్పొరేషన్,
యాదవ కురుమ కార్పొరేషన్,
మున్నూరుకాపు కార్పొరేషన్,
పద్మశాలి కార్పొరేషన్,
పెరిక (పురగిరి క్షత్రియ) కార్పొరేషన్,
లింగాయత్ కార్పొరేషన్,
మేరా కార్పొరేషన్,
గంగపుత్ర కార్పొరేషన్ ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఈ బీసీ)ఈబీసీల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు,
ఆర్య వైశ్య కార్పొరేషన్,
రెడ్డి కార్పొరేషన్,
మాదిగ, మాదిగ ఉప కులాల కార్పొరేషన్,
మాల, మాల ఉప కులాల కార్పొరేషన్
మూడు ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు
కొమురం భీమ్ ఆదివాసి కార్పోరేషన్,
సంత్ సేవాలాల్ లంబాడి కార్పోరేషన్,
ఏకలవ్య కార్పోరేషన్,
మహిళా సాధికారితలో భాగంగా మహిళల కోసం ఔటర్ రింగురోడ్డు చుట్టు మహిళా రైతు బజార్లు ఏర్పాటు (మహిళలే రైతు బజార్లు నిర్వహిస్తారు),
అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు
ఆరోగ్య శ్రీరేషన్ కార్డుకు ఎలాంటి సంబంధం లేదు, ఇకనుంచి రేషన్ కార్డు పూర్తిగా నిత్యావసర సరుకులకు మాత్రమే ఉపయోగపడుతుంది
92 శాతం రైతులకు వచ్చే మూడు రోజుల్లో రైతుభరోస పూర్తవుతుంది.
16 కులాలకు ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం

# సీఏఏపై ప్రధాని ధృడ సంకల్పం

- విపక్షాల అభ్యంతరాలు బేఖాతరు
- పౌరసత్వ సవరణ చట్టం అమలుకు లైన్ క్లియర్



న్యూఢిల్లీ:2019లో ఆమోదం పొందిన సిటిజన్షిప్ అమెండ్మెంట్ యాక్ట్ (సీఏఏ) అమలుకు కేంద్రం సిద్ధ కావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీనికి సంబంధించి భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నప్పటికీ మరింత ముందుకే వెళ్ళేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. వాస్తవానికి అత్యంత సున్నితమైన ఈ అంశానికి సంబంధించి నరేంద్ర మోడీ నాయకత్వంలోనీ కేంద్ర ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా నిర్దిష్టమైన హామీ ఇచ్చింది. మళ్ళీ లోక్సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో దీనికి సంబంధించి వడివడిగా అడుగులు వేస్తున్నది.విపక్షాల అభ్యంతరాలను ఏమాత్రం లక్షపెట్టకుండా వ్యవహరించాలని నిర్ణయించుకున్న ప్రధానమంత్రి ఆ దిశగా కార్యాచరణకు దిగారు.ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ప్రకటన సైతం చేయడం జరిగింది.సీఏఏ(సవరణ)కు సంబంధించిన నిబంధనలపై ఇప్పటికే తుది నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ చట్టాన్ని అమలు పరచడానికి అవసరమైన అన్ని హంగులు సైతం పూర్తి కావడం విశేషం.ఈ నిబంధనలకు అమల్లోకి వస్తే 2014 డిసెంబర్ 31 తర్వాత పాకిస్తాన్, అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్ల నుంచి నిబంధనలకు విరుద్ధంగా వలస వచ్చిన హిందువులు, సిక్కులకు భారత పౌరసత్వం దక్కే అవకాశం ఏర్పడుతుందని హోంశాఖ పేర్కొంది.ఈ పౌరసత్వ సవరణ బిల్లును మొదటిసారి 2016 జూలైలో పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అనంతరం సంభవించిన పరిణామాల నేపథ్యంలో అమలు వాయిదా పడుతూ వచ్చింది.అప్పుడు బీజేపీకి భారీ ఆధిక్యం ఉన్న పార్లమెంటు దిగువసభ (లోక్సభ)లో ఈ బిల్లు ఆమోదం పొందింది. అయితే.. ఈశాన్య భారతదేశంలో వలసలకు వ్యతిరేకంగా హింసాత్మక నిరసనలు చెలరేగిన తర్వాత ఎగువ సభ (రాజ్యసభ)లో ఇది ఆమోదం పొందలేదు.ముఖ్యంగా.. ఆగస్టు నెలలో ప్రకటించిన జాతీయ పౌరుల జాబితాలో దాదాపు ఇరవై లక్షల మంది నివాసులకు చోటు కల్పించని అస్సాం రాష్ట్రంలో నిరసనలు భారీ స్థాయిలో ఉన్నాయి.ఈ పౌరసత్వ సవరణ చట్టం, ఆ పౌరుల జాబితా రెండూ ఒకటి కాకపోయినప్పటికీ.. ఆ జాబితాకు ఈ చట్టానికి సంబంధం ఉందని ప్రజలు భావిస్తున్నారు.జాతీయ పౌరుల జాబితా (నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ – ఎన్ఆర్సీ) అనేది.. 1971 మార్చి 24వ తేదీ నాటికి – అంటే పొరుగుదేశమైన బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా మారటానికి ఒక రోజు ముందు నాటికి – తాము ఈ రాష్ట్రానికి వచ్చామని నిరూపించుకోగలిగిన ప్రజల జాబితా సైతం సిద్ధమవుతోంది.ఆ జాబితాను ప్రచురించటానికి ముందు ఎన్ఆర్సీని బీజేపీ సమర్థించుకుంటూ వచ్చింది. కానీ.. తుది జాబితాను ప్రచురించటానికి కొన్ని రోజుల ముందు అందులో తప్పులు ఉన్నాయంటూ వైఖరి మార్చుకుంది.దానికి కారణం.. బీజేపీకి బలమైన ఓట్ల పునాదిగా ఉన్న బెంగాలీ హిందువులు చాలా మందిని కూడా ఆ జాబితా నుంచి మినహాయించారు. వారి పరిస్థితి 'అక్రమ వలసదారులు'గా మారే పరిస్థితి తలెత్తింది."మోదీ ప్రభుత్వం ఇవాళ పౌరసత్వ (సవరణ) రూల్స్ 2024ను నోటిఫై చేసింది. ఈ నియమాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్తాన్ దేశాల్లో మతపరంగా హింసకు గురవుతున్న మైనారిటీలకు మన దేశంలో పౌరసత్వాన్ని పొందేలా చేస్తాయి. ఆ దేశాల్లో నివసిస్తున్న హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రైస్తవులకు మన రాజ్యాంగ నిర్మాతలు ఇచ్చిన వాగ్దానాన్ని గ్రహించి, ఈ నోటిఫికేషన్తో నరేంద్ర మోదీ నెరవేర్చారు" అని ఎక్స్ వేదికగా కేంద్ర హోం శాఖ మంత్రి తెలిపారు.ఇది పౌరులందరికీ సమాన హక్కులు కల్పించే రాజ్యాంగంలోని 14వ అధికరణాన్ని ఉల్లంఘించడమేనని ప్రతిపక్షాలు ఆరోపించాయి.మతపరమైన వేధింపులకు గురవుతున్న మైనారిటీలకు పౌరసత్వం కల్పించే ప్రయత్నమే ఇది అని ప్రభుత్వం చెప్పగా, తమను దేశం నుంచి వెళ్లగొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ముస్లిం వర్గాలు ఆరోపించాయి.మరోవైపు ఈ చట్టం దేశ సెక్యులర్ భావనను ఉల్లంఘిస్తోందని కొందరు ఆరోపించారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో ఎవరూ మతం ఆధారంగా వివక్ష చూపకూడదు.అయితే ఈ చట్టంలో ముస్లింలకు పౌరసత్వం కల్పించే నిబంధన లేదు. ఈ కారణంగానే సెక్యులరిజానికి విఘాతం కలుగుతోందన్న ఆరోపణలు వినిపించాయి.ఇదిలా ఉండగా సిటిజెన్షిప్ అమెండ్మెంట్ యాక్ట్ అమలుపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిరసించారు. ఇది సెక్యులర్ విధానానికి విరుద్ధమని స్పష్టం చేశారు. అదేవిధంగా మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ముస్లింలను లక్ష్యంగా ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని మండిపడ్డారు.

# 400 స్థానాలతో బీజేపీ ప్రభంజనమే

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా ప్రశ్నకు సమాధానం చెప్పాలి, కాంగ్రెస్ పార్టీ కుంభకోణాల పార్టీ కాదని ఆయన చెప్పగలడా? అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సవాల్ చేశారు. ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డికి దమ్ముంటే తాము చెప్పేది అబద్ధమని చెప్పాలన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడకు వెళ్లినా మోదీ నామస్మరణే వినిపిస్తోందన్నారు. 400 ఎంపీ సీట్లు గెలిచి మోదీకి కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఉత్సాహం చూస్తుంటే మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. తెలంగాణలో బీజేపీ 12కు పైగా లోక్ సభ స్థానాలు గెలుచుకోవాలని పిలుపునిచ్చారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన తర్వాత ప్రొటెం స్పీకర్గా మజ్లిస్ పార్టీ నేతను చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మజ్లిస్ అజెండానే అనుసరిస్తాయని విమర్శించారు. ఈ మూడు పార్టీలు కూడా కుటుంబ పార్టీలే అన్నారు. బీజేపీ 400కు పైగా లోక్ సభ స్థానాలు గెలిచి నరేంద్ర మోదీ మరోసారి ప్రధాని కావాలని ఆకాంక్షించారు. బోఫోర్స్ నుంచి 2 జీ స్కామ్ వరకు కాంగ్రెస్ అన్నింటా అవినీతికి పాల్పడిందని జాబితాను చదివారు. కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ఇక, మియాపూర్ భూములు, ఔటర్ రింగ్ రోడ్డు, కాళేశ్వరం ప్రాజెక్టు ఇలా తెలంగాణలో బీఆర్ఎస్ అవినీతికి పాల్పడిందన్నారు. కానీ నరేంద్ర మోదీ 23 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ఉన్నప్పటికీ అవినీతి మచ్చ లేదన్నారు. ఓబీసీ, దళితులకు న్యాయం చేసే పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. బీజేపీని గెలిపిస్తే నిజాం పాలన ఆనవాళ్లు లేకుండా చేస్తామన్నారు.బీఆర్ఎస్ అంటే భారతీయ భ్రష్టాచార్ సమితి అని ఎద్దేవా చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో బీఆర్ఎస్ అవినీతికి పాల్పడిందన్నారు. బీఆర్ఎస్ నేతలు లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక అయోధ్య రామమందిరం నిర్మించామని, ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూ కశ్మీర్ ప్రజలకు న్యాయం చేశామన్నారు. సీఏఏ మతానికీ వ్యతిరేకం కాదని గుర్తించాలన్నారు. సీఏఏ విషయంలో రాహుల్ గాంధీ, మజ్లిస్, ప్రతిపక్ష పార్టీలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు.



# రేవంత్‌ది ముఖ్యమంత్రి స్థాయి భాష కాదు

- ముఖ్యమంత్రిగా ఉండి మాట్లాడే భాష ఇదేనా? నేను అలా మాట్లాడలేదు : కరీంనగర్ సభలో కేసీఆర్
- ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోయారన్న కేసీఆర్
- ముఖ్యమంత్రిగా ఉండి పండబెట్టి తొక్కుతా...
- మానవబాంబును అవుతానని అంటారా? అని నిలదీత
- బండి సంజయ్‌కి, వినోద్ కుమార్‌కు పోలిక లేదని వ్యాఖ్య
- మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగిపోయాయి
- చిల్లర రాజకీయం చేస్తున్నారని విమర్శ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి ఉండి మాట్లాడే భాష అదేనా? తాను ఉద్యమం సమయంలో మినహా ప్రభుత్వంలో ఉన్నప్పుడు అలాంటి పరుషపదాలు ఉపయోగించలేదని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కరీంనగర్లో బీఆర్ఎస్ నిర్వహించిన కదనభేరి బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... కరీంనగర్ పోరాటాల గడ్డ అని... ఈ గడ్డ నుంచే మనం పోరాటం ప్రారంభించామని గుర్తు చేసుకున్నారు. ఆ రోజుల్లో తెలంగాణ అనే మాటనే అసెంబ్లీలో మాట్లాడవద్దనే ఆంక్షలు ఉండేవన్నారు. తాను కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ కోసం పోరాడానన్నారు.ప్రజలు ఏదో రకంగా మోసపోయే సందర్భాలు ఉంటాయని ఆ విధంగానే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. రైతుబంధు అడిగితే ఓ మంత్రి చెప్పుతో కొట్టమని చెబుతారని, నీళ్లు, విద్యుత్ గురించి అడిగితే ముఖ్యమంత్రి అయి ఉండి పండబెట్టి తొక్కుతా, మానవ బాంబును అవుతా అని అసహనం ప్రదర్శిస్తున్నారన్నారు. ఒక ముఖ్యమంత్రి మాట్లాడే భాష ఇదేనా? అని ప్రశ్నించారు.ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి మానవబాంబులం అవుతామని అనవచ్చునా? అని నిలదీశారు. తమకు తిట్లు రాక కాదని మాట్లాడాలనుకుంటే రేపు ఈ సమయం వరకు మాట్లాడుతానని అన్నారు. తాను కూడా ఇలాంటి మాటలు ఉద్యమం సమయంలో మాత్రమే మాట్లాడానని ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లు మాత్రం అలాంటి ఘాటు వ్యాఖ్యలు చేయలేదని పేర్కొన్నారు. మీకు ప్రజలు అవకాశమిచ్చారని మాకంటే కాస్త మంచిగా చేసే ప్రయత్నం చేయాలని సూచించారు. అంతే కానీ పండబెట్టి తొక్కుతామనే మాటలు ఎందుకు? అని నిలదీశారు. తాము 24 గంటలు విద్యుత్ ఇచ్చామన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ను గెలిపించి కాంగ్రెస్కు కర్రకాల్చి వాత పెట్టాలని పిలుపునిచ్చారు. జిల్లాకో నవోదయ పాఠశాలను ఇవ్వని తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీని ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి? అని ప్రశ్నించారు. ఎంపీ బండి సంజయ్ ఇక్కడ ఐదు రూపాయల పని చేశారా? అని నిలదీశారు. బండి సంజయ్కు, వినోద్ కుమార్కు పోలిక ఉన్నదా? కరీంనగర్ ప్రజలు ఆలోచించాలని సూచించారు. ఉద్యమం సమయం నుంచి తన వెంటే నిలుస్తున్నారని వినోద్ కుమార్పై ప్రశంసలు కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు వచ్చాయన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగిపోయాయని... చిల్లర రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ బలమే తెలంగాణ బలం... బీఆర్ఎస్ గళమే... తెలంగాణ గళమన్నారు. తెలంగాణ బలంగా ఉండాలంటే బీఆర్ఎస్ బలంగా ఉండాల్సిందే అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఆగిపోయాయన్నారు. రైతుబంధును తీసుకువచ్చిందే బీఆర్ఎస్ అన్నారు. తమ హయాంలో 24 గంటల విద్యుత్ ఇచ్చామని, నీళ్లు ఇచ్చామని దీంతో పంటలు బాగా పండాయన్నారు. కానీ ఇప్పుడు మార్చి నెలలోనే పంటలు ఎండిపోతున్నాయని మండిపడ్డారు.ఓటు తమాషా కోసం వేయవద్దని మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అలాగే చేశారన్నారు. ఈసారి చూసుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. మొన్న నన్ను ఇక్కడే నిలబెట్టారు కానీ గెలిపిస్తే కనుక దేశాన్ని కదిలించేవాడినని అన్నారు. ఒక బ్రేక్ వచ్చిందని ఇప్పటికైనా మించిపోయిందని లేదని పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే పోలీసులు వేధిస్తున్నారని.. కానీ పోలీసులు అలా చేయడం సరికాదన్నారు. పోలీసులకు రాజకీయాలు వద్దని సూచించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కూడా కొన్ని కుక్కలు ఇలాగే మొరిగినా తాము పట్టించుకోలేదన్నారు. ఒకటి రెండు మినహా అన్ని హామీలను అమలు చేశామని తెలిపారు. ఇంటింటికి నల్లా ఇవ్వకుంటే ఓట్లు అడగనని చెప్పి ఆ హామీని అమలు చేశానన్నారు.భూమి, ఆకాశం ఉన్నంత కాలం బీఆర్ఎస్ ఉంటుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడంతో బీఆర్ఎస్ పని అయిపోయిందని కొన్ని బేవార్స్ ఛానల్స్ అంటున్నాయని కానీ మీరే మా వద్దకు వచ్చి.. మళ్లీ సలాంలు కొడతారన్నారు. ఎవరో ఒకరిద్దరు మన పార్టీ నుంచి పోతే భయపడేది లేదని పార్టీని వీడి వెళుతున్న వారిని ఉద్దేశించి అన్నారు.

## ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీ ఖాన్‌లకు

# కేబినెట్ ఆమోదం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీ ఖాన్ పేర్లను ఖరారు చేస్తూ తెలంగాణ కేబినెట్ మంగళవారం తీర్మానం చేసింది. హైకోర్టు ఆదేశాలతో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల అభ్యర్థుల పేర్లను మరోసారి తీర్మానం చేసింది. ఈ రెండు పేర్లను తిరిగి గవర్నర్ ఆమోదం కోసం పంపించనున్నారు. కాగా, కోదండరాంకు కేబినెట్లో చోటు దక్కవచ్చునని ప్రచారం సాగుతోంది. ఇటీవల గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో రేవంత్ ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. అంతకుముందు ప్రభుత్వం సిఫార్సు చేసిన దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పేర్లను తిరస్కరించే అధికారం గవర్నర్కు లేదని, అభ్యంతరం ఉంటే రాష్ట్ర మంత్రి వర్గానికి తిప్పి పంపాలని పేర్కొంది. ఈ క్రమంలో మళ్లీ కొత్తగా ఎమ్మెల్సీల నియామకం చేపట్టాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మరోసారి ఎమ్మెల్సీలను ఖరారు చేస్తూ కేబినెట్ తీర్మానం చేసింది.

# భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న అమిత్ షా, మాధవీలత

- ఆలయంలో అమిత్ షా ప్రత్యేక పూజలు
- అమిత్ షా పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు
- వేదమంత్రాలతో ఆహ్వానం పలికిన ఆలయ పూజారులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:కేంద్ర హోంశాఖ మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా, హైదరాబాద్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత మంగళవారం పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో అమిత్ షా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమిత్ షా పర్యటన నేపథ్యంలో చార్మినార్ పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. అమిత్ షా, మాధవీలతలకు ఆలయ పూజారులు వేదమంత్రాలతో ఆహ్వానం పలికారు. అమిత్ షా అంతకుముందు బీజేపీ సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో, ఆ తర్వాత ఎల్బీ స్టేడియంలో బీజేపీ బహిరంగ సభలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఎంపీ సీటు కూడా గెలుస్తాం

## బీఆర్ఎస్‌కు ఓటు వేసినా వృథా : కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:వచ్చే నెలలో పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. మొత్తం 17 ఎంపీ స్థానాల్లో సత్తా చాటుతామని... సికింద్రాబాద్ స్థానంలో కూడా గెలుస్తామని చెప్పారు. దేశ ప్రధాని ఎవరో ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయని అన్నారు. గత తొమ్మిదిన్నరేళ్లలో ప్రధాన మోదీ సుస్థిరమైన పాలన అందించారని చెప్పారు. లోక్ సభ ఎన్నికలపై పార్టీ కేడర్ కు దిశా నిర్దేశం చేసేందుకే కేంద్ర హోం మంత్రి అమిత్ షా హైదరాబాద్ కు వచ్చారనిశ్వా తెలిపారు. బీజేపీ సోషల్ మీడియా వారియర్స్ కు అమిత్ షా మార్గనిర్దేశం చేశారు. బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ సోషల్ మీడియా కేడర్ ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కిషన్ రెడ్డి చెప్పారు. తమ దృష్టిలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు ఒకటేనని అన్నారు. బీఆర్ఎస్ కు ఓటు వేసినా వేస్టేనని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన అంతా అవినీతిమయంగానే ఉందని విమర్శించారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC

నిట్ నెం.41/DB/EE/Alwal Circle/GHMC/2023-24, తేదీ: 11-03-2024
**పని పేరు:** క్లీనింగ్ మెటీరియల్ అందించడం. **అంచనా వ్యయం రూ. లక్షలలో : 4.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ మరియు సమయం :** 12-03-2024 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం:** 15-03-2024 మ॥ 3.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అల్వాల్ సర్కిల్ - 27, GHMC, తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అల్వాల్ సర్కిల్-27, GHMC
DIPR.RO.No.11582-PP/CL/Advt/1/2023-24 , Dt : 12-03-2024

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ డిపార్ట్‌మెంట్, యంబి సర్కిల్, సిద్దిపేట
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. 02/MB/SDPT/R&B/KGM/2023-24, తేదీ: 07-03-2024
గజ్వేల్ (ఎం)లోని ముట్రాజ్‌పల్లి (వి)లోని ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ఫైర్ స్టేషన్‌లో కొత్త ఓపెన్ ప్లాట్‌ల కోసం తాగునీటి పైపులైన్ విస్తరణ. అంచనా వ్యయం (రూ. లక్షలలో): 40.00 లక్షలు. టెండర్ డాక్యుమెంట్లు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ https://tender.telangana.gov.in నుండి లభ్యమగును మరియు టెండర్లు 07-03-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి 13-03-2024 మ॥ 3.00 గం॥ల వరకు స్వీకరించబడును. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 13-03-2024 మ॥ 4.00 గం॥ల వరకు. ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేదీ: 14-03-2024 ఉ॥ 11.30 గం॥లకు. సంప్ర॥ నెం. 9100122264. తదుపరి సవరణలు ఏవైనా ఉంటే, ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్‌లో మాత్రమే తెలియజేయబడుతుంది.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, యంబి సర్కిల్, సిద్దిపేట
DIPR.RO.No.2971-DP/CL/Advt/1/2023-24, Dt : 12-03 -2024

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, శేరిలింగంపల్లి జోన్, GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.41/SE/SLPZ/GHMC/2023-24, తేదీ: 11-03-2024
**పని పేరు:** సర్కిల్-19, SLPZ, GHMCలో RCC బాక్స్ డ్రెయిన్ నిర్మాణం. (1 ఐటం) **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 62.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 12-03-2024 మ॥ 1.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 19-03-2024 మ॥ 1.30 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** SE, SLPZ, GHMC, సెల్: 7331186858.
సం/- సూపరింటెండిగ్ వ్ ఇంజనీర్, శేరిలింగంపల్లి జోన్, GHMC
DIPR.RO.No.11562-PP/CL/Advt/1/2023-24 , Dt : 12-03-2024

సూర్య
హైదరాబాద్
బుధవారం
13 మార్చి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

ఈ మధ్య కాలంలో ఆస్తుల పంపకాల విషయంలో కొంతమంది తల్లిదండ్రులు సమానత్వం పాటించకుండా ఒక కుమారునికి ఎక్కువ ఆస్తి ఇచ్చి మరో కుమారుడికే ఏమో అరకొర ఆస్తులతో సరి పెడుతున్నారు.నిజంగా చెప్పాలంటే ఈ సమాజానికి సంబంధించి ఇది ఏ మాత్రం ఆరోగ్యకరమైన పరిణామం కాదు.

ఇందువల్ల ఒక తల్లికి చెందిన బిడ్డల మధ్యనే లేనిపోని పొరపచ్చాలు, అనవసర ఘర్షణలు సంభవించి అక్కసు, ద్వేషంతో ఒక్కొక్కసారి ఒకరిపై మరొకరు హత్యకు కుట్ర పన్నడం,కత్తులు దూసుకోవడానికి సైతం వెనుకంజ వేయకపోవడం వంటి ప్రమాదకరమైన,అపాయకరమైన పరిస్థితులు ప్రస్తుత సమాజంలో కోకొల్లలుగా సంప్రాప్తిస్తున్నాయి అనే మాట అక్షర సత్యం.ఒక విధంగా చెప్పాలంటే పరిస్థితులు ఏ విధంగా తయారు అయ్యాయి అంటే ' తోలుత గాయం అయినప్పుడే దానికి చికిత్స చేస్తే సరిపోతుంది,

అలా కాకుండా ఆ గాయం ముదిరిపాకాన పడ్డాక వైద్యం చేయించుకుంటే ఏమి ప్రయోజనం ' ఆ విధంగా ఆస్తుల పంపకాల విషయంలో తల్లిదండ్రులు మొదట్లోనే కడు జాగ్రత్త వహించి ఎవరికి చెందాల్సిన ఆస్తులు

## రసబాసగా మారుతున్న ఆస్తుల పంపకాలు!

వారికే చెందేటట్లు సరి సమానంగా వాటాలు పంచడం, వీలునామాను సైతం సరి సమానంగా వ్రాయడం వంటి కనీస జాగ్రత్తలు పాటిస్తే ప్రస్తుతం మరియు భవిష్యత్ లో సైతం వారి బిడ్డల మధ్య ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావు. అలా కాకుండా తమకున్న ఇద్దరి కుమారులలో ఒకరిపైనే ఎక్కువ ప్రేమ,అప్యాయతలు ఓలకబోసి వారికే సింహాభాగం ఆస్తిని ఇవ్వాలని చూస్తే మాత్రం ఇరువురి కుమారుల మధ్య లేనిపోని గోడవలు, వైషమ్యాలు మొదలయ్యి, వాగ్వివాదాలు సైతం ఇద్దరి మధ్య పెరిగిపోయి చివరికి అవి ' చిలికి చిలికి గాలివానలా ' మారి ఎలాంటి అవాంచనీయమైన హింసలకు అయిన దారి తీసే ప్రమాదం పొంచి ఉంటుంది. కాబట్టి ఇలాంటి అభద్రతభావాన్ని కొనికొని తెచ్చుకునే బదులు తల్లిదండ్రులు అనే వారు ఒకటికి పదిసార్లు ఆలోచించి మరీ తమ కుమారులకు ఆస్తులను న్యాయబద్దంగా పంచితే అది ఇరువురి కుమారుల కుటుంబాలకు సర్వదా శ్రేయస్కరం. అలా కాకుండా అంతా తమ చేతుల్లోనే వుంది కదా,

తమ మాటే వేద వాక్కు అనే అతివిశ్వాసంతో, అజమాయిషితో తల్లిదండ్రులు తమ ఆస్తులను ఎక్కవ భాగం ఒకరికే కట్టబెట్టాలని చూస్తే మాత్రం మొదటికే మోసం అన్నట్లు వారు తీవ్ర పరిణామాలను వారి కుమారుల నుంచి కూడా ఎదుర్కొక తప్పదు కాక తప్పదు, ఒక్కొక్కసారి ఆది శృతిమించి తల్లిదండ్రులకు సైతం వారి సొంత బిడ్డల నుంచే తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదాన్ని సైతం తీసివేయలేం.

ఏదిఏమైన ఆస్తుల పంపకాల విషయంలో మాత్రం తల్లిదండ్రులు ముందు వెనుక అలోచించి, నలుగురి పెద్ద వాళ్ళతో మంతనలు, సంప్రదింపులు జరిపిన తర్వాత మాత్రమే ఏది మంచో, ఏది చెడో ఒక్కసారి వివేకంతో యోచన చేసి మరీ తమ కుమారులకిరువురికి ఆస్తుల పంపకాలలో ఎలాంటి తేడాలు,భేదాలు చూపించకుండా ఇరువురికి సమంగా ఆస్తులు చెందేలా వారి తల్లిదండ్రులు వీలునామా వ్రాస్తే భవిష్యత్ లో ఇరువురి మధ్య ఎలాంటి అనారోగ్యకరమైన,అలజడి వాతావరణం ఏర్పడకుండా, వారిరువురు ఎటువంటి కోపోద్రేకాలకు, ఆవేశకావేశాలకు లోను కాకుండా చాలా ప్రశాంతమైన వాతావరణంలో అంటే ' సర్వేజనా సుఖినోభవంతు ' అన్న రూపేనా తమ బిడ్డలు అందరూ అత్యంత సురక్షితంగా, రక్షణాత్మకంగా వారి మానాన వారు సుఖంగా, ఒక మంచి భద్రతభావంతో జీవించగలుగుతారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏమైనా ఒక తల్లికి పుట్టిన కుమారులు ఇద్దరు సమానమే, ఇందులో ఏ ఒక్కరూ తక్కువ కాదు అనే స్ఫూర్తిదాయకమైన పంథాలో ముందుకు వెళ్లి ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులను సమానంగా, వాగ్వివాదాలకు, సమస్యాత్మక పరిస్థితులకు అతీతంగా పంచగలిగితే ఏ ఒక్క కుటుంబంలోని సభ్యులు అయిన ఒకరికొకరు ప్రేమ, అప్యాయతలతో,అనురాగాలు, అనుబంధాలతో మసలుకుంటూ కుటుంబం అంటే ఈవిధమైన, ఇలాంటి ఆదర్శమైన పంథాలో నడవాలి అని ఈ సమాజం, ఈ సమాజంలోని ప్రజలు భావించేలా ఆ కుటుంబం నిత్య నూతనంగా, ఎనలేని ఆనందాలకు, సంతోషాలకు నిలయంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లడం తథ్యం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# పొత్తులు - పై ఎత్తులు!

■ జనం ఆలోచనలకు అనుగుణంగా ప్రతిపక్ష పార్టీలు ■ పొత్తుల ఆవశ్యకతపై తమ శ్రేణులకు దిశానిర్దేశం తప్పని సరి ■ బీజేపీతో పొత్తు వల్ల సానుకూలం కొంత ప్రతికూలత కొంత ■ ఇప్పటికే పాతమిత్రులను ఎన్డీయేలో చేరాలని ఆహ్వానించిన ప్రధాని ■ రాజకీయ ప్రయోజనాల కోసం కాక రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యంగా టిడిపి ఎన్డీఏలోకి

మన్నవ సుబ్బారావు
9949777727



ప్రజలు కోరుకున్నదే జరిగింది. ఈ పొత్తుల కోసమే చాలా కాలం నుంచి ఎదురుచూస్తున్నారు. వారి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ముందుకు కదిలాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటును బ్యాలెట్ బాక్స్ వరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అన్ని పార్టీలు సమిష్టిగా తీసుకోవాలి. ఓట్లు బదిలీలో కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి. వాటిని అధిగమించి పొత్తు దిశగా ఓటర్లను సన్నద్ధం చేయడం అంత తేలికకాదు. దానికి ముందు పొత్తుల ఆవశ్యకతపై ఆయా పార్టీలు తమ శ్రేణులకు దిశానిర్దేశం చేసి కార్యోన్ముఖులను చేయాలి. బీజేపీతో పొత్తులో జరిగిన జాప్యం ఓట్ల బదిలీపై ఎంతోకొంత ఉంటుంది. ఈ పొత్తులను రాష్ట్ర బీజేపీలో అధికశాతం మంది నాయకులు ఆహ్వానిస్తున్నారు. మరికొంత మంది వ్యతిరేకిస్తున్నారు.

బీజేపీతో పొత్తు వల్ల కొన్ని సానుకూల, మరికొన్ని ప్రతికూల అంశాలు ఉన్నాయి. జాతీయ స్థాయిలో మోడీకి ఉన్న చరిష్మా, హిందుత్వవాదం రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో ఎంతోకొంత ప్రభావం చూపుతుందని ఆశిస్తున్నారు. బీజేపీ సైతం ఈ సారి ఎన్నికల్లో 400 పార్లమెంట్ స్థానాల్లో గెలవాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. దానికి అనుగుణంగా పాతమిత్రులను ఎన్డీయేలో చేరాలని ఆహ్వానించారు. దీంతో తెలుగుదేశంతో జనసేన, బీజేపీ చేతులు కలిపాయి. బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కూడా టీడీపీ ఎన్డీయేలో చేరుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ పొత్తులో రాష్ట్ర ప్రయోజనాలే తప్ప రాజకీయ ప్రయోజనాలు ఏమాత్రం లేవని మిత్రపక్షాలు చెబుతున్నాయి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా గాడితప్పింది. విధ్వంసకర పాలనతో అన్ని వ్యవస్థలను రాజ్యాంగబద్ధంగా పనిచేయకుండా నిలిపివేశారు. పన్నులపై పన్నులు పెంచారు. నిత్యావసర ధరలు ఆకాశాన్నంటాయి. హింస, పీడన, వంచనలతో ఐదేళ్ల కాలం పూర్తైందని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి.

కొత్త ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టపోగా పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు కూడా పూర్తిచేయలేకపోయారు. విభజన హామీల వల్ల చేకూరిన కొన్ని ప్రయోజనాలను గత ప్రభుత్వం సమర్థంగా పూర్తిచేసింది. ఐఐటీ, ఐఐఎం, పెట్రోలియం యూనివర్సిటీ, గిరిజన విశ్వవిద్యాలయం, ట్రిపుల్ ఐటీ, ఎయిమ్స్ లకు భూములు కేటాయించారు. కేంద్ర ప్రభుత్వం కూడా వెంటనే నిధులు విడుదల చేయడంతో నిర్మాణాలు పూర్తిచేశారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు జగన్ కనీసం భూమిని కూడా కేటాయించలేదు. రాజధాని, పోలవరం లాంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల్లో సైతం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. అధికార మార్పిడే లక్ష్యంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ముందుకుసాగారు. చక్కటి రాజకీయ పరిణితిని ప్రదర్శించారు. దీంతో సరికొత్త రాజకీయ పునరేకీకరణకు పునాది పడింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర శ్రేయస్సును కోరి భావసారూప్యం కలిగిన వ్యక్తులు, పార్టీలు ఒక తాటిపైకి వచ్చాయి. ప్రతిపక్షాలు జట్టుగా పోటీచేస్తే ఓటమి తప్పదని వైసీపీ భయపడుతోంది. అందుకే దమ్ముంటే ఒంటరిగా పోటీ చేయాలని రెచ్చగొట్టారు.

ప్రజాస్వామ్యంలో పొత్తులు అత్యంత సహజం. ఇది ఆయా పార్టీల అంతర్గత వ్యవహారం. పొత్తులు చూసి వైసీపీ ఎందుకు భయపడుతోంది? సింహం సింగిల్ గా వస్తుందని మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించిన జగన్ రెడ్డి.. పొత్తులు విచ్ఛిన్నం చేయడానికి తన శక్తివంచన లేకుండా పనిచేశారు. పొత్తులు కుదురకుండా ఉండేందుకు రాష్ట్రంలో తన అనుకూల బీజేపీ నాయకులను ప్రయోగించారు. అవి సత్ఫలితాలు ఇవ్వకపోవడంతో తానే స్వయంగా రంగంలోకి దిగి పలుమార్లు ఢిల్లీ చుట్టూ ప్రదక్షణలు చేసినా ఉపయోగం లేకుండా పోయింది. ముఖ్యమంత్రి తన స్థాయిని దిగజార్చుకుంటూ పవన్ కల్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేశారు. మూడు పెళ్లిళ్లని, ప్యాకేజీ స్టార్ అని దుర్భాషలాడారు. పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి కావాలని, సీట్ల సంఖ్యపై, ముఖ్యమంత్రి పదవిపై అనేక రూపాల్లో ప్రచారం చేశారు. జనసేన పార్టీ వారిని, పవన్ కల్యాణ్ సామాజికవర్గం వారిని రెచ్చగొట్టే ప్రయత్నాలు కూడా చేశారు. కానీ అవేమీ ఫలించలేదు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఒక అవగాహనతో మిత్రభేదాన్ని పాటించారు.

తెలుగుదేశం, బీజేపీ, జనసేన కలిసి పోటీచేస్తాయనే చర్చ చాలాకాలం నుంచి ఉంది. ఈ కలయిక రాష్ట్ర ప్రజల్లో ఉన్న అభద్రతాభావం, భయం పోగొట్టి నైతికస్థైర్యం నింపుతుంది. 2019లో జరిగిన ఎన్నికల్లో ఓట్ల చీలికల వల్ల జరిగిన నష్టాన్ని గుర్తించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని రాష్ట్ర ప్రజలు, రాజకీయ పార్టీలు చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. దీనికోసం జనసేన అధినేత పవన్ కల్యాణ్ చొరవ చూపారు. బీజేపీ నుంచి సరైన స్పందన రానప్పటికీ పవన్ కల్యాణ్ ఎక్కడా తన వంతు ప్రయత్నం ఆపలేదు. బీజేపీ జాతీయపార్టీ అయినప్పటికీ ఏపీలో దాని ప్రభావం అంతంత మాత్రమే. కానీ బీజేపీ పొత్తు వల్ల ఎన్నికల సమయంలో జగన్ అక్రమాలకు, అరాచకాలకు అధికార దుర్వినియోగానికి అడ్డుకట్టపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలను ఎన్నికల కమిషనర్ నిరోధించే ప్రయత్నం చేశారు. కానీ జగన్ రెడ్డి దౌర్జన్యాలను, రిగ్గింగ్ లను, బలవంతపు ఏకగ్రీవాలను, అభ్యర్థులపై దాడులను నిలువరించలేకపోయారు. దీంతో ఎన్నికలు ఏకపక్షంగా జరిగాయి. ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని బీజేపీతో కలిసి ముందుకు సాగాలనుకున్నారు.

ఇదంతా నాణేనికి ఒకవైపు మాత్రమే. రాష్ట్రంలో, దేశంలో ఒకే తరహా పాలన సాగుతోందనే భావన రాష్ట్ర ప్రజానీకంలో బలంగా ఉంది. కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలతో ఫెడరల్ వ్యవస్థ బలహీనపడింది. భావప్రకటనా స్వేచ్ఛకు సంకెళ్లు వేసి పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తూ కేంద్రంలో పాలన సాగుతోంది. విశాఖ ఉక్కు, విభజన హామీల అంశాలు కూడా తెరమీదకు వస్తాయి. రాష్ట్రానికి కేంద్రం అన్యాయం చేసిందని, గత ఐదేళ్లుగా జగన్ రెడ్డి అవినీతి, అక్రమాలకు కేంద్ర ప్రభుత్వం సహకరించిందనే భావన ప్రజల్లో ఉంది. రాష్ట్ర బీజేపీలో ఒక వర్గం ఇప్పటికీ వైసీపీ ప్రభుత్వ తప్పిదాలను సమర్థిస్తూనే ఉంది. రాజధాని లేని రాష్ట్రంగా చేశారని మాట్లాడటం తప్ప చేతల్లో బీజేపీ ఎలాంటి ప్రయత్నం చేయలేదు. అలాగే రుణపరపతిపై ఎలాంటి ఆంక్షలు విధించకుండా ఆంధ్రప్రదేశ్ ను రుణాల ఊబిలో నెట్టేందుకు తమవంతు సహకారాన్ని అందించారు. వివేకానందరెడ్డి హత్య కేసులో జగన్ రెడ్డికి అనుకూలంగా పనిచేశారనే అపోహలు కూడా ఉన్నాయి. బీజేపీతో పొత్తు వల్ల ముస్లిం మైనార్టీ ఓట్లకు కొంతమేర గండిపడే ప్రమాదం ఉంది. ఓట్ల పరంగా బీజేపీ వల్ల పెద్దగా ప్రయోజనం లేదని, గత ఎన్నికల్లోనే నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయని, ఓట్ల బదలాయింపు కూడా అంత సులభంగా ఉండదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఏపీ ప్రజల్లో బీజేపీ పట్ల సానుకూలత లేనప్పుడు టీడీపీ-జనసేన ఈ సవాళ్లను ఎలా అధిగమిస్తారో వేచిచూడాలి.

పొత్తులుపై చంద్రబాబు చాణక్యం ఫలించింది. ఈ పొత్తు రాష్ట్రంలో విధ్వంస పాలనకు చరమగీతం పాడి అభివృద్ధికి బాటలు వేస్తుందని ప్రజలు భావిస్తున్నారు. పొత్తుల వల్ల సీట్ల సర్దుబాటులో టీడీపీకి కొన్ని ఇబ్బందులు ఉన్నమాట వాస్తవం. మిత్రపక్షాలకు కేటాయించే స్థానాల్లో గత ఐదేళ్ల నుంచి తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ ల రూపంలో తమ సమయాన్ని, ఆర్థిక వనరులను వెచ్చించి అధికారపక్షంపై పోరాటాలు చేశారు. ఇప్పుడు వారి పరిస్థితి ఏంటి? వారిని ఎలా బుజ్జగిస్తారో చూడాలి. వారి త్యాగాలకు, శ్రమకు అసలు గుర్తింపు ఉంటుందా? వీటిన్నింటిని ఎలా పరిష్కరిస్తారు? రాష్ట్రంలోని కొన్ని ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హామీలు ఇవ్వకపోతే ఆశించిన ఫలితాలు చేకూరవు. పొత్తుల్లో హేతుబద్ధత లోపించినా, మిత్రభేదాన్ని వీడినా ప్రత్యర్థికి లాభం చేకూరుతుంది. అన్ని పార్టీలు కూడా ఫిరాయింపులను యథేచ్ఛగా ప్రోత్సహించాయి. దీనిని ఓటర్లు ఎలా స్వీకరిస్తారో వేచిచూడాలి. ఓట్ల బదిలీ సక్రమంగా జరగకపోయినా, ఆయా పార్టీల కార్యకర్తలను, నాయకులను పొత్తుల దిశగా సన్నద్ధం చేయకపోయినా తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు. ప్రత్యర్థుల చేతుల్లో పావులుగా మారకుండా మిత్రపక్షాలు అప్రమత్తంగా ఉంటే మార్పు తథ్యం.

# ఓటరు చైతన్యమైతేనే పార్టీ ఫిరాయింపులకు అడ్డుకట్ట

■ అనైతికంగా అవకాశవాదంతో పార్టీ మారుతున్న నేతలు ■ ప్రభుత్వాలు తమ పలుకుబడితో విపక్ష నేతలపై వలలు ■ వారసత్వ రాజకీయాల కోసం పార్టీ పిరాయింపులకు మూలం ■ అవకాశ వాదమే అర్హతగా భావిస్తున్న అన్ని పార్టీల నేతలు ■ నాడు సిద్ధాంత నిబద్ధత అంకిత భావమే ఎంపికకు గీటురాయి ■ కానీ నేడు సిద్ధాంతాలను గాలికొదిలేస్తున్న నాయకులు

ముఖేష్ సామల
9703973946



దేశంలో త్వరలో లోకసభకు సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది దేశ రాజకీయాలలో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. గాలి ఎటు వీస్తే అటు మారే నాయకుల సంఖ్య పెరిగింది. గెలుపు గుర్రాలను ఎన్నికల్లో నిలిపే రాజకీయ సంస్కృతి రాజ్యమేలుతుంది. గెలుపే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీలు 'అభ్యర్థులు గెలుపు అవకాశాలు వున్న పార్టీకి మారిపోవడం. పార్టీ సిద్ధాంతాలతో పని లేకుండా అనైతికంగా అవకాశవాదంతో అధికారం కోసం పార్టీ మారుతున్నారు. ప్రభుత్వంలో పలుకుబడి తమకు అనుకూలంగా ప్రభుత్వ నిర్ణయాలు ధన సంపాదన లాంటివి పిరాయింపులకు దారితీస్తున్నాయి. సంఖ్యాపరంగా శాసనసభలో సాధారణ మెజార్టీ దగ్గర స్థానాలు పొందినట్లయితే పార్టీ పిరాయింపులు ఎక్కువ జరుగుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ అధికారంలోకి రాదని భావిస్తే ఇతర పార్టీల్లోకి పిరాయింపులు జరుగుతాయి. ఉదాహరణకు రెండు తెలుగు రాష్ట్రాలలో బి 'ఆర్ 'ఎస్ వైఎస్' ఆర్ సి. పి పార్టీ లకు చెందిన ఎం 'పి'లు' బిజెపి ' కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. పార్టీలకు సమర్థవంతమైన నాయకత్వం లేకపోవడం. అంతర్గత ప్రజాస్వామ్యం లోపించడం. ముఠా రాజకియాలు. వారసత్వ రాజకీయాలు పార్టీ పిరాయింపుల్లో కీలక పాత్ర పోషిసున్నాయి. అవకాశవాదమే ఎన్నికల్లో పోటీ చేయడానికి అదనపు అర్హతైంది. ఎన్నికల్లో పోటీ చేసి గెలిచేందుకు ఏదో ఒక పార్టీ టిక్కెట్ దక్కించుకొని అధికారంలోకి రావడమే ధ్యేయంగా నిస్సిగ్గుగా పార్టీలు పిరాయించే జంప్ జిలానీల వికృత సంస్కృతి పెట్రేగి పోతుంది. అంతకు ముందు తాము చేసిన వాగ్దానాలు ప్రజలకు చెప్పిన మాటలు వదిలి రాత్రికి రాత్రే పార్టీలు మారుతున్నారు.తమ నాయకత్వం మీధ విశ్వాస ముంచి గెలిపించిన కార్యకర్తలను విడిచి యదేచ్ఛగా పార్టీలు మారి కండువాలు మార్చే రాజీ రాజకీయాలు చోటు చేసుకోవడం ప్రజాస్వామ్యానికి తనను నమ్ముకున్న కార్యకర్తలకు సవాల్ గా పరిణమించింది.ఎన్నికల్లో కష్టపడి ఎన్నో ఆశలతో గెలిపించుకున్న ప్రజా ప్రతినిధులు పార్టీ మారితే కార్యకర్తలు కల్లప్పగించి చూస్తూనే ఉన్నారు తప్ప తమ నాయకుడు పార్టీ మారడాన్ని అడ్డుకోలేని స్థితిలో ఉన్నారు. స్వాతంత్రం వచ్చిన రోజుల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక కార్యకర్తల అభిప్రాయం ప్రకారం జరిగేది.రాజకీయ పార్టీలు వాటి నాయ కత్వం పార్టీ సిద్ధాంతాలకు క్రమశిక్షణకు కట్టుబడి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకవెళ్ళే అంకితభావం సేవాభావం ప్రజలతో మెరుగైన సంబంధాలు ఉన్న అభ్యర్థులకు పార్టీలు ఎన్నికల్లో పోటీ చేసేందుకు టిక్కెట్లు ఇచ్చేవారు. ఓడిన గెలిచిన జీవితాంతం పార్టీకి సేవలు అందించేవారు.రాజకీయాల్లో కొనసాగే వారు నాడు రాజకీయాల్లో సమాజ సేవకులు త్యాగధనులు 'స్వతంత్ర పోరాట యోధులు 'నిస్వార్థ సేవకులు 'క్రియాశీలక పాత్ర పోషించేవారు.పార్టీ ఫిరాయించే వారిని చులకనగా చూసే సామాజిక వాతావరణం వుండేది. నాడు వెనుక ముందు ఆలోచించి పార్టీ మారే వారు. నాడు సిద్ధాంతాల పరంగా విభేదించి పార్టీలు మారే వారు . గతంలో ఉన్న పార్టీ ద్వారా వచ్చిన పదవులకు రాజీనామా చేసే వారు. ఇందిరా కాంగ్రెస్ పార్టీ అవతరణ తర్వాత పార్టీ ఫిరాయింపుల సాంప్రదాయం జోరందుకుంది .కానీ నేడు పూటకో పార్టీ మారే ఫిరాయింపు వీరులు పెరిగిపోయారు.పార్టీలు చీలడం ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం. ఆదునిక ప్రజాస్వామ్య లక్షణమైంది.

ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఒక పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసి పార్టీ బి ఫార్మ్ ఇవ్వక పోతే మరో పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే నాయకులు పార్టీలు మారి కండువాలు మార్చుకున్న సంఘటనలు చోటు చేసుకోవడం సర్వ సాధారణ మైంది.లిపార్టీ పిరాయింపులు బి మారుతున్న రాజకీయాల స్వభావంలి గతంలో ఒకరి పై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకున్న వారు ప్రజా సేవా పేరు మీద పాత తిట్లను ఆరోపణలను మరిచిపోయి వారు పవిత్రులుగా మారిపోయే నవ రాజకీయాలు చోటుచేసు కుంటున్నాయి. పార్టీల ఫిరాయింపు వల్ల రాజకీయాల స్వరూపం స్వభావాలు మారిపోతున్నాయి.స్వాతంత్రం తొలి రోజుల్లో ప్రతి రాజకీయ పార్టీ నియోజక వర్గంలో పోటీ చేసే అభ్యర్థులను 5 సంవత్సరాల ముందే ప్రకటించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమర్థత 'దక్షత వున్న వ్యక్తులను అభ్యర్థిగా ప్రకటించేవారు. కానీ నేడు జాతీయ పార్టీలు' ప్రాంతీయ పార్టీలు 'ఉప ప్రాంతీయ పార్టీలు నామినేషన్ కంటే ఒక రోజు ముందు అభ్యర్థులను ప్రకటించడం వల్ల పార్టీ పిరాయింపులు ఎక్కువగా జరుగుతున్నాయి. చట్ట సభలకు జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రతిభ సామర్థ్యం కలిగిన ఉత్తమ అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చే స్థితిలో రాజకీయ పార్టీలు ముళ్ళ గుల్లాలు పడుతున్నాయి. పార్టీలు ధనికులు కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులకు టిక్కెట్లు ఇవ్వడంలో పోటీ పడుతున్నాయి. ' వాణిజ్య' వ్యాపార రంగ నిపుణులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపడం రాజకీయ పార్టీలు వారికే టిక్కెట్లు ఇవ్వడం వల్ల దేశ ప్రజల అభివృద్ధి సంక్షేమం ఆశించిన మేరకు జరుగలేదు. ఎన్నికల్లో పోటీ చేసి గెలువాలంటే కోట్లాది రూపాయలు కర్చు చెయ్యాలి. సాధారణ పౌరుడు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. కులం' మతం 'ప్రాంతం బాషా 'ప్రాతిపదిక మీద ఓట్లు అడిగే సంస్కృతి సాంప్రదాయం కొనసాగడం వల్ల నియోజ వర్గంలో అధికసంఖ్యలో ఉన్న కులానికి చెందిన అభ్యర్థికి టికెట్ ఇవ్వడం జరుగుతుంది. రాజ్యాంగం అందరికి సమాన రాజకీయ అవకాశాలు కల్పించింది. కానీ రాజకీయాలు కులం 'మతం ప్రాంతం 'మైనార్టీ పేరు మీద చెలామణి అవుతున్నాయి. కులం' డబ్బు ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఎన్నికలు ఖరీదైనవిగా మారినాయి. ఒక నియోజ వర్గంలో గెలువాలంటే 100 కోట్ల నుండి 500 కోట్ల రూపాయల వరకు వ్యయం చెయ్యలిసి వస్తుంది.పార్టీకి డబ్బులు ఇచ్చి టిక్కెట్ దక్కిచుకుంటున్నారు. పార్టీలు టిక్కెట్లు ఆశించే వారి నుండి పార్టీకి చందాలు వసూలు చేస్తున్నారు. రాజకీయాల్లోకి ధనంతో ప్రవేశించి ధన సంపాదనలో పోటీ పడి రాజకీయాలను వాణిజ్య వ్యాపార పరం చేశారు.

ఓటర్లు ఎవరిని గెలిచినప్పటికీ సంక్షేమ పథకాలు పొందడం తమ హక్కుగా భావిస్తున్నారు. ఎవరు గెలిచిన సంక్షేమ పథకాలు చెలామణి అవుతాయి. అవి ఆగిపోవని ఉచితాలు ' జనాకర్షణ పథకాలు ప్రభుత్వాలకు ఊపిరిగా మారాయి.ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన పథకాల పేర్లు తప్ప వాటిని కొనసాగిస్తారనే భావన ఓటర్లలో ఉంది. అన్ని రాజకీయ పార్టీలు అభివృద్ధిని గాలికి వదిలేసి ' పథకాలతో ఉచితాలను ఎరగాచూపి ఓట్లను రాబట్టు కునే ఓటుబ్యాంకు దృక్పథం పెచ్చరిల్లింది .పార్టీలు ఓటరును ఓటింగ్ యంత్రం స్థాయికి దిగజార్చాయి. రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఎన్నికల్లో గెలవడానికి ఓటుకు నోటు ఇచ్చే సంస్కృతిని పెంచి మార్కెట్లో ఓటర్లు వస్తువు స్థాయికి దిగజార్చినారు. ఉచితలకు 'తాయిలాలకు ఓటరు ఆకర్షితుడై ఓటు వేస్తున్నారు. అభివృద్ధిని సంక్షేమాన్ని సమదృష్టితో చూసేముఖ్యమంత్రి ఎన్నికైనప్పుడు మాత్రమే దేశం' రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చైతన్య వంతమైన ఓటర్లు ఆలోచిస్తున్నారు. పార్టీలు ఓటర్ల యొక్క బలహీనతలపై రాజకీయాలు చేస్తూ దేశ ప్రయోజనాలను పార్టీ ప్రయోజనాల కొరకు బలి పెట్టి ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేస్తున్నారు. రాజకీయ పార్టీలు సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారం నుండి ఓటర్ స్లిప్పుల' పంపిణీ పోలింగ్ 'కౌంటింగ్ 'ఏజెంట్ల వరకు జరిగే కార్యక్రమాలను పార్టీ కార్యకర్తలతో కాకుండా రోజువారి కూలీలతోనిర్వహించడం వల్ల కార్యకర్తలు లేకపోయినా నాయకులు తయారయ్యే విచిత్ర సంస్కృతి నెలకొన్నది. కార్పోరేట్ ఎన్నికల సంస్కృతి కి ఓటర్లు అలవాటు పడ్డారు .ఆయా పార్టీల కార్యకర్తల్లో డబ్బులు తీసుకొని పనిచేసే అలవాటు పెరిగింది. ఒకప్పుడు పార్టీ కార్యకర్తలే ఎన్నికల ప్రచారం ఓటర్ల స్లిప్పులు 'పంపిణీ స్వయంగా చూసుకునేవారు. పార్టీ అభ్యర్థుల విజయానికి చిత్తశుద్ధితో పనిచేసే వారు. రాను రాను క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తలు తగ్గిపోయి పార్టీ నాయకత్వానికి కార్యకర్తలకు మధ్య దూరం పెరిగింది. ప్రతి పనికి డబ్బులు తీసుకొని పనిచేసే సంస్కృతి పెరిగింది .దీనివల్ల నాయకులు కార్యకర్తలు అభద్రతాభావానికి లోనవుతున్నారు. ప్రజల ఇష్టా ఇష్టాలతో సంబంధం లేకుండా డబ్బు' కులమే 'ప్రామాణికంగా అభ్యర్థులను ఎంపిక చేసి వారి నెత్తిన రుద్దుతున్నారు. కార్యకర్తల అభిప్రాయాన్ని సేకరించకుండా స్థానిక అభ్యర్థులను కాకుండ దిగుమతి చేయబడిన నాయకులను వారు భరించవలసిన వస్తుంది.

చట్టసభల్లోకి క్రిమినల్స్ ధనస్వాములు' రియలిస్టులు డ్రగ్ 'మాఫియా ప్రవేశించి కోట్లాది రూపాయలు పెట్టుబడును పెట్టి అధికారాన్ని హస్తగతం చేసుకొని తమ వ్యాపార లాభాలను పెంచుకోవడానికి రాజకీయాలను సాధనంగా వాడుకుంటున్నారు. రాజకీయాలు వాణిజ్య పరమైపోయి ధనికులు మాత్రమే చట్టసభల్లో ప్రవేశించే పరిస్థితి నెలకొంది .గతంలో ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాల గురించి ఆలోచించేవారు. కానీ ఇప్పుడు ఓడిన గెలిచిన పార్టీలు రెండు ప్రతి విషయాన్ని ఎన్నికల కోణంలోని ఆలోచిస్తు పని చేస్తున్నాయి. ఓటర్లను ఎలా ప్రభావితంచెయ్యాలి.? ఓటర్ల బలహీనతలు ఏమిటి ?ఓటర్లు ఏ విధంగా తమ వైపు మొగ్గు తారు? అనేటువంటి సర్వేలపై ఆధారపడి అభ్యర్థులను ఎంపిక చేయడం కార్యకర్తల అభిప్రాయాలు తీసుకోకపోవడం . ఎన్నికల వ్యూహకర్తల సర్వేలు 'సలహాల సంప్రదింపుల పైనపార్టీలు అభ్యర్థులను ఎంపిక చేయడం ఎన్నికల వ్యూహాలను రూపొందించు కోవడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీకి ప్రజల పట్ల ఉన్న విశ్వసనీయత తెలియని గందరగోల పరిస్థితి దాపురించింది. దొంగ ఓట్ల బెడద ఎక్కువైంది. ప్రతి సారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ లిస్టులో బోగస్ ఓటర్ల పేర్లు చోటు చేసుకుంటున్నాయి. ఎన్నికల కమిషన్ నియమాలను ఉల్లంఘిస్తూ ఒకే ఇంటిలో వందలాది ఓటర్లు నమోదైన ఆధారాలు ఉన్నప్పటికీ వారిని బోగస్ ఓటర్లుగా గుర్తించినప్పటికీ వారిపై ఎలాంటి చర్య తీసుకోక పోవడం ఎన్నికల సంఘం నిర్లక్ష్యం ఉదాసీనత ఎన్నికల వ్యవస్థ పవిత్రత మీద విశ్వసనీయత తగ్గింది. ఓటరు లిస్టులో లోపాలు ఓటరు లిస్టుల రిగ్గింగు ప్రజాస్వామ్యానికి సవాల్గా పరిణమించింది. ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే పరిస్థితులు లేవు. అధికార బలం' ధన బలం' ఉన్న వారే ఎన్నికలను శాసిస్తున్నారు. స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం రాజ్యాంగం మనకు అందించి కాని పనిచేయడంలో దాని స్వయం ప్రతిపత్తిని కూల్పోయింది .గత ఎన్నికల సమయంలో బూతుల్లో ఏకంగా ఓటర్ లిస్టులనే రిగ్గింగ్ చేసే సంస్కృతి పెరిగింది. కులం' మతం 'ప్రాంతం' డబ్బు వీటన్నింటినీ ఓటర్ల మీధ ప్రయోగించడంతో ఎన్నికల వాతావరణం పూర్తిగా కలుషితమైంది . ప్రజా సేవ లక్ష్యంగా రాజకీయాలలో ప్రవేశించే వారి సంఖ్య తగ్గిపోయింది . ప్రతి ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలవాలి . ప్రజలు గెలవాలి. అందుకు విజ్ఞులైన ఓటర్లు చైతన్యవంతమై పార్టీ పిరాయించిన అభ్యర్థులను బూతు లోనే ఓటుతో గుణపాఠం చెప్పాలి.

# లాభాల్లోకి స్టాక్ మార్కెట్ సూచీలు

**సెన్సెక్స్ 165 పాయింట్లు, నిఫ్టీ 3 పాయింట్లు చొప్పున లాభం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. సోమ వారం నాటి భారీ నష్టాల నుంచి కోలుకున్నాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమై అదే ఒరవడిని కొనసాగించాయి. ఐటీసీలో బ్రిటిష్ అమెరికన్ తొబాకో కంపెనీ వాటాలు విక్రయిస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఐటీసీ షేర్లు నష్టాలు ఎదుర్కొన్నాయి. అధిక వెయిటేజీ ఉన్న స్టాక్ కావడంతో సూచీల పరుగుకు బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఉదయం 73,516.42 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 73,342.12- 74, 4004.16 మధ్య చలించింది. చివరికి 165.32 పాయింట్ల లాభంతో 73,667.96 వద్ద ముగిసింది. నిఫ్టీ 3 పాయింట్ల లాభంతో 22,335.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 82.78గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్డీఎఫ్సీ బ్యాంక్, టీసీఎస్, మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్, రిలయన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,ఐటీసీ, టాటా మోటార్స్, నెస్లే ఇండియా షేర్లు నష్టపోయాయి.




## ఐక్యూ ఫుల్లీ లోడెడ్ జెడ్9 లాంచ్




న్యూఢిల్లీ : హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ తన జెడ్ సిరీస్ పోర్ట్ ఫోలియో నుంచి ఫుల్లీ లోడెడ్స్మార్ట్ ఫోన్ ఐక్యూ జెడ్9ను ఇవాళ భారత్ లో విడుదల చేసింది. మీడియాటెక్ డైమెన్సిటీ 7200 5జీ4ఎన్ఎం ప్రాసెసర్ తో పనిచేసే ఐక్యూ జెడ్9 730కే+ ఏఎన్టీయూ స్కోర్ తో సాటిలేని పనితీరును అందిస్తుంది. ఇందులో మొదటి సోనీ ఐఎంఎక్స్ 882 రియర్ కెమెరా సిస్టమ్, ఓఐఎస్ సామర్థ్యంతో 4కె వీడియో రికార్డింగ్, 1800 నిట్స్ పీక్ లోకల్ బ్రైట్నెస్తో ప్రకాశవంతమైన 120 హెర్ట్జ అమోఎల్ఈడీ డిస్ప్లే ఉన్నాయి. డ్యూయల్ స్టీరియో స్పీకర్లు మ్యూజిక్, ఓటీటీ వీడియోలు, గేమ్స్ కోసం సరౌండ్ సౌండ్ ను అందిస్తాయి. బోల్డ్ రియర్ కెమెరా మాడ్యూల్ మరియు బ్రష్డ్ టెక్చర్డ్ డిజైన్ కేవలం 7.83 మిమీ మందంతో పరికరానికి సొగసును జోడిస్తాయి. ఆండ్రాయిడ్ 14 ఆధారిత ఫన్ టచ్ ఓఎస్ 14 ఆపరేటింగ్ సిస్టంపై ఈ ఫోన్ పనిచేయనుంది. ఐక్యూజెడ్9 8జిబి+128జిబికి రూ.17,999 మరియు 8+256 జిబికి రూ. 19,999 కి అందుబాటులో ఉంటుంది. ఐక్యూ ఓఓ ఈ-స్టోర్ మరియు అమెజాన్లో రెండింటిలోనూ మరియు మార్చి 13 మధ్యాహ్నం 12 గంటల నుంచి అమెజాన్ ప్రైమ్ కస్టమర్లకు, మార్చి 14 మధ్యాహ్నం 12 గంటల నుంచి ఐక్యూ జెడ్9 వినియోగదారులందరికీ అందుబాటులో ఉండనుంది. స్పెషల్ లాంచ్ ఆఫర్లలో రూ.2000 ఇన్ స్టంట్ బ్యాంక్ డిస్కౌంట్, 3 నెలల నో కాస్ట్ ఈఎంఐ ఉన్నాయి. ఈ స్మార్ట్ ఫోన్ బ్రష్డ్ గ్రీన్ మరియు గ్రాఫీన్ బ్లూ అనే రెండు ప్రీమియం కలర్ వేరియంట్లలో వస్తుంది.


## వివో విమెన్ ఇన్ స్టెమ్ వేడుకలు




భారతీయ సమాజం అంచెలంచెలుగా వురోగమిస్తోంది. అయినప్పటికీ భారతీయ మహిళలు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు గణితం (స్టెమ్) రంగాలలో కెరీర్లను కొనసాగించడానికి కష్టపడుతున్నారు. భారతదేశంలో విమెన్ ఇన్ స్టెమ్ అత్యధిక నమోదు ఉందని, కానీ వారిని భారతీయ శ్రామిక శక్తిగా మార్చడం చాలా తక్కువగా ఉందని ఒక పరిశోధన అధ్యయనం పేర్కొంది. అందువల్ల, స్టెమ్ సబ్జెక్టులను అభ్యసించాలనుకునే మరియు వాటి ద్వారా కెరీర్లను నిర్మించుకోవాలనుకునే భారతీయ మహిళలకు సాధికారత కల్పించాల్సిన అవసరం ఉంది. ఈ ఆలోచనకు అనుగుణంగానే విశ్వసనీయ గ్లోబల్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ వివో తన తాజా డిజిటల్ క్యాంపెయిన్ 'ది సీట్ – సెలెబ్రేషన్ ఆఫ్ ఉమెన్ ఇన్ స్టెమ్'ను ప్రకటించింది. ఈ ప్రచారంతో, వివో మహిళల సాధికారతకు, ముఖ్యంగా స్టెమ్ విద్యా రంగంలో తన నిబద్ధతను వునరుద్ఘాటించింది. వివో దేశవ్యాప్తంగా చేపడుతున్న 'ఉమెన్ ఇన్ స్టెమ్' కార్యక్రమానికి కొనసాగింపుగా ఈ డిజిటల్ క్యాంపెయిన్ను ప్రారంభించారు.

ఎఫ్సిబి ఇండియా రూపొందించిన ఈ ప్రచార వీడియో స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు గణితం) డొమైన్లలో మహిళలకు సహాయక వాతావరణాన్ని పెంపొందించాల్సిన కీలకమైన అవసరాన్ని హైలైట్ చేస్తుంది. స్టెమ్ విద్యను, వృత్తిని అభ్యసించాలనుకునే మహిళలు, ముఖ్యంగా వెనుకబడిన సామాజిక ఆర్థిక నేపథ్యాల నుంచి వచ్చిన వారు ఎదుర్కొనే అడ్డంకులను బలీయమైన కథనం ద్వారా ముందుకు తెస్తుంది. స్టెమ్ రంగాల్లో తమ పూర్తి సామర్థ్యాన్ని సాధించడానికి మహిళలకు సాధికారత కల్పించడానికి సమాన అవకాశాలు మరియు వనరులను అందించాల్సిన ఆవశ్యకతను ఈ ప్రచారం నొక్కి చెబుతుంది.

## తొలిసారిగా హైదరాబాద్‌లో పెట్ ఫెస్టివల్



హైదరాబాద్: అతిపెద్ద పెట్ కార్నివాల్ గా లిమ్కా బుక్ ను సొంతం చేసుకున్న లిమ్కా 8వ ఎడిషన్ మరో మూడు నగరాలకు విస్తరించింది. 8వ ఎడిషన్ లో బెంగళూరు, ఢిల్లీ, ముంబై, వుణె, చండీగఢ్ లలో నాలుగు అద్భుతమైన పెట్ ఫెస్టివల్స్ నిర్వహించిన పెట్ ఫెడ్ 2024 మార్చి 16, 17 తేదీల్లో ఉప్పల్ లోని డిఎస్ఎల్ సద్గుణ మాల్ లో తన సరికొత్త ఎక్స్ ప్రెస్ ఎడిషన్ లో హైదరాబాద్ కు రానుంది. హైదరాబాద్ లో ఈ ప్రారంభ పెట్ ఫెడ్ ఎక్స్ ప్రెస్ ఎడిషన్ సాధారణాన్ని మించి, పెట్ మరియు వాటి యజమానుల మధ్య బంధాన్ని పెంచుకొనే ఒక ప్రత్యేకమైన అనుభూతిని అందిస్తుంది. ఇండీ పెట్స్ లకు ఉచిత ప్రవేశం: వాటి మూలంతో సంబంధం లేకుండా ప్రతి డాగ్ లకు స్వాగతం కుక్కలు మాత్రమే కాదు, అన్ని పెట్స్ కు స్వాగతం: క్యాట్ నెస్ అన్ని ఆకారాలు మరియు పరిమాణాలలో వస్తుంది, పిల్లులు, కుందేళ్ళు, ఇగువానాలు లేదా మీ పక్షులు, వారందరినీ కలవడానికి మేము ఉత్సాహంగా ఉన్నాము! పెట్ ఫ్యాషన్ షో: ఉత్తేజకరమైన మరియు ఆహ్లాదకరమైన దుస్తులు మరియు దుస్తులలో మీ పెట్స్ లతో రన్ వేను నడపండి. నోరూరించే ఆహారం మరియు అద్భుతమైన పెట్ మెర్చ్: మీ స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో ఒక రోజు పెట్స్ సంరక్షణ స్టాల్స్ ద్వారా బ్రౌజ్ చేయండి. పెట్స్ ల కోసం డెడికేటెడ్ ప్లే జోన్: ఈ నిర్దేశిత ప్రాంతంలో పెట్స్ స్వేచ్ఛగా ఉల్లాసంగా ఉండటాన్ని గమనించండి.

## 2023లో 2.25 బిలియన్లకు పైగా ఉడాన్ మార్కెట్

దేశంలో అతిపెద్ద ఈ-బిజినెస్-టు-బిజినెస్ ) ప్లాట్ఫారమ్ అయిన ఉడాన్ , కరెంట్ ఇయర్ 2023లో తమ ప్లాట్ఫారమ్ ద్వారా 23 మిలియన్లకు పైగా ఆర్డర్ల ద్వారా 2.25 బిలియన్లకు పైగా ఉత్పత్తులను రవాణా చేసినట్లు ఈరోజు వెల్లడించింది. ఈ ఆర్డర్లు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకూ రవాణా చేయబడ్డాయి. ఎసెన్షియల్స్ కేటగిరీ (ఫ్రెష్, ఎఫ్ఎంసిజి, స్టేపుల్స్, ఫార్మా) కింద ప్లాట్ఫారమ్ 20 మిలియన్ ఆర్డర్లను అందించింది మరియు ప్లాట్ఫారమ్ ద్వారా దాదావు 10 లక్షల టన్నుల ఉత్పత్తులు రవాణా చేయబడ్డాయి. విచక్షణ (ఎలక్ట్రానిక్స్, జనరల్ మర్చండైజ్ మరియు లైఫ్స్టైల్) కేటగిరీ కింద 70 మిలియన్లకు పైగా ఉత్పత్తులను 3 మిలియన్లకు పైగా ఆర్డర్ల ద్వారా రవాణా చేయటం జరిగింది. ఈ కాలంలో, ఈ ప్లాట్ఫారమ్లో 900 మంది అమ్మకందారులు ఒక్కొక్కరు రూ. 1 కోటి విలువైన అమ్మకాలను సాధించగా, దాదావు 600 మంది విక్రేతలు ప్లాట్ఫారమ్లో రూ. 2 కోట్ల విలువైన వ్యాపారం చేశారు.గుర్గావ్, ముంబై, వూణే, లక్నో, జైపూర్, కోల్కతా, అహ్మదాబాద్, హైదరాబాద్, ఢిల్లీ మరియు బెంగళూరు నుండి రిటైలర్లు నిత్యావసరాలు మరియు విచక్షణ ఉత్పత్తులకు అత్యధిక డిమాండ్ కలిగి ఉన్నారు. ఉడాన్ సహ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ వైభవ్ గుప్తా మాట్లాడుతూ, సాంకేతిక శక్తిని ఉపయోగించుకోవడం ద్వారా భారత్లోని చిన్న వ్యాపారాలను సాధికారపరచాలనే దాని ప్రధాన తత్వానికి ఉడాన్ కట్టుబడి ఉంది.

### సహేలీ ప్రోగ్రామ్‌పై అమెజాన్ ఇండియాతో

# గేమ్ అవగాహన ఒప్పందం

భారతదేశంలో ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాల్లో మరియు అంతకు మించి మహిళా పారిశ్రామికవేత్తల డిజిటల్ వృద్ధికి సహకరించడం తో పాటుగా ప్రోత్సహించడానికి 'గ్లోబల్ అలయన్స్ ఫర్ మాస్ ఎంటర్ప్రెన్యూర్షిప్ (గేమ్)తో అమెజాన్ ఇండియా అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేసింది. ఈ భాగస్వామ్యం ద్వారా, అమెజాన్ ఇండియా వారి డిజిటల్ వ్యవస్థాపక ప్రయాణంలో సుమారు 25,000 మంది మహిళా పారిశ్రామికవేత్తలు మరియు చేతివృత్తుల వారికి మద్దతునివ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. వ్యాపార సామర్థ్యాన్ని పెంపొందించడం , డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యాల అంతరాలను తగ్గించడం మరియు వాటిని కలెక్టబుల్ బ్రాండ్లుగా సమగ్రపరచడానికి ఇన్పుట్లను గేమ్ అందిస్తోంది . ప్లాట్ఫారమ్ యాక్సెస్ను సృష్టించడం మరియు గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలు , చేతివృత్తుల వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడం అనే లక్ష్యంతో, ఈ కార్యక్రమం వారు డిజిటల్ ల్యాండ్స్కేప్లో అభివృద్ధి చెందడానికి అవసరమైన మద్దతు మరియు వనరులను అందిస్తుంది.

భారతదేశంలోని సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల వృద్ధిని వేగవంతం చేయడానికి మరియు కొనసాగించడానికి విస్తృత-ఆధారిత వ్యవస్థాపకతను సహ-అభివృద్ధి చేయడం మరియు సులభతరం చేయడం అమెజాన్ ఇండియా మరియు గేమ్ మధ్య ఎంఓయు లక్ష్యం. అమెజాన్ కారిగార్ సహేలి ఎటువంటి ఆర్థిక పెట్టుబడి లేకుండా ఈ వ్యవస్థాపకతలో పాల్గొన్న విక్రేతలకు వరా ప్ల/శిక్షణ, ఆన్బోర్డింగ్ మరియు ఏఎం మద్దతును అందజేస్తుంది. ఇది భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు వ్యవస్థాపకత పర్యావరణ వ్యవస్థలో భాగస్వామ్యం ద్వారా 2030 నాటికి మిలియన్ల కొద్దీ స్థిరమైన ఉద్యోగాలను సృష్టించడానికి అమెజాన్ యొక్క నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది. ఇంకా, మహిళా వ్యాపారవేత్తలకు డిజిటల్ మార్కెటింగ్ కార్యక్రమాలు, పనితీరు మార్కెటింగ్, ఉత్పత్తుల జాబితా ఆప్టిమైజేషన్ మరియు అడ్వర్టైజింగ్ టెక్నిక్లపై శిక్షణ, మద్దతు అందించబడుతుంది, డిజిటల్ మార్కెట్లో ప్రస్తుత మరియు భవిష్యత్తు ట్రెండ్లకు అనుగుణంగా వారిని సన్నద్ధం చేస్తుంది.

అదనంగా, వారు విలువైన డేటా ఆధారిత పరిజ్ఞానానికి యాక్సెస్ పొందుతారు మరియు కస్టమర్ ప్రవర్తన మరియు మార్కెట్ ట్రెండ్లపై మెరుగైన జ్ఞానాన్ని పొందుతారు.

### మతానంద్ ఫౌండేషన్ మరియు ఎన్టోడ్ ఫార్మాస్యూటికల్స్

# గ్లాకోమా అవేర్నెస్ వీక్ క్యాంపెయిన్

**హైదరాబాద్ మతానంద్ ఫౌండేషన్,ఎన్టోడ్ఫార్మాస్యూటికల్‌తో కలిసి గ్లకోమా అవేర్నెస్ వీక్ క్యాంపెయిన్**




గ్లాకోమా డిపార్ట్మెంట్- సరోజినీ దేవి ఐ హాస్పిటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్ ప్రతిమ మాట్లాడుతూ, ప్రస్తుతం గ్లాకోమా యొక్క ప్రపంచ ప్రాబల్యం 72 మిలియన్లుగా ఉంది, 2040 నాటికి 90 మిలియన్లకు పెరుగుతుందని అంచనా వేయబడింది. భయంకరంగా, 90% వరకు కేసులు దీని కారణంగా నిర్ధారణ కాలేదు. లక్షణాలు లేకపోవడం. ఈ వ్యాధికి చికిత్స లేనందున స్క్రీనింగ్ ద్వారా ముందస్తుగా గుర్తించడం తప్పనిసరి, ఇది దృష్టిని కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. 40 ఏళ్లు పైబడిన వ్యక్తులు, కుటుంబ చరిత్రలో గ్లాకోమా ఉన్నవారు మరియు మధుమేహం మరియు రక్తపోటు వంటి పరిస్థితులు ఉన్నవారితో సహా హై-రిస్క్ గ్రూపులు తప్పనిసరిగా స్క్రీనింగ్ చేయించుకోవాలి. ఇతర ప్రమాదంలో ఉన్న జనాభాలో గాయం లేదా దీర్ఘకాలిక స్టెరాయిడ్ వాడకం చరిత్ర ఉన్న వ్యక్తులు, అలాగే గణనీయమైన వక్రీభవన లోపాలు ఉన్నవారు ఉన్నారు. గ్లాకోమా గుర్తింపు కోసం నిర్దిష్ట పరీక్షలతో సహా సమగ్ర కంటి మూల్యాంకనాలు స్క్రీనింగ్ సమయంలో నిర్వహించబడాలి.

సెమినార్లు, ర్యాలీలు మరియు వివిధ మీడియా ప్లాట్ఫారమ్ల ద్వారా సాధారణ ప్రజలకు మరియు ఆరోగ్య సంరక్షణ నిపుణులలో అవగాహన పెంచడం ఈ నిశ్శబ్ద మరియు దృష్టికి ప్రమాదకరమైన పరిస్థితిని ఎదుర్కోవడానికి చాలా అవసరం. అన్నారు. గ్లకోమా అవేర్నెస్ వీక్లో భాగంగా, హైదరాబాద్లోని సరోజినీ దేవి కంటి ఆసుపత్రి ప్రజా చైతన్య ప్రచారాలు, ర్యాలీలు, సెమినార్లు, వ్యాసరచన పోటీలు, నినాదాలు మరియు పోస్టర్ పోటీలు, మీడియా ప్రచారం, పేషెంట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాముల్లు, అందరికీ గ్లాకోమా స్క్రీనింగ్ ప్రోగ్రామ్ వంటి అనేక కార్యక్రమాలను మార్చి 10 నుండి మార్చి 16, 2024 వరకు, ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల మధ్య. నిర్వహిస్తోంది.

## హెయిర్ ఒరిజినల్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ రెడీ



నేచురల్ హెయిర్ ఎక్స్టెన్షన్స్ మరియు విగ్స్ బ్రాండ్ హెయిర్ ఒరిజినల్స్ హైదరాబాద్లోని హైటెక్ సిటీలో అతిపెద్ద ఎక్స్పీరియన్స్ సెంటర్ను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ ఫ్లాగ్షిప్ ఎక్స్పీరియన్స్ సెంటర్ను ప్రారంభించడంతో, డి2సి బ్రాండ్ తమ మార్కెట్ ఉనికిని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. డైరెక్ట్-టు-కన్స్యూమర్ హెయిర్ ఎక్స్టెన్షన్స్ మరియు విగ్ బ్రాండ్ హెయిర్ ఒరిజినల్స్ మార్చి 1న తమ ప్రత్యేకమైన బ్రాండ్ స్టోర్ను వైభవంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. 2500 చదరవు అడుగుల ఈ ఎక్స్పీరియన్స్ సెంటర్ ఇప్పటి వరకు హెయిర్ ఒరిజినల్స్ కు అతిపెద్దది కాబట్టి ఈ ప్రారంభం డి2సి బ్రాండ్కు ఒక ప్రత్యేక మైలురాయిని సూచిస్తుంది. ఈ స్టోర్ వురుషులు మరియు మహిళలు ఇద్దరికీ సమగ్రమైన పరిష్కారాలను అందించనుంది. రాబోయే స్టోర్ ప్రారంభంతో, బ్రాండ్ రాబోయే 12 నెలల్లో 3 కోట్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంది. ఈ వ్యూహాత్మక విస్తరణ ద్వారా, 2023-2028 మధ్యకాలంలో 8.87% సిఏజిఆర్ వద్ద వృద్ధి చెందుతుందని అంచనా వేయబడిన భారతీయ హెయిర్ ఎక్స్టెన్షన్ మరియు విగ్స్ మార్కెట్లో తన వాటాను పెంచుకోవాలని బ్రాండ్ లక్ష్యంగా పెట్టుకుంది. త్వరలో చేయబోయే ప్రారంభోత్సవాన్ని వేడుక చేయడానికి, హెయిర్ ఒరిజినల్స్ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించటానికి మరియు మొదటి 500 మంది కస్టమర్లు చేసిన కొనుగోళ్లపైకు ప్రత్యేక తగ్గింవులను అందించాలని యోచిస్తోంది. మునుపటి స్టోర్ ల కంటే రెండు నుండి మూడు రెట్లు విస్తీర్ణంలో ఉన్న కొత్త స్టోర్, 25 మంది సభ్యులతో అంకితమైన సిబ్బందిని కలిగి ఉంటుంది మరియు ఏకకాలంలో 20 మంది వినియోగదారులకు సేవలను అందిస్తుంది. ఈ ఎక్స్పీరియన్స్ సెంటర్లో స్కాల్ప్ టాపర్ మరియు ఇన్విజిబుల్ సైడ్ ప్యాచ్ల నుండి వాల్యూమైజర్లు మరియు క్లిప్ సెట్ల వరకు పూర్తి హెయిర్ ఎక్స్టెన్షన్ల శ్రేణి అందుబాటులో వుంటుంది. సెంటర్లోని ఉత్పత్తుల అంతటా ఉచిత ట్రయల్ సేవలను అందిస్తుంది. వురుషుల ప్యాచ్ సేవలు కూడా ఎక్స్పీరియన్స్ స్టోర్లో అందుబాటులో ఉంటాయి. ఈ ప్రతిష్ఠాత్మక స్టోర్ ప్రారంభం గురించి హెయిర్ ఒరిజినల్స్ సీఈఓ జితేంద్ర శర్మ, మాట్లాడుతూ హైదరాబాద్లో నాణ్యమైన సహజ జుట్టు ఎక్సటెన్షన్స్ మరియు విగ్స్ ఉత్పత్తుల కొరతను పూడ్చేందుకు, కస్టమర్లకు 'కొనుగోళ్లకు ముందు అనుభవం' నేపథ్యంను పరిచయం చేసేందుకు హైదరాబాద్లో మా ఫ్లాగ్షిప్ స్టోర్ను ప్రారంభించటం పట్ల సంతోషంగా వున్నాము. ఇప్పటి వరకు మా అతిపెద్ద స్టోర్ గా ప్రారంభంకానున్న ఈ ఎక్స్పీరియెన్స్ కేంద్రం మా క్లయింట్ల ప్రత్యేక అవసరాలను తీర్చడమే కాకుండా మా భవిష్యత్ విస్తరణలన్నింటికీ బెంచ్మార్కా ఉపయోగపడుతుందని నేను ఆశిస్తున్నాను.. అని అన్నారు.

## సిఓ2 ఉద్గారాల నియంత్రణకు ఊబర్ కొత్త ఫీచర్




గుర్గావ్ : 'ఎమిషన్ సేవింగ్స్' ప్రారంభంతో పర్యావరణానికి కర్బన ఉద్గారాలను తగ్గించడంలో రైడర్స్ వారి సహకారాన్ని ట్రాక్ చేయడానికి ఉబెర్ ఈరోజు సరికొత్త మార్గాన్ని ప్రకటించింది. ఈ కొత్త ఫీచర్ ఊబర్ గ్రీన్ వాహనాల్లో ప్రయాణించడం ద్వారా వారు ఎన్ని కిలోగ్రాముల సీఓ2 ఉద్గారాలను ఆదా చేశారనే దానిపై ఊబర్ రైడర్లకు దృశ్యమానతను అందిస్తుంది. ఈ ఫీచర్ ఢిల్లీ-ఎన్సిఆర్, ముంబై మరియు బెంగళూరు అంతటా ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది, ఇక్కడ రైడర్లు ఊబర్ యాప్లో ఆల్-ఎలక్ట్రిక్ వెహికల్ రైడ్ కేటగిరీ అయిన ఊబర్ గ్రీన్ ని బుక్ చేసుకోవడానికి ఎంచుకోవచ్చు.

రైడర్లకు వారి సహకారాల గురించి తెలియజేయడం ద్వారా మరియు తక్కువ ఉద్గారాల జీవనశైలిని స్వీకరించడానికి వారిని ప్రోత్సహించడం ద్వారా స్థిరమైన ఎంపికలకు ప్రవర్తనా మార్పు వైపు ఉబెర్ చేసిన ప్రయత్నం ఈ చొరవ చూపిస్తోంది. కొత్త ఫీచర్ను ప్రారంభించడం గురించి ఉబెర్ ఇండియా సెంట్రల్ ఆపరేషన్స్ హెడ్ నితీష్ భూషణ్ మాట్లాడుతూ, ప్రజలు నడుస్తున్న వాహనంలో ఒకే రైడ్ చేయడం ద్వారా పర్యావరణానికి ఎంతమేరకు దోహదపడతారో తెలుసుకోవడం చాలా కష్టమని మేము అర్థం చేసుకున్నాము. స్థిరమైన శక్తిపై. వారి రోజువారీ జీవితంలో సుస్థిరత గురించి మరింత సమాచారం తీసుకునే నిర్ణయాలు తీసుకోవడానికి ఆ ప్రభావం యొక్క స్థాయి వారి వేలికొనలకు ఒక ముఖ్యమైన సాధనం. ఎమిషన్ సేవింగ్స్ అలా రూపొందించబడింది! అని అన్నారు.




### అర్జెంటీనా జావో, టీమ్ అర్జెంటీనా కా మ్యాచ్ దేఖో

## టాటా గ్లూకో+ వేసవి ప్రచారం

ప్రపంచ ఛాంపియన్స్ టీమ్ అర్జెంటీనా యొక్క ఎనర్జయిజింగ్ భాగస్వామి అయిన టాటా గ్లూకో+ భారతదేశంలోని ఫుట్బాల్ ప్రేమికులకు అర్జెంటీనాను ఎలాంటి ఖర్చు లేకుండా సందర్శించే అవకాశం కల్పిస్తూ తన కొత్త సీజన్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ఏడాది చివర్లో లియోనెల్ మెస్సీ, ఏంజెల్ డి మారియా, జూలియన్ అల్వారెజ్ మరియు ఎంజో ఫెర్నాండెజ్ వంటి స్టార్ ప్లేయర్లను కలిగి ఉన్న వరల్డ్ ఛాంపియన్స్ టీమ్ అర్జెంటీనా, ప్రత్యక్షంగా ఆడనున్న మ్యాచ్ ను అర్జెంటీనాలో వీక్షించే అద్భుతమైన అవకాశం విజేతలకు ఉంటుంది. ఈ ప్రత్యేక అవకాశం కేవలం ఒక సిప్ దూరంలో ఉంది మరియు ఏదైనా టాటా గ్లూకో + ఉత్పత్తిని కొనుగోలు చేసి ప్యాక్పై ఉన్న కోడ్ను స్కాన్ చేయడం ద్వారా ఈ అవకాశం పొందవచ్చు. నౌరిష్కో బెవరేజెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ విక్రమ్ గ్రోవర్ మాట్లాడుతూ 'అర్జెంటీనా జావో, టీమ్ అర్జెంటీనా కా మ్యాచ్ దేఖో' వేసవి ప్రచారం అర్జెంటీనా ఫుట్బాల్ అసోసియేషన్తో టాటా గ్లూకో+ భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ ప్రత్యేకమైన మరియు మరవురాని అనుభవాలను అందించాలనే నిబద్ధతను ప్రతిబింబిస్తుంది... అని అన్నారు. ఈ పోటీలో పాల్గొనడానికి, వినియోగదారులు ఆన్లైన్ గేమ్ను ఆడవలసి ఉంటుంది, పోటీ ముగిసే వరకు ప్రతి గంటకు అగ్రశ్రేణి ఆటగాళ్ళు అద్భుతమైన బహుమతులు గెలుచుకుంటారు, లీడర్బోర్డ్లోని అత్యుత్తమ ప్రదర్శనకారులు తమ అభిమాన తారలను చూసేందుకు అర్జెంటీనా పర్యటన పొందే అవకాశం ఉంటుంది. ఎఎఫ్ఏ కమర్షియల్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ లియాండ్రో పీటర్సన్ మాట్లాడుతూ : టాటా గ్లూకో+ ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా భారతీయ హృదయాల్లోకి మరింత ప్రవేశించాలని మేము ఆశిస్తున్నాము...' అని అన్నారు. ఆరంజి బర్స్ట, లెమనీ జింగ్ మరియు లిచీ జాప్ అనే మూడు రుచులలో సరసమైన ధర రూ. 10 వద్ద విలక్షణమైన కప్ ఫార్మాట్లో రిఫ్రెష్ ఎనర్జీ బూస్ట్ను టాటా గ్లూకో+ అందిస్తుంది. అర్జెంటీనా నేషనల్ టీమ్తో భాగస్వామ్యం కింద, టాటా గ్లూకో+ ఇటీవలే టాటా గ్లూకో+ స్పోర్ట్స్ డ్రింక్ను పరిచయం చేసింది.

## తెలంగాణపై టిడిపి ముద్ర

- అభివృద్ధి,సంక్షేమ రంగాల్లో అడుగడుగునా చంద్రబాబు ప్రభావం
- ఆధునిక హంగులు కల్పించి ఆదాయం పెంచిన నారా చంద్రబాబు
- తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం ఖాయం
- వాణిజ్య విభాగానికి సంస్థగత నిర్మాణం చేస్తాం
- తెలంగాణ టీడీపి వాణిజ్య విభాగం అధ్యక్షులు వి. దుర్గరావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: తెలుగుదేశం పార్టీతోనే తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ముడిపడి ఉందని రాష్ట్ర టిడిపి వానిజ్య విభాగం అధ్యక్షుడు వి. దుర్గరావు స్పష్టం చేశారు. టీడీపీ కి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రం లో జరిగిన అన్ని అభివృద్ధి సంక్షేమ రంగాలలో టీడీపి సర్కారు ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది అనడంలో అతిశయోక్తి కాదన్నారు. అదినేత చంద్రబాబు నాయుడు ఆమోదం మేరకు, అవసరమయితే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో ప్రచారం చేసేందుకు సిద్ధం అని పేర్కొన్నరు. తెలంగాణ రాష్ట్రంలో ఆదాయం పెరిగింది అంటే, నారా చంద్రబాబు నాయుడు కారణం అన్నారు. నారా చంద్రబాబునాయుడు గారు ఒక విజన్ ఉన్న నేత అని, దేశంలోనే ,ప్రపంచంలోనే సుపరిచితులైన నాయకులలో చంద్రబాబు ఒకరని దుర్గారావు తెలియజేశారు. అలాంటి సమర్థవంతమైన, దూర దృష్టి కలిగిన నాయకత్వాన్ని ప్రజలు నిలబెట్టుకోవాల్సిన చారిత్రాత్మకమైన అవసరం ఎంతైనా ఉందని దుర్గారావు చెప్పారు.

## తీవ్ర జ్వరంతో బాధపడుతున్న కేటీఆర్

**డాక్టర్ పర్యవేక్షణలో చికిత్స**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కొద్ది రోజులుగా విస్తృతంగా అనేక సభలు సమావేశాలలో పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గత రెండు రోజులుగా తీవ్రమైన జ్వరం, ఫ్లూ లక్షణాలతో బాధపడుతున్నారు. మూడు రోజుల కింద కామారెడ్డిలో జరిగిన సమావేశం అనంతరం జ్వరంతో అస్వస్థతకు గురైన కేటీఆర్ ఇంకా పూర్తిగా కోలుకోలేదు. ఈ నేపథ్యంలో ఈరోజు కరీంనగర్లో జరుగుతున్న భారీ బహిరంగ సభకు హాజరు కాలేకపోతున్నట్లు తెలిపారు. డాక్టర్ల పర్యవేక్షణలో ఇంటి వద్దనే చికిత్స తీసుకుంటున్నారు . కేటీఆర్ కు ఒకటి రెండు రోజుల్లో పూర్తిగా నయం అవుతుందని ఆయన డాక్టర్ తెలిపారు. కరీంనగర్ సభ విజయవంతం అయ్యేలా పార్టీ పరంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపిన కేటీఆర్, ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పార్టీ ప్రతినిధులతో తన కార్యాలయం ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటున్నట్లు తెలియజేశారు.

## జనసేనలో చేరికలు

- పవన్ కల్యాణ్ సమక్షంలో భీమవరం మాజీ ఎమ్మెల్యే
- పులపర్తికి కండువా కప్పిన పవన్
- పవన్ ఆశయాలు నచ్చి పార్టీలో చేరానన్న పులపర్తి

అమరావతి బ్యూరో, ప్రతినిధి: ఎన్నికల సమయం కావడంతో పార్టీల్లో చేరికలు ఊపందుకున్నాయి. భీమవరం మాజీ ఎమ్మెల్యే వులపర్తి ఆంజనేయులు (అంజిబాబు) నేడు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో వులపర్తి ఆంజనేయులుకు పవన్ కల్యాణ్ పార్టీ కండువా కప్పారు. జనసేన పార్టీలోకి ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వులపర్తి ఆంజనేయులు మాట్లాడుతూ, పవన్ ఆశయాలు నచ్చి పార్టీలో చేరానని వెల్లడించారు. సమాజం బాగుండాలన్న ఆకాంక్షతో పవన్ కల్యాణ్ ఎంతో త్యాగం చేశారని కొనియాడారు.

ఏపీలో ఎన్నికల వేళ మూడు పార్టీల కలయిక కోసం పవన్ తీవ్రంగా కృషి చేశారని వివరించారు. గత ఐదేళ్లుగా భీమవరం ప్రజలు నరకం అనుభవిస్తున్నారని, ఈ పరిస్థితి పోవాలంటే కూటమి గెలవాలని అన్నారు. ఇటీవల పవన్ కల్యాణ్ భీమవరంలో పర్యటించినప్పుడు వులపర్తి ఆంజనేయులు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగానే ఆంజనేయులు జనసేనలో చేరాలన్న ఆకాంక్షను పవన్ ఎదుట వ్యక్తపరిచారు. అందుకు జనసేనాని సానుకూలంగా స్పందించారు.

# గాంధీ భవన్ ముట్టడి : సత్తా చాటిన మాదిగలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :మాదిగ సంఘాల ఐకాస ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘాల సమాక్య రాష్ట్ర అధ్యక్షులు రాపోలు రాములు ఆధ్వర్యంలో మాదిగ జేఏసీ ప్రజాసంఘాల జేఏసీ, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం, తెలంగాణ దళిత బహుజన సంఘం, మహా ఎంఆర్పిఎస్ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్, మరియు మాదిగశక్తి ఆధ్వశ్వర్యంలో మంగళవారం చలోగాంధీ భవన్ కు పిలుపునిచ్చారు. మాదిగలకు రెండు పార్లమెంటు స్థానాలు కేటాయించాలని, అదేవిధంగా సముచిత స్థానం కల్పించాలని ప్రధాన డిమాండ్ల తో గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా రాపోలు రాములు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ రాథసారథి డాక్టర్ పిడమర్తి రవి కి వరంగల్ పార్లమెంటు స్థానం కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గాన్ని కోరారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నేత గజ్జల కాంతంకు పెద్దపల్లి పార్లమెంటు స్థానం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డ యాదయ్య, తెలంగాణ దళిత బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జల మల్లికార్జున్, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ శక్తి రాష్ట్ర అధ్యక్షులు సురేందర్ సన్నీ, మహా ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింగరావు, మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు, మాదిగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నక్క మహేష్, ఎం ప్రసాద్, శంకర్ , జనుంపల్లి కిరణ్,కత్తుల రవి జోగు గణేష్ మీసాల మహేష్, శ్రీకాంత్, పానుగంటి కర్ణాకర్, ఇతర సంఘాల నాయకులు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా జీవితం రైలు పట్టాలపైనే ప్రారంభం

- కష్టాలు ఎలాంటివో నాకు తెలుసు
- గతాన్ని గుర్తు చేసుకొన్న ప్రధాని నరేంద్ర మోడీ
- అహ్మదాబాద్‌లో రూ. 85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



అహ్మదాబాద్: రైలు పట్టాలపై తన జీవితాన్ని ప్రారంభించానంటూ ప్రధాని నరేంద్ర మోదీ గతాన్ని గుర్తు చేసుకొన్నారు. అందుకే అక్కడ ఉండే కష్టాల గురించి బాగా తెలుసన్నారు. గుజరాత్లోని అహ్మదాబాద్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా రూ. 85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు మంగళవారం మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.దేశం కోసమే తప్ప.. రానున్న ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకునేందుకు మా ప్రభుత్వం అభివృాఎద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. ఓట్ల కోసమే భాజపా సర్కారు ఈ చర్యలను చేపట్టిందంటూ కొందరు తప్పుపడుతున్నారు. అవన్నీ ఆరోపణలు మాత్రమే. నా జీవితాన్ని రైలు పట్టాలపైనే ప్రారంభించా. గతంలో మన రైల్వేల పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా ఉండేది. అందుకే ఆ కష్టాల గురించి నాకు బాగా తెలుసు. గత తరాలు అనుభవించిన బాధలను భవిష్యత్తు తరాలకు ఇవ్వకుండా ఉండడమే మోదీ గ్యారెంటీ అని అన్నారు.వందేభారత్ 50.. సికింద్రాబాద్-విశాఖ మార్గంలో పట్టాలెక్కిన మరో రైలుపదేళ్లుగా రైల్వేల అభివృాఎద్ధికి భాజపా ప్రభుత్వం ఎంతో కృాఎషి చేసిందన్నారు. గతంతో పోలిస్తే ఆరింతల అధిక మొత్తాన్ని ఖర్చు పెట్టినట్లు తెలిపారు. కేవలం రెండు నెలల్లోనే రూ. 11 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు /శంకుస్థాపనలు చేశామని మోదీ పేర్కొన్నారు. పలు రైల్వే ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన అనంతరం మోదీ మాట్లాడుతూ కాంగ్రెస్పై మరోసారి విమర్శలు చేశారు. స్వాతంత్ర్యానంతరం వచ్చిన ప్రభుత్వాలు రాజకీయ స్వార్థానికి ప్రాధాన్యం ఇచ్చాయని దేశాభివృాఎద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. అందుకు భారతీయ రైల్వే వ్యవస్థే ఉదాహరణగా చెప్పుకొచ్చారు. దానికి భిన్నంగా పాలన నిర్వహణపై చర్చించింది.

## వందేభారత్ రైళ్లు హాఫ్ సెంచరీ

### సికింద్రాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ:భారత ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో 85వేల కోట్ల రూపాయల రైల్వే ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. అహ్మదాబాద్ లో ఈ కార్యక్రమంలో మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనగా, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర పర్యాటక, సాంస్కృాఎతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో రైల్వే నెట్వర్క్, మౌలిక సదుపాయాల అభివృాఎద్ధికి కేంద్రప్రభుత్వం కృాఎతనిశ్చయంతో ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. దేశవ్యాప్తంగా పలు రైల్వే అభివృాఎద్ధి పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చ్యుల్ గా ప్రారంభించిన సందర్భంగా అందులో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ళలో రాష్ట్రానికి రైల్వే బడ్జెట్ 20రెట్లు పెరిగిందని చెప్పారు.రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలు, ప్రయాణీకుల ఆధునిక సదుపాయాల కల్పనకూ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి చెప్పారు. నేడు పది వందే భారత్ రైళ్ళను ప్రారంభించారని ఇప్పటికే దక్షిణ మధ్య రైల్వే పరిధిలో మూడు వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్ళు నడుస్తున్నాయని, ఇవాళ మరో వందే భారత్ ఎక్స్ప్రెస్ ను ప్రారంభించడం శుభపరిణామం అన్నారు. 10 వందేభారత్ రైళ్ళ ప్రారంభంతో వందేభారత్ రైళ్ళు హాఫ్ సెంచరీ దాటాయన్నారు.త్వరలో జంట నగరాల సమీపంలో నిర్మాణం అవుతున్న చర్లపల్లి రైల్వే టర్మినల్ ను కూడా ప్రారంభించుకోనున్నట్లు కిషన్ రెడ్డి చెప్పారు.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఏ కే జైన్ మాట్లాడుతూ సికింద్రాబాద్ -విశాఖపట్నం రెండో వందే భారత్ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అహ్మదాబాద్ నుంచి వర్చ్యుల్ గా జెండా ఊపి ప్రారంభించారని, అలాగే రాష్ట్రంలోని 50 పైగా 'ఒక స్టేషన్- ఒక ఉత్పత్తి' స్టాళ్ళను ప్రధాని ప్రారంభించారన్నారు.ఇందులో ఐదింటిని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ కాజీపేట్-బలార్షా, కాజీపేట్ - విజయవాడ సెక్షన్‌ల ట్రిప్లింగ్ ప్రాజెక్టులనూ ఈ సందర్భంగా జాతికి అంకితం చేశారు. రాష్ట్రంలో రామగుండం, సుల్తానాబాద్, తిప్పర్తి లలో ఏర్పాటు చేసిన పి ఎం గతి శక్తి రైల్వే టర్మినళ్ళను, నాలుగు చోట్ల సరకు రవాణా షెడ్లను కూడా జాతికి అంకితం చేశారు. రాష్ట్రంలో మొదటిసారిగా, సికింద్రాబాద్ స్టేషన్లో జన ఔషధీ కేంద్రాన్ని ప్రారంభించారు.

చేస్తున్నట్టు వివరించారు. పలు రైల్వే ప్రాజెక్టు, వందేభారత్ ట్రైన్స్ నేటి యువత ఉజ్వల భవిష్యత్తుకు భరోసా అని అన్నారు ప్రధానమంత్రి మోదీ. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి పని రైల్వేను ప్రభుత్వ బడ్జెట్లో చేర్చడం. దీని వల్ల ఇప్పుడు ప్రభుత్వ నిధులు రైల్వే అభివృాఎద్ధికి వినియోగిస్తున్నామన్నారు.

10 కొత్త రైళ్లలో రెండు విశాఖపట్నం నుంచి ప్రారంభమవుతున్నాయి. దీంతో ఏపీ నుంచి వడిచే వందేభారత్ రైళ్లు మూడుకు చేరుకుంది. కొత్త రైళ్లు పూరీ-విశాఖ, సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య నడుస్తున్నాయి. మీడియాతో మాట్లాడిన డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ మాట్లాడుతూ విశాఖపట్నం మీదుగా రెండు రైళ్లు నడుస్తున్నాయి. ఒకటి పూరీ-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ప్రెస్, మరొకటి సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ప్రెస్. పూరీ-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ప్రెస్ ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది. విశాఖపట్నం స్టేషన్లో ఏర్పాటు చేసిన రెండు కొత్త రైళ్లను ప్రధానమంత్రి వర్చువల్గా జెండా ఊపి ప్రారంభించారు. దీంతోపాటు వన్ స్టేషన్ వన్ ప్రోడెక్ట్ పేరుతో ఏర్పాటు చేసిన స్టాల్స్ సహా అనేక ఇతర ప్రాజెక్టులను కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేశారు.

ప్రత్యేక రైల్వే బడ్జెట్ను నిలిపివేసి కేంద్ర బడ్జెట్లో చేర్చామని.. దీన్ని వల్ల ప్రభుత్వ నిధులు రైల్వేల అభివృాఎద్ధికి వినియోగించేలా తోడ్పడుతుందని అన్నారు. అయోధ్య కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 350 ఆస్తా రైళ్ల ద్వారా ఇప్పటివరకు 4.5లక్షల మందికి శ్రీరాముడి దర్శనం కల్పించామని అన్నారు.

2010లో ఢిల్లీ నుంచి వారణాసి వరకు మొదటి వందే భారత్ రైలును ప్రధాని ప్రారంభించారు.

# సీఏఏకు వ్యతిరేకంగా సుప్రీంలో పిటిషన్

- సార్వత్రిక ఎన్నికలకు మరో మూడు, నాలుగు రోజుల్లో షెడ్యూలు
- ఓట్లకోసమే వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం
- కేంద్రం మళ్లీ తెరపైకి తేవటంపై తీవ్ర వ్యతిరేకత
- వివక్షపూరితమైందంటూ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ అభ్యంతరం



డిల్లీ: పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ల నుంచి భారత్కు శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులకు మనదేశ పౌరసత్వాన్ని కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)పై నోటిఫికేషన్ ఇచ్చింది. దీనిపై కొన్నివర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇది రాజ్యాంగ విరుద్ధం, వివక్షాపూరితమైందంటూ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీని అమలుకు విరామం ఇవ్వాలంటూ మంగళవారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

2019లో కూడా సీఏఏను సవాలు చేస్తూ ఐయూఎంఎల్ సుప్రీం మెట్లెక్కింది. నిబంధనలు ఇంకా నోటిఫై చేయకపోవడంతో ఆ చట్టం అమల్లోకి రాదని అప్పట్లో కేంద్రం కోర్టుకు వెల్లడించింది. తాజాగా నిబంధనలు నోటిఫై చేయడంతో.. మళ్లీ ఆ అంశం కోర్టుకు చేరింది. ఆ చట్టం రాజ్యాంగ చట్టబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన 250 పిటిషన్లపై తీర్పు వచ్చేవరకు దాని అమలుపై స్టే విధించాలంటూ తన పిటిషన్లో కోరింది.

**ముస్లిమేతర మైనారిటీలకు పౌరసత్వం**

సీఏఏ చట్టం-2019లోనే పార్లమెంటు ఆమోదం పొందినా.. రాష్ట్రపతి సమ్మతి కూడా లభించినా... విపక్షాల ఆందోళనలు, దేశవ్యాప్త నిరసనల కారణంగా దాని అమలులో జాప్యం జరిగింది. పూర్తిస్థాయి నిబంధనలపై సందిగ్ధం నెలకొనడంతో ఆ చట్టం కార్యరూపం దాల్చలేదు. సార్వత్రిక ఎన్నికలకు ముందే దీన్ని అమల్లోకి తీసుకొస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్షా పలుమార్లు చెబుతూ వచ్చారు. అందుకు తగ్గట్టే ఎన్నికల తేదీల ప్రకటనకు ముందు దీనిని తీసుకువచ్చారు. కొందరిపై వివక్ష చూపేలా ఉంటే దీనిని అమలుచేయబోమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, ఈ చట్టాన్ని తాము అమలుచేసేది లేదని కేరళ ముఖ్యమంత్రి విజయన్లు తెగేసి చెప్పారు. తాజాగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా ఇదేతరహా ప్రకటన చేశారు.

# భాగ్యనగరాన్ని గెలిచి మోడీకి బహుమతిగా ఇద్దాం

### హైదరాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి మాధవీలత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తాము రజాకార్లమేనని అక్బరుద్దీన్ ఒవైసీ గతంలో చెప్పారన్న మాధవీలత అలాంటి రజాకార్ల పాలన అంతం కావాలని చేసిన పోరాటంలో ఎంతోమంది తీవ్రంగా నష్టపోయారని వెల్లడి ప్రజల డబ్బు ప్రజలే అనుభవించాలని భావించి... ఆ దిశగా పని చేస్తోన్న నేత ప్రధాని మోదీ ఒక్కరేనని వ్యాఖ్యానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగ్యనగరాన్ని (హైదరాబాద్ పార్లమెంట్ స్థానం) గెలిచి మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీకి బహుమతిగా ఇద్దామని హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత పిలుపునిచ్చారు. ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మజ్లిస్ పార్టీ శాసన సభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ 2011లో మాట్లాడుతూ తాము రజాకార్లమేనని చెప్పారని గుర్తు చేశారు. అలాంటి రజాకార్ల పాలన అంతం కావాలని చేసిన పోరాటంలో ఎంతోమంది తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రజల డబ్బు ప్రజలే అనుభవించాలని భావించి... ఆ దిశగా పని చేస్తోన్న నేత ప్రధాని మోదీ ఒక్కరే అన్నారు. లక్షల కోట్ల రూపాయల డబ్బును ప్రజలకే ఖర్చు పెడుతున్న నాయకుడు మోదీ అన్నారు. మహిళ మేల్కొంటే నరకాసురుడైనా మహిషాసురుడైనా ఎవరినైనా వధించేదాకా నిద్రబోదన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో మా శక్తి ఏమిటో చూపిస్తామన్నారు. అబ్ కీ బార్... మోదీ సర్కార్ అని నినదించారు.

# హైతీలో సంక్షోభం

- ఆ దేశాన్ని గడగడలాడిస్తోన్న బార్బెక్యూ
- హైతీ అల్లర్లకు ఎట్టకేలకు తలవంచిన ఆ దేశ ప్రధాని హెన్రీ
- తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన



హైతీ: హైతీ లో గత కొన్ని వారాలుగా నెలకొన్న సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో సాయుధ గ్యాంగుల ఒత్తిడికి దేశాధినేత తలొంచారు. ప్రధాని పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు అరియల్ హెన్రీ ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన సలహాదారు జోసెఫ్ జూనియర్ ధ్రువీకరించారు. సరికొత్త తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడే వరకు మాత్రం ఆయనే పదవిలో కొనసాగుతారని వివరించారు.

నిన్న గయానా అధినేత, కరేబియన్ కమ్యూనిటీ చైర్మన్ ఇర్ఫాన్ అలీ మాట్లాడుతూ హెన్రీ పదవిని వీడతారని వెల్లడించారు. కరేబియన్ దేశాల సమూహారమైన కారికామ్ సోమవారం భేటీ అయింది. హైతీలో ఎన్నికల కోసం అధికార మార్పిడికి కౌన్సిల్ ఏర్పాటు చేయడం, ఎన్నికల నిర్వహణపై చర్చించింది. అదే సమయంలో తాత్కాలిక ప్రధాని ఎవరన్న అంశంపై చర్చించారు.

ప్రధాని దేశం దాటిన వెంటనే అల్లర్లు..శ్శ

హైతీలోని సాయుధ ముఠాలతో పోరాడేందుకు ఐరాస భద్రతా కార్యక్రమం సాయం తీసుకొనేందుకు ప్రధాని అరియల్ హెన్రీ ఇటీవల కెన్యాకు వెళ్లారు. ఆ దేశం నుంచి 1,000 మంది పోలీసు అధికారులను రప్పించి హైతీలో సాయుధ గ్యాంగులను అణచి వేసేలా ఓ ఒప్పందంపై సంతకం చేశారు.సరిగ్గా అదే సమయంలో దేశ రాజధాని పోర్ట్ ఒ ప్రిన్స్లో ఒక్కసారిగా అల్లర్లు చెలరేగాయి. ప్రధాన కారాగారంపై దాడి చేసి దాదాపు 4,000 మంది కరుడుగట్టిన ఖైదీలను సాయుధ గ్యాంగులు విడిపించాయి. దీంతో దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు. వీరంతా కలిసి రాజధానిని పూర్తిగా తమ గుప్పిట్లోకి తీసుకొన్నారు. ప్రధాని రాజీనామా చేయాలని దుండగులు డిమాండ్ చేస్తున్నారు. జిమ్మీ చెరిజియర్ అలియాస్ బార్బెక్యూ అనే మాజీ పోలీస్ అధికారి ఈ అల్లర్లకు ప్రధాన కారకుడని అనుమానిస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయాలు, ప్రధాన రహదారులు, పోలీస్ స్టేషన్లపై సాయుధుల దాడులు పెరిగిపోయాయి. దీంతో ప్రధాని హెన్రీ అమెరికాలో నిలిచిపోవాల్సి వచ్చింది. మరోవైపు సుదీర్ఘ కాలంగా దేశంలో ఎన్నికలు జరగనీయకుండా ఆయన వాయిదా వేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై మంత్రి పొన్నం చొరవ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో 'గల్ఫ్ కార్మికుల సంక్షేమం, ఎన్నారైల సంక్షేమం' కోసం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టిపిసిసి ఎన్నారై విభాగం చైర్మన్ డా. బి.ఎం. వినోద్ కుమార్, టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ విభాగం కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గల్ఫ్ జెఏసీ ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికిపండ్ల, ఏనుగు రమేష్ రెడ్డి మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. గల్ఫ్ అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీంను మంత్రి ఫోన్ లో కోరారు. తర్వాత సెక్రెటేరియట్ ను సందర్శించిన గల్ఫ్ సంఘాల ప్రతినిధులు సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీంను, సాధారణ పరిపాలన శాఖ (జిఏడి- ఎన్నారై) శాఖ అధికారి ఇ. చిట్టిబాబును కలిసి గల్ఫ్ సంక్షేమం ఫైల్ ను ముందుకు తీసికెళ్లాలని కోరారు. గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, గల్ఫ్ కార్మికుల సంక్షేమం బోర్డు ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి ఒక ప్రత్యేక లేఖ రాశారు. ఈరోజు జరిగే మంత్రి మండలి సమావేశంలో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకుంటామని గల్ఫ్ జెఏసి ప్రతినిధుల బృాఎందానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశాలలో పనిచేసే తెలంగాణ వలస కార్మికులక సామాజిక భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి అన్నారు.

# హరియాణా కొత్త సీఎంగా నాయబ్ సైనీ

- ప్రస్తుతం కురుక్షేత్ర పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సైనీ
- సంకీర్ణ ప్రభుత్వంలోని మిత్ర పక్షం జేజేపీతో విభేదాలు
- దీంతో సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ పదవికి రాజీనామా
- కర్నాల్ ఎంపీ స్థానం నుంచి ఖట్టర్ పోటీ చేసే చాన్స్



చండీగఢ్: హరియాణా లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా ఎంపీ, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నాయబ్ సింగ్ సైనీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆయనను నూతన సీఎంగా ఎన్నుకున్నట్లు పార్టీ ఎమ్మెల్యేలు వెల్లడించారు. ఈ సాయంత్రం 5 గంటలకు ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనున్నట్లు సమాచారం. ప్రస్తుతం సైనీ కురుక్షేత్ర ఎంపీగా ఉన్నారు.

ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ పదవికి రాజీనామా చేయడంతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. దీంతో కొత్త ముఖ్యమంత్రి ఎవరనే దానిపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ క్రమంలోనే పలువురు నేతల పేర్లు తెరపైకి రాగా.. చివరకు నాయబ్ సైనీ వైపు భాజపా అధిష్ఠానం మొగ్గుచూపింది. ఈయన ఖట్టర్కు అత్యంత సన్నిహితుడు.

ఓబీసీ వర్గానికి చెందిన సైనీ 1996లో భాజపాలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. పార్టీలో పలు పదవులు చేపట్టారు. 2014లో నారాయణ్గఢ్ నుంచి ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2016లో రాష్ట్ర మంత్రి బాధ్యతలు చేపట్టారు. 2019 లోక్సభ ఎన్నికల్లో కురుక్షేత్ర స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిపై ఏకంగా 3.83లక్షల మెజార్టీతో విజయం సాధించారు. గతేడాది అక్టోబరులో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. హరియాణా ఓబీసీల్లో సైనీల జనాభా దాదాపు 8 శాతం. కురుక్షేత్ర, హిస్సార్, అంబాలా, రేవాడీ జిల్లాల్లో వీరి ప్రాబల్యం ఎక్కువ. ఈ క్రమంలోనే వచ్చే లోక్సభ ఎన్నికలను దృాఎష్టిలో పెట్టుకుని నాయబ్కు రాష్ట్ర పగ్గాలు అప్పగించినట్లు తెలుస్తోంది.

లోక్సభ ఎన్నికల్లో ఖట్టర్..

అంతకుముందు సీఎం పదవికి ఖట్టర్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. సంకీర్ణ ప్రభుత్వంలోని మిత్ర పక్షం జేజేపీతో విభేదాలు తలెత్తడం వల్లే ఆయన అధికార పీఠం నుంచి దిగిపోయినట్లు ఊహాగానాలు వినిపించాయి. ఈ క్రమంలోనే వచ్చే లోక్సభ ఎన్నికల్లో ఆయన బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. కర్నాల్ ఎంపీ స్థానం నుంచి ఖట్టర్ పోటీ చేసే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# వలసలతో గులాబీ పార్టీకి గుబులు

- పార్టీకి ముఖ్య నేతల గుడ్ బై
- కాంగ్రెస్ ధాటికి బీఆర్ఎస్‌లో అయోమయం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణకు రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిని అందించిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు వరస చిక్కుల్లో ఇరుక్కుంది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 39 సీట్లు మాత్రమే గెలుచుకుని ప్రతిపక్ష స్థానానికి పరిమితమైంది. ఈ క్రమంలో గులాబీ పార్టీ నుంచి ముఖ్య నేతల వలసలు ఆ పార్టీ నేతల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్, బలం పుంజుకుంటున్న బీజేపీలోకి నేతల ఫిరాయింపులు జోరందుకుంటున్నారు. రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ చక్రం తిప్పాలనుకున్న బీఆర్ఎస్ అంచనాలను అందుకోలేక చతికిలపడింది. ఉన్న నేతలనూ కాపాడుకోలేకపోతుండటం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో వరంగల్ జిల్లాలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు వరంగల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆరూరి రమేష్ సిద్ధమయ్యాయి. కాసేపట్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమక్షంలో బీజేపీలో చేరతారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈయనతో పాటు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ లో చేరుతారని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ పెద్దలు కడియం శ్రీహరికి ఫోన్ చేసి పార్టీలోకి ఆహ్వానించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆయనకు వరంగల్ ఎంపీ స్థానం ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. వీరితో పాటు మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య సైతం గులాబీ పార్టీకి వీడనున్నట్లు తెలుస్తోంది. ఆయన కొంతకాలంగా హస్తం పార్టీకి టచ్ లో ఉన్నారట. వరంగల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి సైతం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు పావులు కదుపుతున్నారని తెలుస్తోంది. వర్ధన్నపేట చైర్మన్ మున్సిపల్ చైర్మన్ ల తో పాటు, వరంగల్ తూర్పు నియోజకవర్గంలోనీ కీలక నేత మాజీ మేయర్ ప్రకాష్ సైతం బిఆర్ఎస్ ను విడి కాంగ్రెస్ బాట పట్టా

# సింగరేణిలో 1900 ఉద్యోగాల భర్తీ

- సింగరేణిని కాపాడి అభివృద్ధి చేసే బాధ్యత మాదే
- సంపద పెంచడం.. కార్మికులకు పంచడమే మా లక్ష్యం
- సింగరేణి అతిథి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఈ ఏడాదిలో సింగరేణి ఆధ్వర్యంలో దాదాపు 1900 ఉద్యోగాల ను భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు.ఇందులో భాగంగా గత వారంలో 489 ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ అయ్యాయని..మరో 1352 ఉద్యోగాల భర్తీకి అతి త్వరలో నోటిఫికేషన్లు విడుదల కానున్నట్లు ఆయన ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్ బంజారా హిల్స్ లో నిర్మించనున్న సింగరేణి అతిథి గృాఎహ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 134 ఏళ్ల చరిత్ర ఉన్న సింగరేణికి హైదరాబాద్ లో గెస్ట్ హౌస్ లేకపోవడం బాధాకరమన్నారు.కార్మికులు, అధికారుల ప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించిందని తెలిపారు. సింగరేణి ప్రాంతానికి చెందిన తనకు ఈ అతిథి గృాఎహాన్ని ప్రారంభించే అవకాశం లభించడం నిజంగా అదృాఎష్టంగా భావిస్తున్నానన్నారు. సింగరేణి విస్తరణ చర్యల్లో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జైపూర్ లో నిర్వహిస్తున్న ప్రస్తుత 1200 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలో త్వరలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అలాగే రామగుండంలో ఉన్న జెన్ కో ఆధ్వర్యంలో దశాబ్దాల క్రితం నిర్మించిన ప్లాంట్ ఆవరణలో 800 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో సింగరేణి థర్మల్ సామర్థ్యం 2800 మెగావాట్లకు చేరుతుందన్నారు. అలాగే సింగరేణి సుస్థిర భవిష్యత్ కోసం, ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం కొత్త గనులను ఏర్పాటు చేయాలన్న దృాఎఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని కలిసి తాడిచర్ల -2 గనిని సింగరేణికి కేటాయించేందుకు విజ్ఞప్తి చేయగా.. సానుకూల స్పందన లభించిందన్నారు. అలాగే నైనీ గని ప్రారంభానికి ఉన్న అవాంతరాలను తొలగించేందుకు ఒడిశా ముఖ్యమంత్రితో మాట్లాడించడం జరిగిందన్నారు. సింగరేణి ఆధ్వర్యంలోని రాష్ట్రంలోని భారీ జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, ఓపెన్ కాస్ట్ లపై పవన విద్యుత్ వంటివి ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామన్నారు. సింగరేణి సమస్యలపై మానవీయ కోణంలో ముందుకు వెళ్తున్నామని... తాము తీసుకునే నిర్ణయాలన్నీ సింగరేణి ఉజ్వల భవిష్యత్కు బాటలు వేసేవిగానే ఉంటాయన్నారు. సింగరేణి సంపదను పెంచడమే తమ లక్ష్యమని.. అలా పెంచిన సంపదను కార్మికులకు పంచడమే ధ్యేయమని ప్రకటించారు.



# సర్కారు నిర్ణయం సాహసోపేతం

### వైద్య , ఆరోగ్యశాఖలో తీరనున్న సిబ్బంది కొరత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో అధ్యాపకుల, సిబ్బంది కొరతను తీర్చడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం -రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సాహసపేతమైన నిర్ణయాన్ని ప్రకటించింది. రాష్ట్రంలో ఉన్న 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీ లలో అక్టోబర్ - 2021 నుండి ఖాళీగా ఉన్న 4356 టీచింగ్ పోస్టులను కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ గారి విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అనుకూలంగా వెంటనే స్పందించి పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీనిలో భాగంగా 4356 పోస్టుల భర్తీకి తెలంగాణ ఆర్థిక శాఖ జీవో ఎంఎస్ నెంబర్ 98. తేదీ 11/3/2024న జీవోను విడుదల చేయడం జరిగిందని మంత్రి దామోదర్ రాజనర్సింహా వెల్లడించారు. ఇందులో ప్రొఫెసర్ పోస్టులు 498, అసోసియేట్ ప్రొఫెసర్ 786, అసిస్టెంట్ ప్రొఫెసర్ 1459, ట్యూటర్లు 412, సీనియర్ ప్రెసిడెంట్ 1201 పోస్టులను భర్తీ చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి పోస్టుల భర్తీకి ఆసోపేతమైన నిర్ణయం తీసుకున్నందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రభుత్వానికి కృాఎతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వైద్య కళాశాల ల బలోపేతం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు.

ఈ నిర్ణయంతో ప్రతి సంవత్సరం 634 కోట్ల 48 లక్షల రూపాయల అదనపు భారం రాష్ట్ర ప్రభుత్వ ఖజానా పై భారం పడుతుందని మంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 6958 స్టాఫ్ నర్సుల నియామకాల్లో భాగంగా మెడికల్ కాలేజీల్లో నియమకాలు చేపట్టామన్నారు. వైద్య కళాశాల లకు అనువైన మౌలిక సదుపాయాల కల్పనకు కృాఎషి చేస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

# నగరంలో గ్రీన్ మెట్రో నాన్ ఏసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు

## ప్రారంభించిన మంత్రులు భట్టి, పొన్నం, కోమటిరెడ్డి

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఆర్టీసీకి చెందిన గ్రీన్ మెట్రో ఎక్స్ ప్రెస్ నాన్ ఏసీ బస్సుల ప్రారంభోత్సవం మంగళవారం సందడిగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. పర్యావరణహితమైన 22 ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సులను వారు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. బస్సుల ప్రారంభోత్సవ అనంతరం అంబేద్కర్ విగ్రహం నుంచి భట్టి విక్రమార్క మల్లు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎలక్ట్రిక్ బస్సులో ప్రయాణించి సచివాలయానికి వెళ్లారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ..మహాలక్ష్మి–మహిళలకు ఉచిత బస్సు సౌకర్య పథకం అమలు వల్ల గతంలో నష్టాల్లో ఉన్న టీఎస్ఆర్టీసీ ప్రస్తుతం లాభాల్లోకి వెళ్లడమనేది తెలంగాణకే గర్వకారణమని అభిప్రాయపడ్డారు. తమ దైనందిన జీవితంలో మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకోవడం వల్ల.. ఆర్టీసీ బస్సులన్నీ నిండుగా వెళ్తున్నాయని ఆయన చెప్పారు. మహిళలు గౌరవంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, మహిళల టికెట్ డబ్బును టీఎస్ఆర్టీసీకి ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణకు తలమానికైన ఆర్టీసీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా రవాణా వ్యవస్థ ప్రాముఖ్యతను గుర్తించి.. గత 90 రోజుల్లో అనేక కార్యక్రమాలను తీసుకువచ్చామని వివరించారు. ఆర్టీసీ సిబ్బంది పడుతున్న కష్టాన్ని, శ్రమను గుర్తించే వేతన సవరణ చేసి.. 21 శాతం ఫిట్‌మెంట్‌ను ఇటీవల ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. టీఎస్ఆర్టీసీని బలోపేతం చేసేందుకు, సంస్థ అభ్యున్నతికి సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం వల్ల టీఎస్ఆర్టీసీ కళకళలాడుతోందని, ప్రతి బస్సు కూడా 100 శాతం ఆక్యుపెన్సీ రేషియో(ఓఆర్) తగ్గకుండా తిరుగుతోందని చెప్పారు. మహాలక్ష్మి స్కీం అమలులో ఎంతో కష్టపడుతున్నా ఆర్టీసీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్టీసీ పరిరక్షణ, సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం ప్రాముఖ్యత ఇస్తోందన్నారు. వినూత్న ఆలోచనలతో ఆర్టీసీ సమస్యలను పరిష్కరిస్తారని స్పష్టం చేశారు. తెలంగాణలో తొలిసారిగా ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సులను సంస్థ అందుబాటులోకి తీసుకువచ్చిందని, మహాలక్ష్మి పథకాన్ని ఈ బస్సుల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా భవిష్యత్ లో మరిన్ని కొత్త బస్సులను వాడకంలోకి వస్తాయని, వాటి కొనుగోలుకు ప్రభుత్వం సహాయసహకారాలు అందిస్తుందని తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీఎస్ఆర్టీసీ అభ్యున్నతికి పాటుపడుతోందని అన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా.. కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువస్తోందన్నారు. ఆర్టీసీ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తూ.. ఇటీవల వేతన సవరణనూ చేసిందన్నారు. టీఎస్ఆర్టీసీ సిబ్బంది నిబద్ధత, అంకితభావం క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రతి రోజు లక్షలాది మందిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చుతున్నారని కొనియాడారు. భవిష్యత్‌లోనూ ఇలాగే పనిచేస్తూ దేశంలోనే టీఎస్ఆర్టీసీకి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.



టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.ఇటీవల తమ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించిన ప్రభుత్వానికి ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ సహకారంతో టీఎస్ఆర్టీసీ అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటివరకు 25 కోట్ల మంది మహిళలు రాకపోకలు సాగించి.. రూ.879 కోట్ల డబ్బును ఆదా చేసుకున్నారని తెలిపారు. రాబోయే ఐదారు నెలల్లో ప్రభుత్వ సహకారంతో 2515 బస్సులను వాడకం తెచ్చేలా సంస్థ ప్లాన్ చేసిందని తెలిపారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన బాండ్లకు సంబంధించిన చెక్‌లను టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు అందజేశారు. ఈ ప్రారంభోత్సవంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్దా ప్రకాశ్, ఐఏఎస్, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, టీఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, ఈడీలు మునిశేఖర్ కృష్ణకాంత్ వెంకటేశ్వర్లు సీఎంఈ రఘునాథరావు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీని బీజేపీలో కలిపిన శరత్ కుమార్

- 2007లో ఏఐఎస్ఎంకే పార్టీని స్థాపించిన శరత్ కుమార్
- 2011లో రెండు ఎమ్మెల్యే సీట్లు గెలుచుకున్న ఏఐఎస్ఎంకే
- చాలా కాలం పాటు అన్నాడీఎంకేతో దోస్తీ




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తమిళ సినీ నటుడు శరత్ కుమార్ తన ఆలిండియా సమతువ మక్కల్ కట్చి (ఏఐఎస్ఎంకే) పార్టీని బీజేపీలో విలీనం చేశారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో శరత్ కుమార్ పోటీ చేసే అవకాశం ఉంది. శరత్ కుమార్ 2007లో ఏఐఎస్ఎంకే పార్టీని స్థాపించారు. చాలా కాలం పాటు అన్నాడీఎంకే పార్టీతో కలిసి శరత్ కుమార్ నడిచారు. 2011 అసెంబ్లీ ఎన్నికల్లో శరత్ కుమార్ పార్టీ రెండు సీట్లు గెలుచుకుంది. మరోవైపు బీజేపీతో పొత్తు పెట్టుకోబోతున్నామని అమ్మ మక్కల్ మున్నేట్ర కజగం (ఏఎంఎంకే) ప్రకటించింది. ఎలాంటి షరతులు లేకుండానే బీజేపీతో పొత్తుకు సిద్ధమని ఏఎంఎంకే జనరల్ సెక్రటరీ టీటీవీ దినకరన్ తెలిపారు. దక్షిణాదిన పట్టు పెంచుకోవాలని ప్రయత్నిస్తున్న బీజేపీకి ఈ పరిణామాలన్నీ బలం పెంచేవే అని చెప్పుకోవచ్చు.

### అదే జరిగితే ముఖ్యమంత్రి పదవికి

# రాజీనామా చేస్తాను

- ఎన్నార్సీకి దరఖాస్తు చేయకుండా ఒక్కరికైనా కొత్తగా పౌరసత్వం లభిస్తే మొదట తానే వ్యతిరేకిస్తా: అసోం సీఎం హిమంత బిశ్వశర్మ



సీఏఏ చట్టాన్ని వ్యతిరేకించేవారు చెప్పే మాటలు నిజమా... కాదా? అనే విషయం పోర్టల్లో ఉన్న డేటానే చెబుతుందని వెల్లడి అయినా సీఏఏ చట్టం కొత్తదేమీ కాదన్న హిమంత బిశ్వశర్మ. ఎన్నార్సీకి దరఖాస్తు చేయకుండా ఒక్కరికైనా కొత్తగా వచ్చిన సీఏఏ చట్టం కింద పౌరసత్వం లభిస్తే మొదట వ్యతిరేకించే వ్యక్తిని తానేనని... అలా జరిగితే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని అసోం సీఎం హిమంత బిశ్వశర్మ అన్నారు. సీఏఏ చట్టంతో లక్షల మంది అసోంలోకి ప్రవేశిస్తారనే భయాలు ఆ రాష్ట్ర ప్రజల్లో నెలకొన్నాయి. ఈ అంశంపై ఆయన మాట్లాడుతూ, అదే జరిగితే అవసరమైతే తాను రాజీనామా చేసేందుకు కూడా వెనుకాడేది లేదన్నారు.

# బడుగు వర్గాలపై మితిమీరుతున్న వివక్ష

- రాజకీయాల్లో లోపిస్తున్న సామాజిక న్యాయం
- రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అధికారంలోకి రాకముందు సామాజిక న్యాయం గురించి మాట్లాడే పార్టీలు అధికారం చేపట్టాక సామాజిక న్యాయ సిద్ధాంతానికి తూట్లు పొడుస్తున్నాయని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ తమ ఆవేదనను ఒక ప్రకటనలో వెల్లడించారు.. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ ఎజెండాను జాతీయ స్థాయిలో ఎంచుకున్నా దానిని అవలంబించే విషయంలో మాత్రం పిల్లిమొగ్గలు వేస్తుందన్నారు . ప్రభుత్వం పదవులన్నీ ఒకే సామాజిక వర్గానికి కేటాయించడం , అదే సామాజిక వర్గానికి పార్లమెంటు సీట్లలోకూడా పెద్ద పీట వెయ్యడం చూస్తుంటే ఈ వివక్ష మితిమీరుతున్న చందం స్పష్టంగా విదితమవుతుందన్నారు.

యాదగిరిగుట్టలో డిప్యూటీ సీఎం భట్టి మరియు దేవాదాయ మంత్రి కొండా సురేఖలకు జరిగిన అవమానాన్ని తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని దాసు సురేశ్ పేర్కొన్నారు.. గర్భగుడి ప్రాంగణంలో ముఖ్యమంత్రితో బాటు దేవాదాయ శాఖ మంత్రి అయిన కొండా సురేఖ, ఉప ముఖ్యమంత్రి భట్టి కలిసి కూర్చోవాల్సిఉండగా వారిని పక్కకు తోసి అప్రాధాన్యత మంత్రులు వారి గౌరవాన్ని అవమానపరుస్తూ వివక్షను కనబరిచేలా వ్యవహరించడాన్ని తాము తీవ్రంగా ఆక్షేపిస్తున్నామన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి , కాంగ్రెస్ అధిష్టానం తీవ్రంగా పరిగణించాలని కోరారు.పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు ప్రతి రాజకీయ పార్టీ ఎనిమిది నుండి పది స్థానాలను కేటాయించాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. బీజేపీ ఇప్పటికే ప్రకటించిన 9 స్థానాల్లో 5 గురు బీసీలకు అవకాశమివ్వగా త్వరలో ప్రకటించబోయే పార్లమెంటు అభ్యర్థుల లిస్టులో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేయాలని కోరారు.. 60 శాతం పై చిలుకు జనాభా ఉన్న నిజామాబాద్ కరీంనగర్ మెదక్ జహీరాబాద్ సికింద్రాబాద్ నల్గొండ భువనగిరి మహబూబ్నగర్ చేవెళ్ల స్థానాలను బీసీలకు కేటాయించకుండా రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం గురించి మాట్లాడితే పార్టీలను ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకోవాలో ఒక మారు ఆలోచించాలని కోరారు.

పార్లమెంటు ఎన్నికల ముందే మంత్రివర్గ విస్తరణ గావించి ఐదుగురు మంత్రులుగా బీసీలకు అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ చెబుతున్న సామాజిక న్యాయ సూత్రాన్ని అమలు చేయాలన్నారు. బీసీలకు ఎస్టీలకు డిప్యూటీ సీఎంగా అవకాశం కల్పించి గౌరవించాలన్నారు.

### విపక్షాలు అంటే లెక్కలేనితనం వల్లే

# ఇందిరాగాంధీ, కేసీఆర్ ఓడిపోయారు

- బీజేపీ వ్యతిరేక పార్టీలను మోదీ దెబ్బతీస్తున్నారు
- ప్రభుత్వమే కసాయిగా మారితే ఎవరికి చెప్పుకోవాలి?
- లొంగకపోవడంతో ఆమ్ ఆద్మీ పార్టీని వేధిస్తున్నారు: సీపీఐ నారాయణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఇటీవల కాలంలో విపక్ష నేతలపై ఈడీ, సీబీఐ దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో, సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ బీజేపీ అధినాయకత్వంపై మండపడ్డారు. బీజేపీ వ్యతిరేక పార్టీలను మోదీ దెబ్బతీస్తున్నారని, ఈడీ దాడులతో వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు.

ప్రభుత్వమే కసాయిగా మారితే ఎవరికి చెప్పుకోవాలి? గొర్రెకు చెప్పుకోవాలా? అని నారాయణ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసిన వారు అడ్రస్ లేకుండా పోయారని, ప్రతిపక్షాలు అంటే లెక్కలేనితనం వల్లే ఇందిరాగాంధీ, కేసీఆర్ ఓడిపోయారని వ్యాఖ్యానించారు. ఇంకా లొంగలేదు కనుకనే ఆమ్ ఆద్మీ పార్టీకి వేధింపులు ఎదురవుతున్నాయని అన్నారు. ఎలక్టోరల్ బాండ్లను అధికార పక్షం దుర్వినియోగం చేస్తోందని, ఆ డబ్బు 92 శాతం బీజేపీకే పోయిందని నారాయణ ఆరోపించారు.

# దేశవ్యాప్తంగా సమైక్య యాత్రలు

- జాతీయవ్యాప్తంగా 543 స్థానాల్లో పోటీ
- ఆల్ ఇండియా నేషనల్ రక్షా సేన పార్టీకి ఉంగరం గుర్తు కేటాయింపు
- భావ సారూప్యత కలిగిన వాళ్లంతా కలిసి రండి
- ఆల్ ఇండియా నేషనల్ రక్షా సేన పార్టీ ఫౌండర్ ప్రెసిడెంట్ మహమ్మద్ షాహెద్ ఖాన్

హైదరాబాద్: మత సామరస్యాన్ని కాపాడే ప్రయత్నం లో భాగంగా దేశవ్యాప్తంగా భావిచార యాత్రను నిర్వహించనున్నట్టు ఆల్ ఇండియా9 నేషనల్ రక్షణ సేన ఫౌండర్ ప్రెసిడెంట్ మహమ్మద్ షాహెద్ ఖాన్ వెల్లడించారు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి ఎల్బినగర్ నుంచి సైఫాబాద్ లోని పార్టీ కార్యాలయం వరకు భాయిచారా యాత్ర ను నిర్వహించినట్లు తెలియజేశారు. మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలోని అకోలా నుంచి ఔరంగాబాద్ , నాసిక్ ద్వారా సిద్ధి వినాయక టెంపుల్ దాకా బాయి చార యాత్రను నిర్వహించేందుకు మహారాష్ట్ర డిజిపి కి అనుమతి కోసం లేఖ రాసినట్లు చెప్పారు. హిందూ ముస్లిం భాయి భాయి, అన్ని మతాలు ఒకటే అనేది తమ సిద్ధాంతమని ఆయన స్పష్టం చేశారు. ఆలయాలకు సంబంధించి వచ్చే నిధుల తోటి వాటిని అభివృాఎద్ధి చేయాలని డిమాండ్ చేశారు వాటి నిధులను ప్రభుత్వం మళ్ళించడం సరికాదని స్పష్టం చేశారు. ఈ మేరకు తమ పార్టీ ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తుందని చేశారు.

**పార్టీ కి ఉంగరం గుర్తు**

జాతీయ స్థాయిలో 543 పార్లమెంటరీ నియోజకవర్గం లలో ఆల్ ఇండియా నేషనల్ రక్షణ సేన పార్టీ పోటీ చేస్తున్న నేపథ్యంలో ఉంగరం గుర్తు కేటాయిస్తూ ఎన్నికల భారత సంఘం కీలకమైన నిర్ణయం తీసుకున్నది. ఈ నేపథ్యంలో భారత ఎన్నికల సంఘానికి ఫౌండర్ ప్రెసిడెంట్ మా అమ్మది సాహెబ్ ఖాన్ కృాఎతజ్ఞతలు తెలియజేశారు. బావ సారూప్యత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పార్టీతో జత కలవాలని ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల కూడా తమతో కలిసి వచ్చేవరకు టికెట్లు ఇస్తామని ఆయన తెలియజేశారు.




**భావ సారూప్యత కలిగిన అభ్యర్థులూ... కలిసి రండి**

**: జాతీయ ప్రెసిడెంట్ జి .రామకృాష్ణ**

పార్లమెంటులో కఠినమైన చట్టాలను ఆమోదించాలి అని ఆల్ ఇండియా నేషనల్ రాక్షసేన పార్టీ నేతలు పేర్కొన్నారు. ఆల్ ఇండియా నేషనల్ రక్ష సేన పార్టీని జాతీయ వ్యాప్తంగా బలోపేతం చేయడం జరుగుతుందని పార్టీ జాతీయ అధ్యక్షుడు జి. రామకృాఎష్ణ ఈ సందర్భంగా వెల్లడించారు. మతసామరస్యాన్ని కాపాడటమే లక్ష్యంగా ప్రజలలో చైతన్య తెచ్చేందుకు దేశవ్యాప్తంగా తమ కార్యకలాపాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలు ఓట్లు దండుకునే విధంగా మారిపోయాయని ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు భావసారూప్యత కలిగిన అభ్యర్థులందరూ కలిసి రావాలని విజ్ఞప్తి.ప్రజలలో చైతన్య వస్తే స్వార్థ చింతనతో కూడిన రాజకీయాలకు , వ్యవస్థకు చెక్ పెట్టవచ్చు అని అన్నారు.డైనమిక్ ఎల్లప్పుడూ మారుతున్న రాజకీయ దృాఎశ్యంలో మార్పును ప్రోత్సహించడానికి తమ పార్టీ ముందుకు వచ్చిందని, అత్యంత ముఖ్యమైన విలువలతో ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. పార్టీ మెంబర్షిప్ డ్రైవ్ ప్రస్తుతం జరుగుతున్నదని, తమ వద్ద సభ్యత్వం తీసుకోదల్చినవారు ముందుకొచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 11 మంది సభ్యులుగా రండి, మీకు అన్ని అధికారాలను ఇస్తామని ఆయన చెప్పారు. తమ పార్టీకి అఖిల భారత స్థాయిలో కమిటీలు కూడా వేయడం జరుగుతుందని ప్రకటించారు.పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నాలుగు నెలల క్రితం ప్రారంభించిన ఆల్ నేషనల్ రక్షా సేన పార్టీకి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. సమీప భవిష్యత్తులో తమ పార్టీని దేశంలో తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని అన్నారు.

మారుతున్న తాజా ధర్నా మాల నేపథ్యంలో మార్పు వస్తేనే సార్థకత అని ఆల్ ఇండియా నేషనల్ రక్ష సేన పార్టీ జాతీయ అధ్యక్షులు జి. రామకృాఎష్ణ స్పష్టం చేశారు. హిందు, ముస్లింలు, క్రిస్టియన్ లు, సి, ఇతర అన్ని మతాలవారు సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని పిలుపునిచ్చారు .

# తెలంగాణ నుంచి తరలిపోతున్న పెట్టుబడులు

### మాజీమంత్రి కేటీఆర్ ఆవేదన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ నుంచి తరలిపోతున్న పెట్టుబడులపైన మాజీ పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి ,భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆందోళన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాల భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకువచ్చేందుకు చేసిన కృాఎషి నిష్ఫలం అవుతుందన్న అవేదన వ్యక్తం చేశారు. సెమీ కండక్టర్ రంగంలో అత్యంత కీలకమైన పెట్టుబడిగా భావిస్తున్న కేన్స్ సెమికాన్ సంస్థ తెలంగాణ నుంచి గుజరాత్ కి తరలిపోతున్నట్లు వచ్చిన వార్తలు పైన కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కంపెనీ గతంలో కర్ణాటక రాష్ట్రానికి వెళ్లేందుకు సిద్ధమైనప్పుడు ఎన్నో ప్రయత్నాలు చేసి, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పించామన్నారు. కంపెనీ కొంగరకలాన్ లో ఫాక్స్ కాన్ పరిశ్రమకు దగ్గరగా భూమి కేటాయింపు కావాలంటే, కేవలం పది రోజుల లోపే అవసరమైన భూమిని కేటాయించి, కంపెనీని ఒప్పించగలిగినట్లు కేటీఆర్ తెలిపారు.

అయితే ఇప్పుడు ఇదే కంపెనీ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత తెలంగాణ నుంచి గుజరాత్ కి తమ పెట్టుబడులను తరలిస్తున్నట్లు వచ్చిన వార్తల పైన కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ లో స్పందించారు.


ఈ కంపెనీ ఓ శాట్ యూనిట్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంతో పాటు, సెమీ కండక్టర్ పరిశ్రమ ఈకో సిస్టమ్ కి అత్యంత కీలకమైనదని, ఈ పరిశ్రమ వస్తే ఈ రెండు రంగాల్లో తెలంగాణ రాష్ట్రం మరింత పురోగతి సాధించే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కంపెనీ యాజమాన్యాన్ని సంప్రదించి... చర్చలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలోనే తమ పెట్టుబడులను కొనసాగించేటట్లు ఒప్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేటీఆర్ సూచించారు.

# మాకు న్యాయం చేయండి

- తండ్రి ఏఎస్సై పలుకుబడితో నా కుమారుడిపై అక్రమ కేసులు
- నా కుమారుడి చావు మిస్టరీగా మిగిలింది
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులు మమ్మల్ని పట్టించుకోలేదు
- దొంగచాటుగా మా ఊరికి వచ్చి సర్టిఫికేట్లను పొందారు
- ఎలాంటి విచారణ జరుపకుండా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ చేసిన ఎమ్మార్వో
- ప్రభుత్వ ఉన్నతాధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలి

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః పెళ్లయిన నాటి నుండి కాపురానికి రాకుండా, తమ కుమారుడిని కేసుల పేరుతో వేధించి అతను ఆత్మహత్య చేసుకోవడానికి కారకురాలైన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ కూతురు శీలంపల్లి అనూషకు ఎట్టి పరిస్థితుల్లో చనిపోయిన తన కుమారుడి ఉద్యోగం ఇవ్వరాదని జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి అవధూత రాజమల్లయ్య, సరోజన దంపతులు ప్రభుత్వానికి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం బచ్చన్నపేట లోని తమ స్వగృహంలో వారు మీడియాతో మాట్లాడుతూ తమకు ముగ్గురు కుమారులు, కుమార్తె సంతానమని తెలిపారు. తాను బచ్చన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఎన్ఓగా విధులు నిర్వహించే వాడినని రాజమల్లయ్య తెలిపారు. ప్రమాదంలో తనకు వెన్నుపూస తీవ్రంగా దెబ్బతిని కాళ్లు చేతులు చచ్చుపడిపోయాయని, ఈ పరిస్థితుల్లో తాను వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని తన పెద్ద కుమారుడు అవధూత ఉమేష్ (42)కు తన ఉద్యోగం ఇచ్చానని తెలిపారు. ఈ క్రమంలోనే తన పెద్ద కుమారుడు ఉమేష్ కు 2014 మార్చి 20వ తేదీన నిజాంబాద్ కు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ శీలంపల్లి వెంకటేశ్వర్లు కుమార్తె అనూష తో పెద్దల సమక్షంలో వివాహం జరిగిందని తెలిపారు. అయితే పెళ్లయిన నాటి నుంచి అనూష కాపురానికి రాకుండా తన కుమారుడు ఉమేష్ ను వేధించిందని తెలిపారు. అనూష కాపురానికి రాకుండా తన కుమారుడి పైనే నిజాంబాద్ మహిళా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి అతడిని మానసికంగా వేధించిందని తెలిపారు. అయితే తన కుమారుడికి జనగామ డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ అధికారి కార్యాలయం నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయానికి బదిలీ అయిందని ఆయన తెలిపారు. 2023 లో తన కుమారుడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఎమ్ఎన్ఓ గా పని చేశాడని తెలిపారు. అక్కడ ఉన్నప్పుడు కూడా తన కోడలు అనూష కాపురానికి రాలేదని, కాపురానికి రమ్మంటే తన కుమారుడిని నానా రకాలుగా వేధించిందని తెలిపారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన తన కుమారుడు ఉమేష్ 2023 జూన్ 8వ తేదీ రాత్రి





ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని రాజమల్లయ్య కన్నీటిపర్యంతమయ్యారు. ఈ విషయం తమకు పోలీసులు ద్వారా సమాచారం తెలియడంతో తాము అక్కడికి వెళ్ళామని ఆయన వెల్లడించారు. తన కుమారుడి మృాఎతి పై అనుమానం ఉందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులకు తాను ఫిర్యాదు చేస్తే తన ఫిర్యాదును వారు తీసుకోలేదని రాజమల్లయ్య ఆరోపించారు. అనూష తండ్రి ఏఎస్ఐ వెంకటేశ్వర్లు ఒత్తిడితోనే పోలీసులు తమ ఫిర్యాదు తీసుకోలేదని పోస్టుమార్టం రిపోర్ట్, తన కుమారుడి ఫోన్ డాటా తమకు ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. తన కుమారుడు బతికి ఉన్నప్పుడు కాపురానికి రాని అనూష అతని ఉద్యోగాన్ని దక్కించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. కనీసం తమ మనుమడిని కూడా అనూష చూపించకుండా, తమ కుటుంబంతో సంబంధాలు తెంచుకుందని తెలిపారు. కానీ ఉద్యోగం కోసం బచ్చన్నపేట మండల కార్యాలయం నుంచి అనూష తమ ఇంటిపైనే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు తీసుకుందని, ఈ విషయం తమకు కనీస సమాచారం లేదని రాజ మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బచ్చన్నపేట ఎమ్మార్వో, ఆర్ఐ శ్రీనివాస్ రావులు తమ ఇంటికి వచ్చి ఎలాంటి విచారణ జరపకుండా, చుట్టుపక్కల విచారించకుండా అనూష కు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ను ఇలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో తాము జనగామ జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ, వైద్య ఆరోగ్య విభాగం ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని రాజమల్లయ్య దంపతులు వేడుకున్నారు.

# వేయి స్తంభాల గుడి పునర్నిర్మాణం



## 2005లో పనులు ప్రారంభం

## కల్యాణ మండపాన్ని ఆరంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

## ఇందుకోసం వెచ్చించిన మొత్తం రూ.15 కోట్లు

**కాకతీయుల కళా నైపుణ్యానికి ప్రతీక వరంగల్ నగరంలోని వేయి స్తంభాల గుడి . పేరులోనే స్పష్టమౌతున్నట్లు ఇది వేయి స్తంభాలతో నిర్మితమైన దేవాలయం. అయితే, వేయి స్తంభాలను గణించడం కష్టమైన పనే. కొన్ని విడిగా, ప్రత్యేకంగా కనిపించినప్పటికీ కొన్ని కలిసిపోయి ఉంటాయి. ఆలయ వేదిక వద్ద కొన్ని సుస్పష్టంగా కనిపిస్తాయి. ఈ గుడి వేయి స్తంభాలతో నిర్మితం కావడం మాత్రమే కాదు.. ఇక్కడ మరో విశిష్టత ఉంది. ఈ స్థంబాలపై నాణాలతో కానీ ఏదైనా లోహంతో కానీ తాకించినట్లయితే సప్తస్వరాలు, లయబద్ధమైన మధుర సంగీతం వినిపిస్తుంది డెవలప్ మెంట్ పేరుతో 2006లో ఆలయంలోని కల్యాణ మండపాన్ని తొలగించి, పునరుద్ధరించే పనులు చేపట్టారు. కానీ ప్రభుత్వాలు మారినా అనుకున్న టైంలో వర్క్స్ కంప్లీట్ కాలేదు. దాదాపు 17 ఏళ్ల పాటు పనులు కొనసాగగా.. చివరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవతో ఎట్టకేలకు ఓపెనింగ్ కు సిద్ధమైంది.**

కాకతీయ చరిత్రకు భారతదేశ చరిత్రలో రావాల్సిన ప్రాధాన్యం రాలేదు కాని ఈ రాజులు ప్రజలకుసుఖసంపదలను సమకూర్చి ప్రజాహితమైన రాజ్యపాలన చేసినారు. తన పరిపాలన అంతా సమాజం యొక్క సర్వతోముఖాభివృద్ధి కోసం నిర్వహించినారు. వెయ్యి స్తంభాల దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కల్యాణ మండపం పున: నిర్మాణాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. రుద్రేశ్వరునికి కిషన్‌రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకతీయులు నిర్మించిన పురాతన కట్టడాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రధాని మోడీ సంకల్పంతో అంకితభావంతో పని చేస్తున్నానంటున్న కిషన్‌రెడ్డి.

### వెయ్యేళ్లు చెక్కుచెదరలే

భారతదేశ చరిత్రలోనే మిక్కిలి తేజోవంతమైన ఘట్టాలలో కాకతీయ ఇతిహాస పార్శ్వము. ఈ రాజవంశం గణనీయంగా సార్వభౌమధికారాన్ని నెరసి, దక్షిణ భారతదేశంలో ప్రధాన భూభాగాన్ని పరిపాలించినారు. అనుమకొండను తర్వాత ఓరుగల్లును రాజధానులుగా చేసుకొని ఈ రాచరికం ప్రజల భాగస్వామ్యంతో కొనసాగింది . ఓరుగల్లు నగరాన్ని కాకతీయులు పాలించిన కాలంలో ఒకటో రుద్రుడు కీ.శ.1163లో వేయి స్తంభాల ఆలయాన్ని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. 1,400 మీటర్ల వైశాల్యంలో, శివుడు, కేశవుడు, సూర్యుడు ఒకే దగ్గర పూజలందుకునే విధంగా ఈ ఆలయాన్ని రూపొందించారు. శిలలపై సప్తస్వరాలు లిఖించడంతో పాటు టెక్నాలజీ పెద్దగా అందుబాటులో లేని రోజుల్లోనే టన్నుల కొద్దీ బరువుండే శిలలతో ఆలయానికి జీవం పోశారు. డంగు సున్నం, కరక్కాయపొడి, బెల్లం, ఇటుక పొడి తదితర మిశ్రమాలతో మొత్తం వెయ్యి స్తంభాలతో వెయ్యేళ్ల వరకు చెక్కుచెదరకుండా ఆలయాన్ని నిర్మించారు.

### ఊరూరా తటాకాలు

భూమిని సస్యశ్యామలంగా చేసేందుకు ఊరూరా తటాకాలను నిర్మించి ఎన్నో వేల చెరువుల ద్వారా నిరాటంకంగా పొలాలకు జనులకు జీవనానిన అందించారు. ఈ గొలుసుకట్టు చెరువుల వ్యవస్థను మనం ప్రతిష్ఠంగా నిలుపుకోలేకపోయినా ఉన్నంతలో అవి ఈ ప్రాంత జనుల పంటచేల దాహార్తని తీరుస్తున్నది. కాకతీయుల నిర్మాణాలలో దేవాలయాలు, కోటలు, వరగలులలు, చెరువులు, సంస్కృతి చిహ్నలుఎన్నో కానవస్తున్నాయి

### శిల్ప కళా వైభవం

. నాటి శిల్ప కళా వైభవానికి నిదర్శనాలుగా వివిధ దేవాలయాలు, ఓరుగల్లు కోట కనిపిస్తున్నాయి. కాకతీయుల కాలంలో పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నం బసవేశ్వరుని ప్రభావతంలో వీరశైవ వాఙ్మయం కాలంలో వెలుడినా సామాన్య సమాజం దీని ప్రాభల్యానికి లొంగలేదు. గంగాధర మంత్రి బౌద్ధ విగ్రహాన్ని ప్రతిష్ఠించినారు. బుద్ధదేవుని విష్ణువు అవతారంగా భఆవించినాడు. ఎన్నో ప్రసన కేశవాలయాలు నిర్మించినాడు.

### రుద్రేశ్వరాలయం

మల్లిరెడ్డి అనే మరొక సేనాపతి చెక్కల్లు శాసనంలో జైన, బౌద్ధ, శైవ, వైష్ణవాలకు నడుమ ఉన్న బేధం సంశయహేతువని, పారమార్థికంగా ఈ దర్శనాల నడుమ వైరుధ్యం లేదనీ చతుస్సమయంల నడుమ సామరస్యాన్ని ప్రపంచించినారు. కాకతీయ ప్రభువులు తాముగా నిర్మించిన లయాలు, త్రికూట, పంచకూట ఆలయాలు శైవ, వైష్ణవాలే కాక సౌరదైవతం కూడా హనుమ కొండలోని రుద్రేశ్వరాలయంలో ప్రతిష్ఠింపబడింది. కాకతీయుల కళఆ వైభవానికి ప్రతీకగా 860 ఏళ్ల క్రితం ఓరుగల్లులో నిర్మించిన రుద్రేశ్వరస్వామి దేవాలయంలోని వెయ్యి స్తంభాల గుడి ఈనాతిదీ. దేశ, విదేశ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. 1163వ సంవత్సరంలో జనవరి 19వ తేదీన రుద్రసేన మహారాజు కాకతీయుల కాలం నాటి శిల్ప కళా రీతికి అద్దం పట్టే విధంగా ఈ గుడిని హనుమకొండ నడిబొడ్డున నిర్మించారు. ఈ ఆలయానికి చుట్టు లెక్కకు మిక్కిలి చెక్కిన శిల్పాలను తిలకించేందుకు వీలుగా సుమారు పది అడుగుల ప్రదక్షిణ పథాన్ని తొమ్మిది అడుగుల ఎత్తైన ద్వారాన్ని నిర్మించారు. రుద్రేశ్వరాలయం ముఖ ద్వారం మీద మనోహరమైన వివిధ భంగిమల్లో దేవతామూర్తుల శిల్పాలు చెక్కారు. రామప్ప లయం దశావతారాలు వాసుదేవాలయం ముందున ఐరావతంపై ఇంద్రుడు మొదలగు శిల్పాలు శోభాయమానంగా తీర్చిదిద్దబడ్డాయి. ఒక్కొక్క బొమ్మను పరీక్షగా చూడాలంటే కొన్ని రోజులు పడుతుంది. త్రికూట ఆలయాల మధ్య ఒక నల్లరాతి చెక్కడం పరిపూర్ణ వలయాకార దర్పణంలాగా కనిపిస్తుంది.



### సినిమాలు సూపర్ హిట్

వరంగల్ నేపథ్యంలో వేయి స్తంభాల గుడిని చూపిస్తూ వర్షం సినిమాను తెరకెక్కించగా.. అది కాస్త సూపర్ హిట్ అయ్యింది. ఆ తరువాత వర్షం డబ్బింగ్ వర్షన్స్ తో పాటు 20కి పైగా వేయి స్తంభాల గుడి, అందులో ఉన్న కల్యాణ మండపాన్ని చూపిస్తూ షూటింగ్ చేసుకుని సక్సెస్ అయ్యాయి. దీంతో వేయి స్తంభాల గుడికి సినిమా యూనిట్స్ తో పాటూ టూరిస్ట్ ల రాక కూడా ఎక్కువైంది.

ఇక్కడ వృషభరాజు విగ్రహం సొంపులు సోయగాలు చూసి తీరవలసిందే ఆలయానికి ఈశాన్య దిశలో రాతికట్టు మెట్లు గల దిగుడు బావి కాకతీయుల కాలం నాటి నిర్మాణ కౌశలానికి నిదర్శనంగా ఈ నాటికి నిలిచి ఉంది. రుద్రేశ్వరస్వామిగా, కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా తరతరాలుగా భకుతల విశ్వాసం. ఈ ఆలయాన్ని ఎంతో మంది పీఠాధిపతులు, స్వామీజీలు, హిందూమత ప్రచారకులు, సాహితీవేత్తలు, కళాకారులు, ఆధ్యాత్మికవేత్తలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, విదేశీయులు, ప్రముఖ వ్యకుతలు, తరచు దర్శించి మొక్కలు తీర్చుకుంటారు. ఈ ఆలయాన్ని ఒకసారి దర్శించిన వారికి మళ్ళీ రావాలనే ప్రేరణ కలగడం విశేషం. జీవం ఉట్టిపడే కాకతీయ నంది. కాకతీయుల శిల్ప శైలికి పతాక ఇది మన దైవ వారసత్వ సంపదలో తెలుగు వారందరినీ ఒకే చత్రం కిందికి తెచ్చేందుకు ఎంతో కృషి చేశాడు. తెలుగు జాతి సమైక్యతకు ప్రతీకగా ఈ ఆలయం ఇప్పటికీ భాసిల్లుతోంది.

### పునః నిర్మాణపనులు

పర్యాటకుల తాకిడికి అనుగుణంగా ఆలయాన్ని పునరుద్ధరించే పేరున 2006లో కల్యాణ మండల స్తంభాలను తొలగించారు. వాటిని రీడెవలప్ చేసి మళ్లీ కల్యాణ మండపాన్ని రూపొందిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పుకొచ్చారు.

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పెషల్ ఫోకస్




వెయ్యి స్తంభాల గుడిలోని కల్యాణ మండపాన్ని తొలగించిన పురావస్తు శాఖ అధికారులు 2006 నుంచి 2022 వరకు, అంటే దాదాపు 16 ఏళ్ల వరకు వాటిని హనుమకొండ పద్మాక్షి ఆలయ సమీపంలో పెట్టారు. ఒకట్రెండు ఏళ్లలో పనులు పూర్తి చేస్తామని చెప్పి, దశాబ్ధంన్నరకు పైగా కాలయాపన చేశారు. కల్యాణ మండపాన్ని తొలగించిన అధికారులు.. పునరుద్ధరణ పనులను అప్పట్లో తమిళనాడుకు చెందిన స్థపతి శివకుమార్ కు అప్పగించారు. కేంద్ర పురావస్తుశాఖ నుంచి దాదాపు రూ.7.5 కోట్లు పునరుద్ధరణ పనులకు కేటాయించడంతో ఆయన పనులను మొదలు పెట్టారు. కానీ నిధులు సరిగా విడుదల కాకపోవడంతో ఆయన పనులు మధ్యలోనే ఆపేశారు. కాగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతైనా వేయి స్తంభాల గుడి కల్యాణ మండపం పనులకు మోక్షం కలుగుతుందని అంతా భావించారు.

గత ప్రభుత్వాలు విమర్శించడం తప్ప వేయి స్తంభాల గుడి పనులపై ఎప్పుడూ శ్రద్ధ పెట్టలేదు. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి పదేళ్లు దాటినా వేయి స్తంభాల గుడి పనులు పూర్తి కాలేదు. ఈ క్రమంలోనే రెండేళ్ల కిందట ములుగు జిల్లా రామప్ప టెంపుల్ యునెస్కో గుర్తింపు పొందిన క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి కల్యాణ మండపం పనులపై ఆరా తీశారు. 2022 ఏప్రిల్ 26న కేంద్ర ప్రభుత్వ టూరిజం, ఇతర శాఖల అధికారులతో కలిసి వెయ్యి స్తంభాల గుడిని సందర్శించారు. కల్యాణ మండపం తిరిగి నిర్మించే బాధ్యత తనదేనని మాటిచ్చి, దాని ప్రకారం గతంలో ఖర్చయిన నిధులతో సంబంధం లేకుండా మరో రూ.15 కోట్లు మంజూరు చేశారు. ఆ తరువాత స్థపతి శివకుమార్ ఆధ్వర్యంలో 70 మంది శిల్పులు పనులు మళ్లీ మొదలుపెట్టారు. రెండేళ్ల పాటు నిరంతరం శ్రమించి, కల్యాణ మండపానికి రూపం తీసుకువచ్చారు. ఈ మేరకు నాలుగైదు రోజుల కిందటే వర్క్స్ అన్నీ కంప్లీట్ చేశారు.

కొలనుపాక కుమారస్వామి
9963720669.










# ధోనీ తర్వాత చెన్నై సారథి ఎవరు?

మరో పది రోజుల్లో ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభం కానుంది. ఈ సీజన్లోనూ టైటిల్ సాధించాలని డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ పట్టుదలతో బరిలోకి దిగుతోంది. కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఈసారి స్టైలిస్ లుక్తో వస్తున్నాడు. జులపాలతో కెరీర్ ఆరంభించిన ధోనీ ఇప్పుడు మరోసారి అదే ట్రెండ్ ఫాలో అవుతున్నాడు. అయితే ఎప్పటిలానే ఐపీఎల్లో ధోనీకి ఇదే ఆఖరి సీజన్ అనే చర్చ, ఊహాగానాలు మళ్లీ మొదలయ్యాయి. ఒకవేళ ధోనీ ఐపీఎల్కు వీడ్కోలు పలికితే సీఎస్కేను నడిపించేది ఎవరనేది అసలు ప్రశ్న. గతంలో జడేజాకు కెప్టెన్సీ బాధ్యతలు అందించినా ఫలితం లేకపోయింది. సారథిగా జడ్డూ ఆకట్టుకోలేకపోయాడు. మరోవైపు ఐపీఎల్-2025కు ముందు మెగా వేలం జరగనుంది. ఈ నేపథ్యంలో కెప్టెన్సీ పరంగా ధోనీ వారసుడిని ఈ సీజన్లో చెన్నై ఫ్రాంచైజీ తప్పక వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేలంలో ఆటగాడిని కొనుగోలు చేసి, ఆ తర్వాత అతడికి కెప్టెన్సీ పగ్గాలు అందివ్వాలని సాధారణంగా ఏ ఫ్రాంచైజీ భావించదు. అందుకే రిటైన్ చేసుకునే ఆటగాళ్లలోనే నాయకుడిని ఎంచుకుంటుంది. అయితే ధోనీ తర్వాత కెప్టెన్ ఎవరనే ప్రశ్నకు చెన్నై సూపర్ కింగ్స్ సీఈవో కాశీ విశ్వనాథన్ బదులిచ్చాడు. భవిష్యత్లో సారథి ఎవరనే విషయం గురించి సీఎస్కే యజమాని శ్రీనివాసన్ చాలా స్పష్టతతో ఉన్నాడని తెలిపాడు. "కెప్టెన్ విషయంపై అంతర్గత చర్చలు జరిగాయి. దీనిపై శ్రీనివాసన్ చాలా క్లియర్గా ఉన్నారు. కెప్టెన్, వైస్ కెప్టెన్ వంటి విషయాలను కోచ్, ప్రస్తుత సారథికి వదిలేయాలి. వాళ్లు నిర్ణయించుకున్న తర్వాత నాకు ఆ సమాచారాన్ని అందిస్తారు.



# కోహ్లికి ఉద్వాసన!!

- బీసీసీఐ కీలక నిర్ణయం
- బుజ్జగింపునకు అగార్కర్

స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లిని టీ20 జట్టు నుంచి తప్పించే పనుల్లో బీసీసీఐ నిమగ్నమైనట్లు తెలుస్తోంది. టీ20 వరల్డ్ కప్కు కోహ్లిని ఎంపిక చేయొద్దని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం. వెస్టిండీస్, యూఎస్ఏ వేదికగా జూన్లో టీ20 ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే. గ్రూప్ స్టేజ్ మ్యాచ్లు మినహా మిగిలిన మ్యాచ్లన్నీ వెస్టిండీస్లోనే జరగనున్నాయి. అయితే వెస్టిండీస్ పిచ్లు చాలా స్లోగా ఉంటాయి. అక్కడి పరిస్థితుల్లో యాంకర్ ఇన్నింగ్స్ ఆడే కోహ్లి జట్టుకు భారమవుతాడనే యోచనలో బీసీసీఐ ఉన్నట్లు తెలుస్తోంది. 2013 నుంచి ఐసీసీ ట్రోఫీలు సాధించట్లేదని టీమిండియా యాజమాన్యం, బీసీసీఐపై విపరీతమైన ఒత్తిడి నెలకొంది. ఈ నేపథ్యంలో మరికొన్ని నెలల్లో ప్రారంభంకానున్న టీ20 వరల్డ్ కప్ ముందు కఠినమైన నిర్ణయాలు బీసీసీఐ తీసుకోనున్నట్లు సమాచారం. టీమిండియా నుంచి విరాట్ కోహ్లిని తప్పించడమనేది సులువైన విషయం కాదు. క్రికెట్ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తుంది. అందుకే ఈ సున్నితమైన విషయాన్నినిర్వర్తించే బాధ్యతలను టీమిండియా చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్కు అప్పగించినట్లు సమాచారం.

కోహ్లికి అగార్కర్ నచ్చజెప్పేలా ప్రయత్నించనున్నట్లు తెలుస్తోంది.'ఇది చాలా సున్నితమైన విషయం. అందుకే ఈ విషయంలో ఎక్కువమంది పాల్గొనడానికి ఇష్టపడట్లేదు' అని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. టీ20 ఫార్మాట్కు తగ్గట్లుగా తన స్టైల్ను మార్చుకోమని కోహ్లికి అగార్కర్ ముందే తెలియజేశాడని సమాచారం. అఫ్గానిస్థాన్ సిరీస్లో దూకుడుగా ఆడటానికి ప్రయత్నించిన కోహ్లి ఆకట్టుకునే ప్రదర్శన చేయలేదు. రెండు మ్యాచ్లో 29 పరుగులే చేశాడు. ఇందులో ఓ డకౌట్ ఉంది. మరోవైపు యువ ఆటగాళ్లు సంచలన ప్రదర్శనలు చేస్తుండటంతో కోహ్లిని తప్పించాలని ఆలోచిస్తున్నారు. యశస్వీ జైస్వాల్, రింకూ సింగ్, శివమ్ దూబె అఫ్గానిస్థాన్ టీ20 సిరీస్లో సత్తాచాటారు. హార్దిక్ పాండ్య, సూర్యకుమార్ యాదవ్ గాయాల నుంచి కోలుకుని తిరిగొస్తున్నారు. దీంతో జట్టు కూర్పు సెలక్టర్లకు తలనొప్పిగా మారింది. అయితే ఐసీసీకి మే నెల మొదటి వారంలో వరల్డ్ కప్ ప్రొవిజినల్ స్క్వాడ్ను పంపించాల్సి ఉంది. ఈ సమయంలోపు ఐపీఎల్ 70 శాతం పూర్తవుతుంది. ఐపీఎల్ ప్రదర్శన ఆధారంగా భారత జట్టును సెలక్టర్లు ఎంపిక చేస్తారు. అప్పటిలోపు బీసీసీఐ తమ ఆలోచనలు మార్చుకునే అవకాశాలు లేకపోలేదు.



# ట్రయల్స్‌లో 50, 53 కేజీల కేటగిరీ

పారిస్ ఒలింపిక్ క్వాలిఫయిర్స్లో పోటీపడేందుకు నిర్వహిస్తున్న ట్రయిల్స్లో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ రచ్చరచ్చ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఒకేరోజు రెండు వెయిట్ కేటగిరీల్లో పోటీపడేందకు అనుమతించాలని నిర్వాహకులను కోరింది. నిర్వాహకులను ఒప్పించడానికి వినేశ్ ఫొగాట్ చేసిన హంగామాతో సోమవారం ట్రయిల్స్కు దాదావు రెండున్నర గంటల పాటు ఆటంకం కలిగింది. మొత్తంగా వినేశ్కు రెండు విభాగాల్లో పోటీపడేందుకు అనుమతించారు. 50, 53 కేజీల కేటగిరీల్లో పాల్గొన్న వినేశ్ ఫొగాట్ ఒక్క విభాగంలోనే విజయం సాధించింది. 50 కిలోల విభాగంలో శివానిపై వినేశ్ 11-6తో గెలిచింది. ఈ గెలువుతో వచ్చే నెలలో బిష్కెక్లో జరగనున్న ఆసియా క్వాలిఫయిర్స్ టోర్నీకి అర్హత సాధించింది. అయితే 53 కేజీ కేటగిరీలోనూ పాల్గొన్న వినేశ్ అంజు చేతిలో 0-10తో చిత్తుగా ఓడింది. ఈ కేటగిరీలో మొత్తంగా మూడో స్థానంతో సరిపెట్టుకుంది. భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు బ్రిజ్భూషణ్ సింగ్కు వ్యతిరేకంగా రెజ్లర్ల చేసిన నిరసనలో వినేశ్ ఫొగాట్ కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. అయితే నిరసనకు ముందు ఆమె 53 కేజీలో పోటీపడేది. కానీ ఈ కేటగిరీలో ఇప్పటికే అంతిమ్ ఒలింపిక్ కోటా స్థానం సంపాదించింది. దీంతో వినేశ్ బరువు తగ్గి 50 కేజీలకు మారింది. అయితే 53 కేజీ కేటగిరీలో ఒలింపిక్ క్రీడల సమీపంలో అత్యుత్తమ రెజ్లర్లు నలుగురికి మరోసారి అడ్హక్ కమిటీ నిర్వహిస్తుంది. అందులో గెలిచిన వారు అంతిమ్తో పోటీ పడాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని ఇప్పటికే వెల్లడించింది. కానీ దీనిపై రాతపూర్వక హామీ ఇవ్వాలని వినేశ్ ఫొగాట్ సోమవారం డిమాండ్ చేసింది. అయితే వినేశ్ ప్రవర్తనతో ట్రయల్స్ నిర్వహణకు ఆటంకం కలగడంపై ఇతర రెజ్లర్లు అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు ట్రయిల్స్లో పాల్గొన్న తర్వాత వినేశ్ ఫొగాట్ డోప్ పరీక్షకు తన నమూనాను ఇవ్వకుండా వెళ్లినట్లు తెలుస్తోంది.

# కోహ్లి వల్లనే రోహిత్‌పై విమర్శలు

## ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాజర్ హుస్సేన్



ఇంగ్లండ్తో జరిగిన అయిదు టెస్టుల సిరీస్లో భారత్ 4-1 తేడాతో విజయం సాధించింది. తొలి టెస్టులో ఓటమిపాలైనప్పటికీ తర్వాత అద్భుతంగా పుంజుకుని టీమిండియా వరుస విజయాలు సాధించింది. జట్టులో ఉన్న వనరులను రోహిత్ చక్కగా సద్వినియోగం చేసుకున్నాడు. అయినప్పటికీ రోహిత్ కెప్టెన్సీపై కొందరు అసంతృప్తిగా ఉన్నారని, దానికి గల కారణాలను ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాజర్ హుస్సేన్ వివరించాడు. దూకుడైన విరాట్ కోహ్లి స్థానంలో రోహిత్ శర్మ కెప్టెన్సీ అందుకోవడంతో భారీ అంచనాలతో విమర్శలు వచ్చాయని నాజర్ హుస్సేన్ అన్నాడు.

ఇంగ్లండ్ సిరీస్లో సారథిగా రోహిత్ మంచి మార్కులు సాధించాడని తెలిపాడు. తన కెప్టెన్సీ లోపాలని తెలుసుకుని రోహిత్ సరిదిద్దుకుంటున్నాడని పేర్కొన్నాడు. "రోహిత్ కెప్టెన్సీలో కొన్నిసార్లు ప్రజలు తికమకపడు తున్నారు. అతనిలో ఎంతో నైపుణ్యం ఉంది. బ్యాటింగ్ అద్భు తంగా చేస్తాడు. కెప్టెన్గా ఇంగ్లండ్ సిరీస్లో గొప్పగా రాణించాడు. తాను నేర్చుకుంటున్నానని, తన స్టైల్లో పరిస్థితులు అర్థం చేసుకుంటున్నాని ప్రెస్ కాన్ఫరెన్స్లో కూడా రోహిత్ ఒప్పుకున్నాడు.

సిరీస్ ఆరంభంలో రోహిత్ కొత్త బంతిని అశ్విన్కు అందివ్వలేదు. మరోవైపు తన అసలైన ప్రత్యర్థి అయిన అశ్విన్ రాకపోవడంతో ఈలోపు బెన్ డకెట్ 60-70 పరుగులకు చేరుకున్నాడు" " కానీ ఈ విషయంలో తనది సరైన వ్యూహం కాదని రోహిత్ తర్వాత తెలుసుకున్నాడు. కొత్తబంతితో మెరిసే బుమ్రా, సిరాజ్ జట్టులో ఉన్నప్పుడు రెండో ఇన్నింగ్స్లో అశ్విన్కు ఛాన్స్ ఇవ్వడం కీలకమైనది.

రోహిత్ విషయంలో గందరగోళంగా ఆలోచించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే విరాట్ కోహ్లి స్థానంలో రోహిత్ వచ్చాడు. కోహ్లిది దూకుడు స్వభావం. లార్డ్స్లో ఇంగ్లండ్కు నరకాన్ని చూపిద్దామనుకునే స్టైల్ కోహ్లిది. రోహిత్ అలాంటి వ్యక్తి కాదు. కానీ, అతని లోపల అగ్నిజ్వాల ఉంది" అని నాజర్ హుస్సేన్ తెలిపాడు.



# దుమ్మురేపిన సర్ఫరాజ్ తమ్ముడు

ప్రతిష్ఠాత్మక రంజీ ట్రోఫీ 2024 ఫైనల్లో ముంబై విజయం ముంగిట నిలిచింది. విదర్భతో వాంఖడే వేదికగా జరుగుతున్న ఫైనల్లో ముంబై 538 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. టీమిండియా స్టార్ సర్ఫరాజ్ ఖాన్ సోదరుడు, అండర్ 19 సెన్సేషన్ ముషీర్ ఖాన్(326 బంతుల్లో 10 ఫోర్లతో 136) శతక్కొట్టడంతో ఆ జట్టు రెండో ఇన్నింగ్స్లో 418 పరుగుల భారీ స్కోర్ చేసింది. ముషీర్ ఖాన్కు తోడుగా.. శ్రేయస్ అయ్యర్(111 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్లతో 95), కెప్టెన్ అజింక్యా రహానే(143 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్తో 73), షామ్స్ ములానీ(111 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్లతో 95) హాఫ్ సెంచరీలతో రాణించారు. విదర్భ బౌలర్లలో హర్ష్ దూబే(5/144) ఐదు వికెట్లు తీయగా.. యశ్ ఠాకూర్(3/79) మూడు వికెట్లు పడగొట్టాడు. ఆధిత్య థాక్రే, అమన్ మొఖాడే తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన విదర్భ మూడో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 10 పరుగులు చేసింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై తొలి ఇన్నింగ్స్లో 224 పరుగులకు ఆలౌటైంది.

# ముంబైకు బ్యాడ్.. సన్‌రైజర్స్‌కు గుడ్ న్యూస్

మరో 10 రోజుల్లో ఐపీఎల్ సందడి మొదలుకానుంది. మార్చి 22 నుంచి ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభంకానుంది. ఈ మెగా లీగ్లో ప్రతి జట్టూ ఫేవరేటే. ఏ టీమ్ను తక్కువగా అంచనా వేయలేని పరిస్థితి. అయితే ముంబై ఇండియన్స్కు బిగ్ షాక్ తగలనుంది. విధ్వంసకర బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ తొలి రెండు మ్యాచ్లకు దూరం కానున్నాడు. అంతేగాక మరికొన్ని మ్యాచ్లకు దూరమయ్యే అవకాశాలూ ఉన్నాయి.

డిసెంబర్ నుంచి సూర్యకుమార్ ఆటకు దూరమయ్యాడు. స్పోర్ట్స్ హెర్నియా సమస్యతో ఇబ్బంది పడిన అతను జర్మనీలో ఈ ఏడాది ప్రారంభంలో సర్జరీ చేయించుకున్నాడు. ఆ తర్వాత మెరుగ్గా కోలుకున్నాడు. పూర్తి ఫిట్నెస్ సాధించడం కోసం తీవ్రంగా శ్రమించాడు. కానీ ఎన్సీఏ నుంచి సూర్యకుమార్కు ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేదు. "సూర్యకుమార్ కోలుకుంటున్నాడు. ఐపీఎల్లో రీఎంట్రి ఇవ్వనున్నాడు. కానీ సూర్యకు బీసీసీఐ వైద్యసిబ్బంది, జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ) ఇంకా క్లియరెన్స్ ఇవ్వలేదు. దీంతో గుజరాత్ టైటాన్స్, సన్రైజర్స్ హైదరాబాద్తో జరగనున్న తొలి రెండు మ్యాచ్లకు అతను అందుబాటులో ఉంటాడనే విషయంపై స్పష్టత లేదు. అయితే ముంబై తొలి మ్యాచ్కు ఇంకా 12 రోజుల సమయం ఉంది.

ఈలోపు సూర్య ఫిట్నెస్ నిరూపించుకునే అవకాశం కూడా ఉంది" అని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. మార్చి 24న అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్తో ముంబై




ఇండియన్స్ తలపడనుంది. ముంబై తమ రెండో మ్యాచ్లో ఉప్పల్ వేదికగా మార్చి 27న సన్రైజర్స్ హైదరాబాద్తో తలపడనుంది. అయితే బ్యాటింగ్కు అనుకూలించే ఉప్పల్ మైదానంలో సూర్యకుమార్ బరిలోకి దిగకపోతే అది ఎస్ఆర్హెచ్కు సానుకూలాంశమే అని సన్రైజర్స్ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. కాగా, మార్చి 22న జరగనున్న ప్రారంభ మ్యాచ్లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. ఈ సీజన్లో ముంబై ఇండియన్స్ మ్యాచ్లపై అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది. హార్దిక్ పాండ్య సారథ్యంలో రోహిత్ శర్మ ప్రదర్శన ఎలా ఉంటుందనే ఉత్కంఠ మొదలైంది. అయిదు టైటిళ్లు అందించిన రోహిత్ను కాదని హార్దిక్కు కెప్టెన్సీ బాధ్యతలను ముంబై ఫ్రాంచైజీ అందించిన విషయం తెలిసిందే.

# వాహ్.. రోహిత్

## కెప్టెన్ అంటే నీలా ఉండాలి..!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురుస్తోంది. దేశవాళీ క్రికెట్కు ప్రాధాన్యత ఇవ్వాలంటూ ఇటీవల రోహిత్ శర్మ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. జాతీయ జట్టుకు ఆడని సమయంలో ఫిట్గా ఉంటే దేశవాళీ క్రికెట్ ఆడాలని సూచించాడు. చెప్పినట్లుగానే రోహిత్.. రంజీ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్కు హాజరై కుర్రాళ్లందరికి ఓ ఉదాహరణగా నిలిచాడు. ముంబై వర్సెస్ విదర్భ మధ్య వాంఖడే వేదికగా జరుగుతున్న రంజీ ఫైనల్ మ్యాచ్కు రోహిత్ హాజరయ్యాడు. ఐపీఎల్ ముందు అతనికి దొరికిన విశ్రాంతి సమయాన్ని తన రంజీ టీమ్తో గడిపేందుకు సిద్ధమైన రోహిత్పై నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. రంజీ ఫైనల్ మ్యాచ్కు వ్యాఖ్యానం చేస్తున్న కామెంటేటర్లు సైతం రోహిత్ను ప్రశంసించారు. రోహిత్ శర్మలాంటి దిగ్గజ ఆటగాళ్లు వచ్చి దేశవాళీ క్రికెట్కు మద్దతు తెలిపితే.. కుర్రాళ్ల ప్రదర్శన మరింత మెరుగువుతుందని అభిప్రాయపడ్డారు. ఇటీవలే బీసీసీఐ సైతం దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనని ఆటగాళ్లందరికీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

బీసీసీఐ సూచనలను పట్టించుకోని ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ల కాంట్రాక్టను తొలగిస్తూ కఠిన చర్యలు తీసుకొంది. ధర్మశాల టెస్టుకు ముందు దేశవాళీ క్రికెట్కు ప్రాధాన్యత ఇవ్వడంపై రోహిత్ సైతం కీలక వ్యాఖ్యలు చేశాడు. 'సుదీర్ఘ కాలంగా దేశవాళీ క్రికెట్కు ప్రాధాన్యత ఇవ్వడంపై చర్చ జరుగుతోంది. జాతీయ జట్టుకు దూరంగా ఉండి ఫిట్గా ఉన్న ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్ ఆడాలి. అది భారత క్రికెట్కే మంచిది.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. విదర్భతో జరుగుతున్న ఫైనల్లో ముంబై విజయం దిశగా దూసుకెళ్తోంది. రెండో ఇన్నింగ్స్లో 418 పరుగులకు ఆలౌటవ్వడంతో విదర్భ ముందు 538 పరుగుల భారీ లక్ష్యం నమోదైంది. ఈ లక్ష్యచేధనకు దిగిన విదర్భ నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 10 పరుగులు చేసింది. ఒకవేళ ఈ మ్యాచ్ డ్రా అయినా.. తొలి ఇన్నింగ్స్లో ఆధిక్యం సాధించిన ముంబై విజేతగా నిలవనుంది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై తొలి ఇన్నింగ్స్లో 224 పరుగులకు ఆలౌటైంది. అనంతరం విదర్భ 105 పరుగులకే కుప్పకూలింది.



## 82వ చెస్ గ్రాండ్‌మాస్టర్

# ప్రణీత్‌ను సత్కరించిన నవనామి

హైదరాబాద్ : తెలంగాణ నుండి అభివృద్ధి చెందుతున్న ప్రతిభకు మద్ద తుగా, హైదరాబాద్లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ నవనామి, ఈ రోజు హైదరాబాద్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చెస్ ప్రాడిజీ మరియు గ్రాండ్మాస్టర్ వి ప్రణీత్ను సత్కరించింది. నవనామి ఉద్యోగులు మరియు సిబ్బంది నుండి అభినందనలతో కూడిన చప్పట్లు మరియు ఆనం దోత్సాహాల మధ్య, కంపెనీ వ్యవస్థాపకుడు ఎండి జి వెంకట్ నవీన్ గద్దె , గ్రాండ్మాస్టర్ వి ప్రణీత్ను సత్కరించటం తో పాటుగా చెస్ ప్రపంచంలో అతని భవిష్యత్ ప్రయత్నాలకు మద్దతు అందిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా నవనామి వ్యవస్థాపకుడు ఎండి జి వెంకట్ నవీన్ గద్దె మాట్లాడుతూ, ప్రణీత్ సాధించిన అద్భుతమైన విజయాలు మాకు చాలా గర్వ కారణంగా నిలిచాయి. తన విజయాలతో తెలంగాణకు ప్రపంచ ఖ్యాతిని తెచ్చిపెట్టిన ప్రణీత్, ఈరోజు చదరంగంలో మరియు అంతకు మించి ఇతర ఔత్సాహికులకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు.

నవనామి వద్ద మేము , యువ ప్రతిభావంతులను వారి సంబంధిత రంగాలలో ప్రోత్సహించడం మరియు తగిన అవకాశాలను అందించటాన్ని మేము విశ్వసిస్తున్నాము. ఇది మా వైపు నుండి మరొక అద్భుత కార్యక్రమం మరియు రాబోయే కాలంలో ప్రణీత్ ఈ విజయపథంలో మరింత బలంగా వెళ్లేందుకు మా మద్దతు సహాయపడుతుందని మేము ఆశిస్తున్నాము అని అన్నారు. నవనామి నుంచి తనకు జరిగిన సత్కారానికి తన సంతోషం వెల్లడించిన గ్రాండ్మాస్టర్ వి ప్రణీత్ మాట్లాడుతూ, నవీన్ సర్కి మరియు నవనామిలో ప్రతి ఒక్కరికీ నేను ధన్యవాదములు తెలువుతున్నాను. అంతర్జాతీయ స్థాయిలో, ఇక్కడి నుండి రహదారి మరింత క్లిష్టంగా ఉంటుంది, కాబట్టి మీ ఆశీస్సులు , ప్రార్థనలు మరియు హృదయపూర్వక మద్దతు నా వంతు కృషి చేయడానికి నన్ను ప్రేరేపించడంలో చాలా దోహదపడుతుంది... అని అన్నారు. హైదరాబాద్కు చెందిన 16 ఏళ్ల ప్రాడిజీ, గ్రాండ్మాస్టర్ వి ప్రణీత్ గత ఏడాది గ్రాండ్మాస్టర్



(జిఎం) టైటిల్ను సాధించి చరిత్ర సృష్టించాడు. గత సంవత్సరంలో యుఎస్ఏ యొక్క గ్రాండ్ మాస్టర్ హన్స్ నీమాన్ను ఓడించిన తర్వాత, అతను భారతదేశం యొక్క 82వ గ్రాండ్ మాస్టర్ గా ఎంపికయ్యాడు, ఈ విజయంతో ప్రణీత్ 2500 ఎలో రేటింగ్ను అధిగమించాడు. తెలంగాణ రాష్ట్రం నుండి ఐదవ గ్రాండ్మాస్టర్ గా ప్రణీత్ నిలిచాడు. 2022 సంవత్సరంలో తన మొదటి ఇంటర్నేషనల్ మాస్టర్ () టైటిల్ను అతను పొందాడు. అతను 06 సంవత్సరాల వయస్సులో ఈ అద్భుతమైన ప్రయాణాన్ని ప్రారంభించాడు మరియు 2013 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ఛాంపియన్గా నిలిచాడు. మొదటి తరం వ్యవస్థాపకుడు జి వెంకట్ నవీన్ గద్దె స్థాపించిన నవనామి హైదరాబాద్లోని రియల్ ఎస్టేట్ ల్యాండ్స్కేప్ను పునర్నిర్వచిస్తోంది. తెలంగాణలో ట్రయిల్బ్లేజర్ డెవలపర్గా ఎదిగిన నవీన్, రాష్ట్రంలోని యువ మరియు వర్ధమాన దిగ్గజాల విజయాలను వేడుక జరపడాన్ని గౌరవంగా భావిస్తుంటారు.

# సందీప్ కిషన్30 మూవీ అనౌన్స్ మెంట్



బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే నటీనటులుగా సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణ రెడ్డి నిర్మించిన చిత్రం రజాకార్. మార్చి 15న ఈ చిత్రాన్ని దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంతో పాటు మరాఠీ, హిందీ భాషల్లోనూ సినిమాను విడుదల చేయనున్నారు. తాజాగా ఈ సినిమా గురించి చిత్ర నిర్మాత గూడూరు నారాయణ రెడ్డి ఇంటర్వ్యూ... ఏడో నిజామ్.. సెపరేట్ కంట్రీ ఫార్మ్ చేద్దాం అనుకున్నారు. తుర్కిస్తాన్ ఆబ్లిక్ ఉస్మానిస్తాన్ అని పేరు కూడా అనుకున్నారు. ప్రత్యేక దేశాన్ని ఏర్పాటు చేసి గోవాను పోర్చుగీస్ నుంచి కొనుక్కుందాం. కొనుక్కుని స్వదేశం ఏర్పాటు చేసుకుందామనే ఆలోచన కూడా వాళ్లకు వచ్చింది. ఏడవ నిజాం ధనిక రాజు మన దేశంలో. ఆలోచన వచ్చిందే తడవుగా బ్రిటిష్ వారి దగ్గరకు వెళ్లారు. అప్పటికి యునైటెడ్ నేషన్స్ కన్సల్టేషన్ చేస్తే, అప్పుడు వాళ్లు ఓ మాటన్నారు. సెపరేట్ దేశం కావాలంటే సెపరేట్ కమ్యూనిటీ ఉండాలి అని! ఆ మాట విన్న వీళ్లకు వీళ్లకు దుర్బుద్ధి పుట్టింది. అందరినీ మతమార్పిడి చేద్దామని అనుకున్నారు. 60 వేల అత్యాచారాలు , రెండు లక్షల హత్యలు చేశారు. దాన్ని చరిత్రను చిత్రంగా చూపించడానికి సమస్యేంటి? నేను ఇక్కడ పుట్టిన బిడ్డను.నా ప్రాంతంలో జరిగిన అమానుషాన్ని చూపించాలనుకున్నా. అరుదైన ఆ ఘట్టాన్ని తెరకెక్కించాలనుకున్నా. హిందువుల మీద ఊచకోత జరిపిన ఆ నిజామ్ రాజు బయట ప్రపంచంలో మంచి వ్యక్తిగా చలామణి అయ్యాడు. ఓ యూనివర్శిటీ కట్టాడు. ఆసుపత్రి కట్టాడు. ఏ రాజూ ఇంత పెద్దగా కట్టలేదన్న మాట ఉంది కదా. కట్టిన మాట వాస్తవమే. కానీ, వాళ్ల తాత జాగీరులో కట్టలేదు. జనాలు కట్టిన సర్కారు రకంతో కట్టాడు. ఆ రోజుల్లో భూమి శిస్తు, పుడితే శిస్తు, చస్తే శిస్తు, ఆడపిల్లయితే శిస్తు, మగపిల్లాడైతే శిస్తు అని చాలానే ఉండేవి. వాటితో వచ్చిన డబ్బులతో కట్టాడు. మరి అంత మంచివాడైతే హిందువులను ఊచకోత కోయాలనే దుర్బుద్ధి ఎందుకు పుట్టింది? దాన్ని చెప్పాలి కదా... ఇవాళ హిస్టరీ ఏ రూపంలోనైనా ఉండొచ్చు. చరిత్ర అనేది పుస్తకాల్లో ఉండొచ్చు. పబ్లిక్ డొమైన్లలో ఉండొచ్చు. సినిమాల రూపంలో ఉండొచ్చు నేను సినిమా చేశాను. ఇవాళ భారతదేశంలో 142 కోట్ల మంది ఉన్నారు. వారిలో 100 కోట్ల మంది యంగ్ జనరేషన్. వీళ్లకు ఆనాడు జరిగిన అకఎత్యాలు అన్నీ ఇన్నీ కావు. ధనికుల మీద జరగకపోయి ఉండ వచ్చు. కానీ పేదవాళ్ల మీద జరిగాయి కదా... ప్రతి ఒక్కరి అమ్మమ్మ మీద, నాయనమ్మ మీద, తాత మీద... ఇలా ఎవరో ఒకరి మీదయితే జరిగాయి కదా. వాళ్లని తొక్కారు. చెరిచారు. చంపారు. ఆ విషయాలను ఈ నాటి సమాజానికి చెప్పాలనే బాధ్యతను నేను తీసుకున్నాను. భాజపాకు ఈ సినిమాను తీయడానికి ఇది అవసరం లేదు. ఇప్పుడు నేను చేస్తున్నది తెలంగాణలో. భాజపా సెంట్రల్ లెవల్లో సత్తా చాటుతోంది. నరేంద్రమోడీతో ధీటైన నాయకుడు, మగాడు లేనే లేడాయె. భూమ్మీద ఇక లేడిప్పుడు.

## నా దేశ ప్రజల కోసం రజాకార్ చేశాను

ఊరు పేరు భైరవకోన బాక్‌బస్టర్ విజయంతో దూసుకుపోతున్న హీరో సందీప్ కిషన్కి కొన్ని ఆసక్తికరమైన ప్రాజెక్టు చేస్తున్నారు. ఈరోజు తన ల్యాండ్‌మార్క్ 30వ సినిమాని అనౌన్స్ చేశారు. 'ధమాకా' వంటి భారీ విజయాన్ని అందించిన డైరెక్టర్ త్రినాధరావు నక్కిన 30కు దర్శకత్వం వహిస్తు న్నారు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్మెంట్స్, హాస్య మూవీస్ సంయుక్తంగా నిర్మించనున్నారు. సామజ వరగమన, ఊరు పేరు భైరవ కోన వంటి వరుస హిట్ల తర్వాత, వారి కాంబినేషన్లో హ్యాట్రిక్ హిట్లను పూర్తి చేయడానికి ప్రొడక్షన్ హౌస్లు ఈ సినిమా కోసం మళ్లీ జతకట్టాయి. త్రినాధ రావు నక్కిన, ప్రసన్న కుమార్ బెజవాడ కాంబినేషన్ విజయ వంతమైనది, వారు కలిసి ధమాకాతో సహా అనేక బ్లాక్బస్టర్లను అందించారు. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా రూపొందనున్న ఈ కొత్త చిత్రానికి ప్రసన్న కుమా ర్ బెజవాడ కథ, స్క్రీన్‌ప్లే డైలాగ్లను అందిస్తున్నారు. రాజేష్ దండా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. విభి న్నమైన స్క్రిప్టుతో అలరించే సందీప్ కిషన్ 30 లో డిఫరెంట్ క్యారెక్టర్ లో కనిపించనున్నారు, ఇది గ్రాండ్ ప్రొడక్షన్, సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందించబడుతుంది. ఈ సినిమాలో త్రినాథరావు నక్కిన, ప్రసన్నల మార్క్ ఎంటర్‌టైన్మెంట్ ఉంటుంది.





## ఫ్యామిలీ స్టార్ సెకండ్ సింగిల్ లిరికల్ సాంగ్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా నుంచి సెకండ్ సింగిల్ 'కళ్యాణి వచ్చా వచ్చా..' రిలీజైంది. వెడ్డింగ్ సెలబ్రేషన్స్ సందర్భంగా వచ్చే ఈ పాటకు అనంత శ్రీరామ్ క్యాచీ లిరిక్స్ అందించగా...మంగ్లి, కార్తీక్ ఎనర్జిటిక్‌గా పాడారు. గోపీ సుందర్ మంచి డ్యాన్స్ నెంబర్ కంపోజ్ చేశారు. ఈ పాటలో విజయ్, మృణాల్ మేకోవర్, అప్పీయరెన్స్, బ్యూటిఫుల్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది. 'కళ్యాణి వచ్చా వచ్చా..' లిరికల్ సాంగ్ ఎలా ఉందో చూస్తే..' కల్యాణి వచ్చా వచ్చా పంచ కల్యాణి తెచ్చా తెచ్చా..సింగారీ చెయ్యందించా, ఏనుగంబారీ సిద్ధంగుంచా..



ధమకు ధమా ధమారి, ఛమకు ఛమా ఛమారి, సయ్యారి సరాసరి మొదలుపెట్టే సవారి, డుమకు డుమా డుమారి, జమకు జమా జమారి, ముస్తాబై ఉన్నామని అదర గొట్టేయ్ కచేరి....' అంటూ పెళ్లి సందడిని రెట్టింపు చేసేలా సాగిందీ పాట. ఫ్యామిలీ స్టార్ సినిమాలో ఈ పాట కలర్ ఫుల్‌గా ఉండబోతోంది.
ఫ్యామిలీ స్టార్ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. హోల్ సమ్ ఎంటర్ టైనర్‌గా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 5వ తేదీన తెలుగు, తమిళ, హిందీ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

## రోటి కపడా రొమాన్స్ ఫ్రెండ్‌షిప్ సాంగ్




హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఏప్రిల్ 12న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. ఈచిత్రానికి సంబంధించి ఇటీవల విడుదల చేసిన ప్రతి ప్రచార చిత్రానికి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి ఓ మై ఫ్రెండ్ అనే లిరికల్ వీడియో సాంగ్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిగ్‌బాస్ ఫేమ్, ప్రముఖ నటుడు శివాజీ, సక్సెస్ ఫుల్ దర్శకుడు త్రినాధరావు నక్కిన, రచయిత ప్రసన్నకుమార్లు ఈ సాంగ్‌ను లాంచ్ చేశారు. ఈ సంద ర్భంగా శివాజీ మాట్లాడుతూ ఇటీవల నేను ఈ సినిమా చూశాను. నేటి యూత్‌కు నచ్చే ట్రెండీ సినిమా ఇది. సాంగ్స్ చాలా బాగున్నాయి. ఈ చిత్రంలో వున్న నటీనటులు అందరూ చాలా చక్కగా నటించారు. దర్శకుడు విక్రమ్ రెడ్డి చిత్రాన్ని బాగా హ్యాండిల్ చేశాడు. ఈ చిత్రంతో తెలుగు సినీ పరిశ్రమకు మరో ప్రతిభ గల దర్శకుడు దొరికాడు. నాకు నచ్చిన ఈ సినిమా ప్రేక్షకులందరికి కూడా నచ్చుతుందని ఆశిస్తున్నాను అన్నారు. నక్కిన త్రినాధరావు మాట్లాడుతూ ఈ సినిమా పోస్టర్ చూస్తుంటే, ఈ బ్యానర్‌లో నేను చేసిన మేం వయసుకు వచ్చాం రోజులు గుర్తుకొస్తున్నాయి. చాలా ట్రెండీ టైటిల్ ఇది. కంటెంట్ కూడా చాలా బాగుంది. ఈ సినిమా ఘన విజయం సాధించి అందరికి మంచి పేరును తీసుకరావాలని ఆశిస్తున్నాను అన్నారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ సినిమా నిర్మాణం మీద, కథ మీద నాలెడ్జ్, గ్రిప్ వున్న నిర్మాత బెక్కెం వేణుగోపాల్. కొత్తవాళ్లతో సినిమా తీయడం ఈ రోజుల్లో ఎంతో గట్స్ వుండాలి. ఈ సినిమా కంటెంట్ మీద నమ్మకం వుంది. మ్యాటర్ వున్న సినిమాలా అనిపిస్తుంది అన్నారు. యానిమల్ చిత్ర సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి సంగీతం అందించారని, ఈ పాట చిత్రీకరిస్తున్నప్పుడు నా స్నేహితులు గుర్తుకు వచ్చారని, ఆల్ ఎమోషన్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందని చిత్ర దర్శకుడు విక్రమ్‌రెడ్డి తెలిపారు.

## మారుతి నగర్ సుబ్రమణ్యంతో హీరోగా రావు రమేష్...

తెలుగు ప్రేక్షకులు మెచ్చిన నటుడు రావు రమేష్. తండ్రి రావుగోపాలరావుకు తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్న టాలెంటెడ్ ఆర్టిస్ట్. హీరోలు, నటీనటులు ఎంతో అభిమానించే వ్యక్తి. అతనితో నటించాలని కోరుకునే వాళ్ళెందరో! వైవిధ్యమైన పాత్రలు, విలక్షణ నటనతో ప్రేక్షకుల్ని అలరించిన రావు రమేష్... 'మారుతి నగర్ సుబ్రమణ్యం' సినిమాతో హీరోగా ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. రావురమేష్ కథా నాయకుడిగా, టైటిల్ రోల్లో నటించిన సినిమా 'మారుతి నగర్ సుబ్రమణ్యం'. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. రావు రమేష్ సరసన ఇంద్రజ నటించారు. అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్ కీలక పాత్రధారులు. పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై ఈ సినిమా రూపొందుతోంది. బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మాతలు. ప్రేక్షకులే ముఖ్య అతిథులుగా వినూత్నంగా సినిమా ఫస్ట్ లుక్ విడుదల చేశారు. 'మారుతి నగర్ సుబ్రమణ్యం'లో రావురమేష్ ఫస్ట్ లుక్ చూస్తే... గళ్ళ చొక్కా, లుంగీలో పక్కా మాసీగా కనిపిస్తున్నారు. ఈసారి ఫుల్లుగా ఎంటర్టైన్ చేస్తానని రావురమేష్ తెలిపారు. సాధారణంగా సినీ ప్రముఖుల చేతుల మీదుగా ఫస్ట్ లుక్ విడుదల చేయించడం కామన్. మారుతి నగర్ సుబ్రమణ్యం టీమ్ కొత్తగా ఆలోచించింది. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఫస్ట్ లుక్ విడుదల చేయమని ప్రేక్షకుల్ని కోరింది. సినిమా ఇండస్ట్రీలో ఈ విధంగా క్యూఆర్ స్కానింగ్ ద్వారా లుక్ విడుదల చేయడం ఇదే తొలిసారి. ఫస్ట్ టైమ్ మారుతి నగర్ సుబ్రమణ్యం టీమ్ చేసిన కొత్త ప్రయత్నానికి సూపర్బ్ రెస్పాన్స్ లభించింది. 'మారుతి నగర్ సుబ్రమణ్యం' ఫస్ట్ లుక్ విడుదల చేసిన సందర్భంగా దర్శక నిర్మాతలు మాట్లాడుతూ... "ఇప్పటి వరకు రావు రమేష్ చేసిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్రలో ఈ సినిమాలో కనిపిస్తారు. సినిమా స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు ఎంటర్టైన్ చేస్తారు. వినోదంతో పాటు భావోద్వేగాలు సైతం సినిమాలో ఉన్నాయి. ఫస్ట్ లుక్ విడుదల తర్వాత ఫెంటాస్టిక్ రెస్పాన్స్ వచ్చింది. రావు రమేష్ గారి లుక్ చాలా బావుందని చెబుతున్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా ఫస్ట్ లుక్ విడుదల చేయమని మేం చేసిన విజ్ఞప్తికి ఈ స్థాయిలో స్పందన వస్తుందని ఊహించలేదు. 50 వేల మందికి పైగా క్యూఆర్ కోడ్ స్కాన్ చేశారు.



## ఓం భీమ్ బుష్ కథ ఇప్పటి వరకూ ఇండియన్ స్క్రీన్ పై రాలేదు

శ్రీ హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, 'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్- ఎంటర్‌టైనర్ 'ఓం భీమ్ బుష్' తో ప్రేక్షకులని ఆలరించబోతున్నారు. వి సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ సినిమాని నిర్మిస్తుండగా, యువి క్రియేషన్స్ సమర్పిస్తుంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. 'ఓం భీమ్ బుష్' మార్చి 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు శ్రీ హర్ష కొనుగంటి విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. ఒకప్పుడు బ్యాంకులు లేనప్పుడు మన దగ్గర వున్న డబ్బు, బంగారం ఒక బిందెలో పెట్టి భూమిలో దాచేవారు. ఈ కథలో యూనిర్సిటీలో చదువుకున్న ముగ్గురు ఓ గ్రామంలో అలాంటి గుప్తనిధుల కోసం చేసిన అన్వేషణ ఎలా జరిగిందనేది చాలా క్రేజీగా చూపించడం జరిగింది. 'ఓం భీమ్ బుష్' అనేది ఓ మ్యాజికల్ ఫ్రేజ్. చిన్నపిల్లలు ఆడుకున్నప్పుడు కూడా సరదా ఆ మాట వాడు తుంటారు. ఈ కథలో కూడా చాలా మ్యాజిక్ వుంటుంది. పారానార్మల్ యాక్టివిటీస్, ఆత్మలు, లంకె బిందెలు ఇలాంటి మిస్టీరియస్ ఎలిమెంట్స్ వుంటాయి. ఈ కథకు 'ఓం భీమ్ బుష్' అనేది యాప్ట్ టైటిల్.'ఓం భీమ్ బుష్' లో కూడా కొంచెం స్టూడెంట్ ఎపిసోడ్ వుంటుంది. ఈ కథలో చాలా లాజిక్ వుంటుంది. ప్రతి సన్నివేశం లాజిక్‌తో ముడిపడి వుంటుంది. ఇందులో చాలా బలమైన కథ వుంది. కానీ ఇప్పుడు రివిల్ చేయడం లేదు. ఈ సినిమాకి కథే హైలెట్. ఇందులో మంచి ఎమోషన్ కూడా వుంది. అది చాలా కొత్తగా వుంటుంది. ఆ కొత్త పాయింటే సినిమాకి యూఎస్పీ. ఇలాంటి పాయింట్ ఇండియన్ స్క్రీన్ మీద ఇప్పటివరకూ రాలేదు. ఏ భాషలో చూసిన నచ్చుతుంది. ఇందులో హ్యూమన్ ఎమోషన్ కూడా ఆకట్టుకుంటుంది. చాలా క్లీన్ సినిమా ఇది. పిల్లలతో కలసి హాయిగా చూడొచ్చు. శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకఎష్ణ ఈ ముగ్గురిని దృష్టిలో పెట్టుకునే ఈ కథ రాశాను. ఇందులో వారి పాత్రలు చాలా హిలేరియస్‌గా వుంటాయి. ఫిక్షన్‌తో పాటు రియల్ లైఫ్ ఇన్సిడెంట్స్ స్ఫూర్తితో ఈ కథని చేశాం. ప్రీతి ముకుందన్, ఆయేషా ఖాన్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.



## ఆ ఒక్కటీ అడక్కు హిలేరియస్ టీజర్




హీరో అల్లరి నరేష్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్పై రాజీవ్ చిలక నిర్మిస్తు న్నారు. భరత్ లక్ష్మీపతి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఫారియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం ఈ వేసవిలో విడుదల కానుంది.
టైటిల్ గ్లింప్స్ సినిమా అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్గా ఉంటుందని హామీ ఇవ్వగా, మొదటి సింగిల్ ఓ మేడమ్ కూడా మంచి ఆదరణ పొందింది. ఈరోజు మేకర్స్ సినిమా టీజర్ను లాంచ్ చేశారు. హీరో జాతకాన్ని ఒక జ్యోతిష్కుడు చెప్పడంతో ఫన్నీ నోట్తో ప్రారంభమవుతుంది. హీరో ఒక తేదీలోవు వివాహం చేసుకోవాలి, లేకపోతే అతను తన జీవితాంతం బ్రహ్మచారిగా మిగిలిపోతాడని జ్యోతిష్కుడు చెప్తాడు. జ్యోతిష్కుడు చెప్పినట్లే అతని సరిపోయే అమ్మాయి దొరకదు. అలాంటి సమయంలో అతను, ఫరియా అబ్దుల్లాను చూస్తాడు. ఆమె కూడా అతని కంపెనీని ఇష్టపడుతుంది. అయితే పెళ్లి ప్రపోజల్ పెట్టగానే ఆ ఒక్కటీ అడక్కు అని సింపుల్ గా చెప్పేస్తుంది.
ప్లాట్లైన్ చాలా ఆసక్తికరంగా ఉంది, పాన్ ఇండియా లాంటి సమస్య పెళ్లిని ఎంచుకున్న మల్లి అంకం దీనిని వినోదాత్మకంగా రూపొందించాడు. అల్లరి నరేష్ తన అల్లరితో మళ్ళీ అలరించారు. తన కామిక్ టైమింగ్తో ఆకట్టుకున్నారు. నరేష్ గర్ల్ ఫ్రెండ్ గా ఫరియా అబ్దుల్లా కూల్ గా కనిపించారు. వెన్నెల కిషోర్, వైవా హర్ష మొదలైన హాస్య నటులు మరింత వినోదాన్ని పంచారు. సూర్య క్యాప్చర్ చేసిన విజువల్స్ బ్రైట్, కలర్ఫుల్గా కనిపిస్తున్నాయి, గోపీ సుందర్ బ్యాక్గ్రౌండ్ స్కోర్ వినోదాన్ని పెంచింది. చిలక ప్రొడక్షన్స్ ప్రొడక్షన్ డిజైన్ జానర్కి సరిగ్గా సరిపోతుంది. నవ్వించే ఈ టీజర్ సినిమాపై మంచి అంచనాలను నెలకొల్పింది. అబ్బూరి రవి డైలాగ్స్ అందించారు. ఈ చిత్రానికి చోటా కె ప్రసాద్ ఎడిటర్ కాగా, జె కె మూర్తి ఆర్ట్ డైరెక్టర్.
టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ.. ముందుగా 'ఆ ఒక్కటీ అడక్కు' గురించి ఓ వివరణ ఇవ్వాలి. నాన్నగారి 'ఆ ఒక్కటీ అడక్కు' సినిమాకి, ఈ సినిమాకి ఎటువంటి సంబంధం లేదు. ఇది ఎలాంటి సీక్వెల్ కాదు. నాన్నగారి సినిమాలో జీవితంలో సెటిల్ కాకుండా పెళ్లి చేసుకునేవాడి కథ. ఇందులో సెటిల్ అయినా పెళ్లి కాని వాడి కథ. చాలా హిలేరియస్ గా సినిమాని చేశాం. వింటేజ్ నరేష్ రావాలని చాలా మంది అడుగుతున్నారు. మళ్ళీ కామెడీ సినిమాలు చేయాలని కోరారు. చాలా ఆరోగ్యకరమైన కామెడీ చేయాలనే ఉద్దేశంతో కథపై చాలా శ్రద్ధ తీసుకొని ఈ సినిమాని చేశాం. నా బలం కామెడీ. ఈసారి మరింత నవ్వించాలని ఈ సినిమా చేశాం. మంచి కంటెంట్ వున్న కామెడీ ఎంటర్ టైనర్ ఇది. ఫారియా మంచి కామెడీ టైమింగ్ వున్న యాక్టర్. ఈ సినిమాలో చాలా అద్భుతంగా నటించారు. వెన్నెల కిశోర్, వైవా హర్ష, హరితేజ ఇలా ఇందులో పాత్రలన్నీ అలరిస్తాయి. జామీ లివర్ తొలిసారి తెలుగులో నటిస్తున్నారు. ఈ సినిమాతో తను చాలా మంచి పేరు వస్తుంది. దర్శకుడు మల్లి గారు చాలా క్లియర్ విజన్ తో సినిమా తీశారు. కొత్త నిర్మాత రాజీవ్ గారు చాలా ప్యాషన్ సినిమాని నిర్మించారు. ఇలాంటి పాషన్ వున్న నిర్మాతని ప్రోత్సహించాలి. రాజీవ్ భరత్ చాలా స్నేహభావంతో వుంటారు. చికలా ప్రొడక్షన్ సక్సెస్ ఫుల్ బ్యానర్ గా నిలబడాలి' అని కోరారు
నిర్మాత రాజీవ్ చిలక మాట్లాడుతూ.. ఈవీవీ గారి టైటిల్ ని వాడుతున్నాం. మా మీద పెద్ద భాధ్యత వుంది. ఆ టైటిల్ ఇచ్చిన నరేష్ గారికి ధన్యవాదాలు. చిలకా ప్రొడక్షన్స్ తొలి చిత్రమిది. నిర్మాత కావాలనే నా ఇరవై ఏళ్ళ కల. అది ఈ సినిమాతో తీరింది. మల్లి గారు చెప్పిన కథ చాలా నచ్చింది. అల్లరి నరేష్ గారి ఈ కథని నెక్స్ట లెవల్ కి తీసుకెళ్ళారు. నరేష్ గారు గ్రేట్ యాక్టర్. ఆయన ప్రతిభ చూసి సర్ప్రైజ్ అయ్యాను. ఆయనతో సినిమా చేయడం చాలా ఆనందంగా వుంది.

## నలుగురు చెప్పిన మాటలను పాటిస్తూ తీసిన చిత్రమే షరతులు వర్తిస్తాయి

చైతన్యరావు, భూమి శెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి. కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కవిష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. షరతులు వర్తిస్తాయి సినిమా ఈ నెల 15న థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. హీరో ప్రియదర్శి ముఖ్య అతిథిగా హైదరాబాద్ లో ప్రీరిలీజ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు కుమారస్వామి మాట్లాడుతూ - కామన్ మ్యాన్ కథతో సినిమా చేస్తే కామన్ గా వచ్చే ప్రాబ్లమ్స్ చాలా ఉంటాయి. అసంతఎప్తి పడేవాళ్లు, అడ్డంపడే వాళ్లు, వీపు మీద, కడుపు మీద కొట్టేవాళ్లు ఉంటారు. అలాంటి వాళ్లందరూ బాగుండాలని కోరుకుంటున్నా. కరీంనగర్ నేపథ్యంగా సినిమా చేసేందుకు అప్పటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అడిషినల్ కలెక్టర్ శ్యామ్ లాల్ సార్ కు, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ నగునూరి శేఖర్ సార్ కు పాదాభివందనాలు. వాళ్ల సపోర్ట్ లేకుంటే నేను కరీంనగర్ లో సినిమా చేయడం సాధ్యమయ్యేది కాదు. మమ్మల్ని వెంటే ఉండి నడిపించిన మామిడి హరికఎష్ణ గారికి, మధుర శ్రీధర్ రెడ్డి గారికి కఎతజ్ఞతలు. సమాజంలో నీ చుట్టూ తెలివైన వారంటున్నారు జాగ్రత్తగా ఉండమని చెప్పిన మా నాన్న, ఏ పని చేసినా రీతి రివాజు, వాయి వరసలు ఉండాలని చెప్పిన మా అమ్మ, చిన్నూ నువ్వు సినిమాలు తీస్తే నా ట్యూషన్ కు వచ్చే చిన్న పిల్లలు కూడా చూడాలని చెప్పిన నాకు మరో అమ్మ లాంటి భాగ్యవ్వ , సినిమా అంటే పెద్ద మాధ్యమం, కళాత్మకమైంది, వ్యాపారంతో కూడుకున్నది, బాధ్యతతో చేయాల్సిందని నన్ను నమ్మే ఓ వ్యక్తి ..వీళ్లు నలుగురు చెప్పిన మాటలను పాటిస్తూ షరతులు వర్తిస్తాయి సినిమాను రూపొందించాను. మంచి సినిమాను ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. దేశవ్యాప్తంగా కాదు ప్రపంచవ్యాప్తంగా ఇది ప్రూవ్ అయ్యింది. మాకు ఈ సినిమా విషయంలో అదే నమ్మకం ఉంది. ఈ నెల 15న థియేటర్స్ కు వెళ్లి షరతులు వర్తిస్తాయి చూడండి, మీ డబ్బులు, టైమ్ వఎథా కావు. అన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.